
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
1-9-67
40 పైసలు

గట్టి లాంగ్‌క్లాత్ గుడ్డలు

మీరు ఖర్చుపెట్టే డబ్బుకు నిజమైన విలువనిచ్చేవి టాటా టెక్స్‌టైల్స్ వారి గట్టి లాంగ్‌క్లాత్ గుడ్డలు. మీరు నమ్మకముంచదగిన యీ గుడ్డలతో ఏ దుస్తులైనా—పైజమా, సాల్వార్, పావడా, లేక మరేదైనా—కుట్టించుకోవచ్చు.

ఆర్థిక సోమతను బట్టి యెన్నుకోవడానికి టాటా టెక్స్‌టైల్స్ వారి గుడ్డల్లో అనేక రకాలున్నాయి. లాంగ్‌క్లాత్ గుడ్డల్లో వుండే యీ రకాలకోసం అడగండి!

TATA *Textiles*



చిల్లరగా అమ్మేదుకాణాలు
30, డూప్లె స్ట్రీట్, పుదుచ్చేరి.

చిల్లర స్టాకిస్టులు:
పాణి కార్పొరేషన్, నేతాజీ సుభాష్ రోడ్,
మద్రాసు.

వ్యాసాలు

2—6—67 ఏ తేదీ పత్రికలో నేను వ్రాసిన "ఎగిరే పళ్లెములు" అన్న వ్యాసంమీద కొందరు పాఠకులు కొన్ని సందేహాలు వెలిబుచ్చారు. దానికి నా సమాధానాన్ని కోరేరు గనుక వ్రాస్తున్నాను.

ఎగిరే పళ్లెములను గురించి ఇదమిద్ధమని ఏ నిర్ణయమూ కాలేదు. సామాన్య ప్రజలలోనే వీటిని గురించి నమ్మకం అధికంగా కనిపిస్తోంది. పేరున్న శాస్త్రజ్ఞు డెవ్వడూ వాటిని చూడలేదు. వాటిమీద పరిశోధనలు జరుపలేదు.

మాటవరసకి ఎగిరేపళ్లెములనేవి నిజంగానే ఉన్నాయనుకుందాం. అవి ప్రయాణ సాధనాలు అని కూడా ఒప్పుకుందాం. అయితే వాటిలో ప్రయాణం చేస్తున్న వారెవ్వరు? భూలోకవాసులా? పరలోక వాసులా? పరలోకం అంటే నా ఉద్దేశ్యం పురాణాలలోని దేవలోకాలనికాదు. సౌర కుటుంబములో భూమికాక మరో ఎనిమిది గ్రహాలున్నాయి. 32 ఉపగ్రహాలున్నాయి. ఎన్నెన్నో తోక చుక్కలున్నాయి. వాటిమీద నివసించే జీవులు ఈ పళ్లెములను ఎక్కి వచ్చి ఉండకూడదా? అని ప్రశ్న. మన సౌరకుటుంబంలో భూమిమీదకాక ఇంకా జీవం ఉండడం అంటూ తటస్థిస్తే అది ఒక్క కుజగ్రహం మీదనే ఉంది. మిగిలిన చోట్ల జీవం లేదు. ఉండడం సాధ్యం కాదు. (ఎందుకు సాధ్యం కాదో నేను వ్రాసిన 'ఇతర లోకాల్లో ప్రాణులు' అనే పాప్యులర్ సైన్సు గ్రంథంలో విపులంగా చర్చించాను. దానిని తెలుగు ఉర్దూ అకాడమీ ఆఫ్ సైన్సు అండ్ హిస్టరీ, హైదరాబాదువారు ప్రచురిస్తున్నారు. ఆసక్తి ఉన్న వారు దానిని చూడవచ్చు. ఈ చిన్న ఉత్తరంలో ఆ వివరాలన్నీ తెలుపడం సాధ్యం కాదు.)

కుజగ్రహం మీద జీవం ఉన్నదని అందరూ అంగీకరిస్తున్నారు. కాని పార్సివాల్ లోవెల్ అనుకున్నట్లుగా అవి మన మనుష్యులతో పోల్చ దగ్గ తెలివైన జీవులు మాత్రం కాదు. నాచు, పాకుడు వంటి అల్ప వృక్షజాతి జీవులు మాత్రం అక్కడ జీవిస్తున్నాయని నమ్ముతున్నారు. కనుక

ఉత్తరాలు

ఎగిరే పళ్లెముల వంటి ప్రయాణ సాధనాలను తయారు చేసే శక్తి కుజ గ్రహ జీవులకు లేదు. వారికి లేక పోతే సౌర కుటుంబంలో ఇతరు లెవ్వరికి లేదు.

పోతే ఆ జీవులు ఇతర నక్షత్రాల చుట్టూ తిరిగే మరో గ్రహంమీదనుంచి వచ్చి ఉండకూడదా? కావచ్చు. కాని ఆ ప్రయాణం వేలకొద్దీ సంవత్సరాలు పడుతుంది. అది ఇంచుమించు అసంభవమే.

ఇక పోతే మన భూలోక వాసులే వీటిని తయారు చేశారేమో? చేస్తే గీస్తే అమెరికనులుగాని, రష్యనులు గాని చేసి వుండాలి. రష్యనులే వాటిని తయారు చేసి, గూఢచారి చర్యలకు అమెరికా మీదికి పంపించి ఉండవచ్చునని అమెరికాలో ఒకవాదం లేక పోలేదు. హైడ్రోజన్ బాంబులూ ఐ. సి బి.ఎం.లూ తమవద్ద ఉన్నాయని మీసంమీద చెయ్యివేసి చెప్పుకునే ఈదేశాలు ఎగిరే పళ్లెములను సృష్టించ గలిగితే వాటిని గురించి మాట్లాడకుండా వూరకుంటాయా? అదికూడా నమ్మదగ్గ వాదం కాదు.

ఈ పళ్లెములకు అంటగట్టిన అద్భుత శక్తులను వింటే అవి అసలే నమ్మదగ్గవి కావు అనిపిస్తుంది.

పునర్జన్మ ఉందా లేదా అని చర్చించడంలా తయారైంది, ఆఖరికి ఈ పళ్లెముల చర్చ. ప్రస్తుతం నూటికి 99 మంది శాస్త్రజ్ఞులు ఈ పళ్లెముల ఉనికిని అంగీకరించరు. నేనూ అంగీకరించని వారిలోకే వస్తాను. ఎవరో శాస్త్రజ్ఞుడు ఎగిరే పళ్లెములు నిజంగా ఉన్నాయని వ్రాశాడని కొందరు పఠితలు వ్రాశారు. చెప్పేను గా, వారు 1% లోకే వస్తారు.

శుక్ర గ్రహాన్ని చూచి ఎగిరే పళ్లెం అని భ్రమ పడడం అసంభవం అని కదూ అన్నారు? అంత దాకా ఎందుకూ? కిటికీ గాజు పలక మీద ఏదో మరక ఉంది. పరాగ్గా ఆ గాజు పలకలోనుంచి దూరాన ఉన్న మేఘాలను చూస్తున్నావు. అప్పుడు ఈ మరక మేఘాల అవతల ఎక్కడో చటుక్కున కదిలి పోయిన బ్రహ్మాండమైన ఆకృతి గల వస్తువుగా కనిపిస్తుంది. ఇవి కూడా ఎగిరే పళ్లెములనే భ్రాంతిని కలిగించేయంటే నమ్ముతారా?

కొద్ది సంవత్సరాల క్రితం ఢిల్లీలో ఒక విదేశీయుడు ఫ్లయింగ్ సాసర్ ఒకటి అతనికి ఇప్పుడిప్పుడే కనిపించిందని పత్రికలకు ఫోను చేశాడు. పత్రికలన్నీ ఆవార్తను ప్రచురించాయి. ఇది జరిగిన రెండు రోజులకి మన ప్రభుత్వం ఆ విదేశీయుడిని మనదేశం వదిలి తక్షణం వెళ్లిపొమ్మని ఆదేశించింది! వివరాలు మరేమీ తెలియవు. దీనిని ఎల్లా అర్థం చేసుకున్నాసరే మీ యిష్టం.

మహీధర నళినీ మోహన్.

* * *

21—7—67 సంచిక ఎస్. గారి జయదేవుడు వ్యాసరచనలో 'జయదేవుడు వంగదేశంలోని కెందు బిల్వమనే గ్రామంలో జన్మించాడు' అని వ్రాశారు. జయదేవుడు ఒరిస్సాలోని కెందుబిల్వ మనే గ్రామములో జన్మించాడు గాని వంగదేశంలో కాదు. 'ఎస్' గారి అజ్ఞానానికి చింతిస్తున్నాను. వారి ఈ విషయమే గాక కథనం కూడ వాస్తవానికిదూరంగ ఉంది. ఎస్. గారి ఐడియా 'యస్' కాదు నో. కావలిస్తే కొస్త సాహిత్య పరిజ్ఞానమున్న ఎవరినడిగినా చెపుతారు. ఎడిటర్‌గారు బహుశా ఈ రచనను సరిగా చూసి వుండరని నా ఉద్దేశ్యం.

ఎస్ కె. మూర్తి (కటక్)

* 'గీత గోవిం'దాన్ని ఇంగ్లీషులోకి అనువాదం చేసిన జార్జ్ కీట్ ఇలా రాశారు: "శ్రీ జయదేవుడి జన్మస్థలం 'కెందులి'— కావ్యంలోని 'కిందుబిల్వా'. ఒకప్పుడు నేటి ఒరిస్సారాష్ట్రం బెంగాల్‌లో ఒకభాగంగా ఉండేది. ఎన్నో చరిత్ర పుస్తకాలలో నేటి ఆంధ్రప్రదేశ్‌లోని ఊళ్లని మద్రాసు, హైదరాబాదు రాష్ట్రాలకి చెందినట్లు పేర్కొంటూ ఉంటారు! —ఎస్.

('ఎస్' భారతదేశంలో పేరుమోసిన రచయితలలో ఒకరు. ఆయన రచనలు దేశంలోని ముఖ్యభాషలన్నిటిలోకీ అనువాదం అయ్యాయి. —సం.)

* * *

మీరు 28.7.67 సంచిక ఆంధ్రపత్రికలో వేసిన "జూనియర్ల ప్రాణాలతో సీనియర్ల చెలగాటం" చదివిన తరువాత నా అభిప్రాయం వ్రాస్తున్నాను.

జూనియర్ విద్యార్థులను అల్లరిచేసి వాళ్ళని ఏడిపిస్తున్న సీనియర్ విద్యార్థులుకూడా ఒకప్పుడు జూనియర్లుగా ఉండి వాళ్లు కూడా ఈ విధముగా

గుండె
జలుబును
వెంటనే
పోగొట్టుకోండి

అమృతాంజనం

పైనేరాసి త్వరగా గుణాన్ని పొందండి

అమృతాంజన్ బాధా నివారిణి నిరపాయకరంగా శీఘ్రంగా గుండె జలుబుకి సాధారణ జలుబులకు అమోఘంగా గుణాన్ని కల్గించడానికి 10 రకాల ఔషధాలు చేరిన మందు. కండనొప్పులకు, తలనొప్పికి, బెణుకులకు కూడా అమృతాంజన్ అమోఘంగా పనిచేస్తుంది. కొంచెం కొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది మీ కుటుంబానికంతా. అవసరానికెప్పుడూ అందు బాటుగా అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ల ప్రసిద్ధిని పొందిన నమ్మకమైన గృహ ఔషధం.



అమృతాంజన్ నొప్పుల జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ లిమిటెడ్. మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

పెట్టబడిన అల్లర్లు భరించినవారేనని, వారికి కూడా తమను అల్లరిచేసినటే మరుసటి ఏడు అల్లరి చేద్దామనే ఉద్దేశం ఉండటములో తప్పులేదని నా అభిప్రాయం. తప్పులేదని భావిస్తున్నాను. ఒక ఏడు సీనియర్లవల్ల బాధపడిన జూనియరు విద్యార్థి మరుసటి సంవత్సరం జూనియర్లను అల్లరి పెట్టకుండా ఉంటాడనడం అసంభవం. నిజం చెప్పాలంటే దీనివలన ప్రయోజనం లేకపోలేదు. సీనియర్లు జూనియర్లని ఏమీ చేయకుండా ఉన్నట్లయితే వారికి ఇవ్వవలసిన గౌరవం జూనియర్లు ఇవ్వకుండా తమ ఇష్టానుసారం ప్రవర్తించడం కద్దు. రెండవ విషయం అలా అల్లరి చేయబడిన విద్యార్థి తప్పకుండా సీనియర్లవల్ల లాభం పొందుతాడు. అతనికి కావలసిన పుస్తకాలు సీనియర్లు అతనికి ఇస్తారు, అతని చదువు అయిన తరువాత మరుచటి సంవత్సరము తిరిగి అప్పచెప్పే యేర్పాటు మీద. అది జూనియరుకి లాభంకాదా?

మీరు ప్రచురించినటు విద్యార్థులను హద్దు మించి అల్లరి చేయడం నేరమే! కాదని నేనను. కాని అలా చెయ్యాలని వాళ్ళు తమ సీనియర్ల దగ్గర నేర్చుకున్నదే. అందుచేత ఈ ''రేగింగు'' అనేది ప్రతి ప్రొఫెషనల్ కాలేజిలోను అలవాటే. మరీ సెన్సిటివ్ విద్యార్థులు దీనివల్ల కొంతబాధపడక తప్పదు. దీనికి అంతము ఎప్పుడో తెలియదు. విద్యాసంస్థ ఎంతకట్టుదిట్టంచేసినా జూనియర్లు సీనియర్ల బారినుండి తప్పించుకు పోవడం దుర్లభం. అందుచేత ఆ 10, 15 రోజులు ఎలాగో భరించడం వాళ్ళకి తప్పదు. ఈ విధముగా నా అభిప్రాయం వ్రాస్తున్నానని మరోలాగ అనుకోకండి. నేను కూడా ఒక ఇంజినీరింగు విద్యార్థినే. అందుచేత నా అనుభవం ఇందులో రాసేను అంతే.

బులుసు వెంకటేశ్వర్లు
3 వ సంవత్సరం ఇంజనీరింగు, గవర్నమెంటు
ఇంజనీరింగు కాలేజి (కాకినాడ)

*　　*　　*

ఈ వారం జేమ్స్ బాండ్ బొమ్మల సీరియల్ మమ్మల్ని సస్పెన్సులో నడేసింది. ఫొటాక్సుని 'ఒక వారం విపరీతం' విపరీతంగానే వుంది. ఢిల్లీలో ఆశ అనే అమ్మాయి ఎలక్ట్రిసిటీ వారి పొరపాటున మరణించడం హృదయాన్ని కదిలించివేసే సంఘటన. అభియోగాలలో వింతలు ఆసక్తి దాయకంగా ఉన్నాయి. కార్టూన్లు పుట్టించిన విసుగును కౌటిల్యగారి మల్లన్న మంత్రి కథ, డాక్టర్ గారి మెదడుకు మేత తొలగించివేశాయి.

కాంతికిరణ్ (ఆరోగ్యవరం)

క థ లు

28—7—67 సంచికలో ప్రచురింపబడిన పిడుగు వెంకటేశ్వరరావు గారి 'తిరుగులేని నిశ్చయం' కథ చాల వాస్తవంగా ఉంది. లలిత అందం నశించిపోయినదని తెలిసి కూడ రాధాకృష్ణ ఆమెనే వివాహమాడటానికి నిశ్చయించడం నిజంగా ''తిరుగులేని నిశ్చయమే'', ఈ ఉత్తరం మూలంగా రచయితకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

ఉత్తరాలు

పిడుగు వెంకటేశ్వరరావుగారి 'తిరుగులేని నిశ్చయం' అని కథ చదివాను. చాలా సహజంగా ఉన్నది. ముఖ్యంగా రాధాకృష్ణ పాత్ర చిత్రీకరణ బాగున్నది. అంత మంచి కథను రచించిన రచయితకు నా ధన్యవాదములు.

టి. జ్యోతిస్వరూపిణి (ఢిల్లీ)

*　　*　　*

'తోసుకు వచ్చిన ముహూర్తము' కథలో—'వైద్యురాలిగా ఎందరికో బాధోపశమనము కల్గిస్తున్నది. తన సర్వ శక్తులూ కూడగట్టుకుని మానవ సేవ చేస్తున్నది.' ఇదే మానవ సేవకురాలు ఒక సందర్భంలో అంటుంది. 'ఈరోగు అంతా కాస్త నొప్పి రాగానే హాలు ఎగిరి పోయేటట్లు కేకలు పెడతారు డాక్టర్ని పిలవమని అరుస్తారు''...ఆహా! రోగుల పట్ల ఎంతటి దయ, ఎంత ప్రేమ. ఈ డాక్టర్లు మానవ సేవ చేస్తారంటే రచయిత్రి అనుకోవచ్చుగాని, పాఠకులు నమ్మరు.

ఏ కథలో చూసినా డాక్టరు పాత్ర రాగానే మానవ సేవ అనే బిరుదు యిచ్చి వేయడం రచయిత్రులకు, రచయితలకు పరిపాటి అయిపోయింది. నిజ జీవితంలో మానవ సేవ అంటే తమకు తెలియదని తప్పుకునే డాక్టర్లు, కథల్లోనూ సినిమాల్లోను మానవ సేవ చేస్తే ఎవరికి మాత్రం హారిగే దేమిటి. కథకులు వీరిని గద్దెపై కూర్చోపెట్టడం దేనికి?

ఇదే సంచికలోని న్యూఢిల్లీ లేఖ పాఠకులను ఆలోచింప చేసేటట్లుగా ఉన్నది.

డి. సాయినాథ్ (హైదరాబాదు)

*　　*　　*

4—8—67 ఆంధ్రసచిత్ర వారపత్రికలో ఇల్లిందల సరస్వతీదేవిగారు రచించిన 'తోసుకువచ్చి ముహూర్తం' కథలో కష్టము—(బాధ) లోనున్న వారికి ఆశ్రయము ఇచ్చిన వారిని మరువలేక వారిపై ప్రేమను బాగుగా వర్ణించినారు. హేమలతకు మణెమ్మగారు చూపిన వాత్సల్యాన్ని చాల చక్కగా వర్ణించినారు. మణెమ్మ హేమలత చేతులలో తన ఆసుపత్రిలో మరణించిన నపుడు చూపిన ఆవేదనను చక్కగా వర్ణించినారు. రచయిత్రి గార్కి నా అభివందనములు.

జి సుబ్బేశ్వరం (తాడివారి పల్లె)

సీరియల్

మీరు ప్రచురిస్తున్న రెండు సీరియల్లు (తేజవతి గారి పూర్వాసంధ్యా ప్రవర్తతే, మరియు, తాడిగిరి పోతరాజుగారి మట్టిబొమ్మలు) చాలా బాగున్నవి. ముగింపు ఎలా ఉంటుందోనని ఎదురు చూస్తున్నాను. ఇంతచక్కటి సీరియల్లు రచియించిన వారికి మరియు ప్రచురిస్తున్న మీకు నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

కుమారి (వి.ఇ.) కేలాష్ 56 ఎ.పి.పి.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 1—9—'67
ప్లవంగనామ సం॥ శ్రావణ మాసం బ॥ ద్వాదశి
సంపుటము : 59 సంచిక : 51

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	22.40
6 మాసముల చందా	11.20
3 మాసముల చందా	5.60

విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'ఉద్యోగంలో—అపాయం' లో గీతాంజలి.

కథలు :

ఎదురుచూసిన క్షణం	— 32
పరివృతం (గొలుసు కథ)	— 40
సాగుతున్న యాత్ర	— 56

సీరియల్ నవలలు:


పూర్వాసంధ్యా ప్రవర్తతే...	— 16
మట్టిబొమ్మలు	— 48

శీర్షికలు, వ్యాసాలు, సినిమా:

ఉత్తరాలు — 2, ఉమెన్ కార్టూన్ — 5, న్యూఢిల్లీ లేఖ — 6, మోటార్ సైకిలిస్టుతో ఇంటర్వ్యూ— 8, లివ్ అండ్ లెట్ డయ్ — 10, అధ్యక్షుని మరణం—12, మద్రాసు హత్యకేసు—23, ధర్మపథం—24, వియత్‌కాంగ్ వీరవనితలు వనితలే, డాక్టర్ కబుర్లు—25, గైరుహాజరులో ఆడవారిదీ పిల్లలదీ అగ్రస్థానం, వార్తలలో వనిత — 26, పల్లకిలో ఊరేగిన పురాణం—28, అభియోగాలలో వింతలు — 29, బాలసాహితి — 30, మెదడుకిమేత — 31, వారఫలం — 39, ఒకవారం విపరీతం — 54, చిత్రసమీక్ష, చిత్రలహరి — 58, సినిమాడైరీ — 61, పుస్తకాలు — 63.


ఒడ్డు ఏవైపున ఉన్నది?
నదీజలాల సమస్య


కాంగ్రెసు కమిటీ తీర్మానానికి భయపడకు!
రాజులు


చైనా అణుబాంబులు
వేడెక్కని రక్తం!


నన్నయితే గెంటూరుకాని మా 700 మిలియన్ల ప్రజల్ని నెట్టుండే చూద్దాం!
సాహసికుడు
మావోయిజమ్

రెండు దశాబ్దాల కాంగ్రెసు పరిపాలన - దేశానికి నెహ్రూ వంశం చేసిన మేలు

1947 ఆగస్టు 15 మనకు స్వాతంత్ర్యం వచ్చినరోజు. ఆరోజున పండిట్ నెహ్రూగారు ఒక విషయాన్ని తేటతెల్లం చేశారు. 'దేశంలోని అంతర్ కలహాల్ని, అల్లకల్లోలాన్ని తూపుమాపజేయడం మన ప్రప్రథమ కర్తవ్యం. ఈ రెండూ గనక పెచ్చు పెరిగినట్టయితే మన స్వాతంత్ర్యాన్ని ఏ విధంగానూ సంరక్షించుకున్నవారము అవము. పైగా స్వాతంత్ర్యానికి భంగం కలుగుతుంది' — అన్నారు. 'ఉత్పత్తికి అధిక ప్రాముఖ్యం ఇవ్వాలి. అలాగని వట్టి ఉత్పత్తి వల్ల కూడా ఏమీ ప్రయోజనం లేదు. మన భారతదేశంలోని సంపద కొందరి చేతుల్లో మాత్రమే చిక్కుకుని వుంది. సమస్యల్ని పరిష్కరించడానికి ఈ సంపదలో దేశ ప్రజలందరూ భాగస్వాములు కావాలి.' అని ఆయన ఒక పెద్ద ఉపన్యాసాన్ని రేడియోలో ఇచ్చారు.

ఎనిమిదేళ్ల తర్వాత 1955 జనవరి 22 వ ఆవడి 60 వ కాంగ్రెసు 'సభ'లో శ్రీ నెహ్రూగారు చెప్పిందే మరోమాటు ఇక్కడ ఉదహరించడం కూడా అవసరం. 'కొద్దిమంది భాగ్యవంతుల సంపదను అక్కడా ఇక్కడా పంచినందువల్ల ప్రయోజనంలేదు; మన ఆదాయానికి అందువల్ల చేర్పులూ మార్పులూ ఏమీ జరగవు. మనమందరమూ కలిసి సంపదను పోగుచేయాలి. ఆ తర్వాత అందరమూ పంచుకోవాలి.' అంటూ మన సోషలిజం విధానంమీద చక్కని ఉపదేశం చేశారు!

ఇరవయ్యేళ్ల తర్వాత 1967 ఆగస్టు 15 నాడు శ్రీయుత నెహ్రూగారి కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ షాజహాను కోటగోడల మీద నుంచి చేసిన గంభీరోపన్యాసంలో, అల్లర్లకు భారతదేశంలో చోటే లేదని సెలవిచ్చారు. 'మనమంతా సంఘీభావం కోసము, భాషావాదం కోసమూ, వర్గ విభేదాల్ని అణచడం కోసమూ ప్రయత్నించాలి. అప్పుడే మన భవిష్యత్తు బంగారుమయమవుతుంది. ప్రాంతీయ తత్వం చాలా అపాయకరమైనది. ఎల్లప్పుడూ మన దేశాన్ని ఏక దేశంగా, ఒకే దేశంగా అందరికీ చూపించాలి. అందుకు మనం కృషిచేయాలి.' అన్నది ఆమె ఉపన్యాస సారాంశం.

అంతక్రితం ఒకే ఒకరోజు ముందు శ్రీమతి గాంధీగారి 'పారిశ్రామికాభివృద్ధి మంత్రి' గారయిన శ్రీ ఫక్రుద్దీన్ అలి అహ్మద్‌గారు రాజ్యసభకు ఒక మాట చెప్పారు. సంపద ఎక్కడయితే కేంద్రీకృతమై వుందో, ఆ వివరాల జాబితా ప్రభుత్వం తయారు చేస్తున్నది అన్నారాయన. 1947 ఆగస్టు 15 నుంచీ మన దేశాన్ని కాంగ్రెసు పాలిస్తున్నది. అప్పటి నుంచీ మన కాంగ్రెసుకు రెండు విధాలయిన ఆధిపత్యం వుంది అంచేత అల్లర్లను అదుపులో పెట్టడంగాని, కేంద్రీకృతమైన సంపదను కనుక్కోవడం గాని మనకు దుర్లభమై పోయిందన్నది అందరికీ తెలిసిన సత్యం! కేంద్రీకృతమైన సంపద కోసం శ్రీమతి గాంధీని దుయ్యబట్టడం అంత సమంజసం కాదు. కొందరు పారిశ్రామిక వేత్తలు 'సామ్రాజ్యాల్ని' నిర్మించుకున్నారు. వారిని మనం దూషించాలి. శ్రీ నెహ్రూగారి ప్లానులవల్ల, ఆయన విధానం వల్ల కొందరి చేతుల్లో సంపద ఇరుక్కుపోయింది. అది బయటికి రావడం ఇప్పుడు దుస్సాధ్యమై పోతూ వుంది. ఒక విధంగా నల్లధనం పాతర్లకు కూడా అదే కారణం!

బిర్లావారి గురించి మాట్లాడుతూ ప్రొఫెసర్ ఆర్. కె. హజారీ ఒక రిపోర్టు సమర్పించారు. '1957-58 సంవత్సరాల్లో బిర్లావారి అభివృద్ధి బాగా వుంది. 1959లో మరీ ఉధృతంగా వుండేది. 1960 నుంచి పడిపోతూ వస్తోంది.' ఇదంతా చైనా దాడికి ముందు విషయం. శ్రీ నెహ్రూగారి అధికారము, ప్రతిష్ఠ, ఆయన సోషలిజం విధానము మూడు పూవులూ ఆరు కాయలు కాస్తున్న రోజులవి.

అల్లర్ల విషయం ప్రస్తావించుకోవలసి వస్తే — దాని బాధ్యత అంతా శ్రీమతి గాంధీగారిది, వారి మంత్రివర్గానిదీను. ఎన్నికలకు ముందు అల్లకల్లోలం జరిగినప్పుడు, — ఇదంతా ఎన్నికలకు ముందు మామూలుగా జరిగే తతంగమే అని అన్నారామె. విద్యార్థులు అల్లర్లలో పాల్గొన్నప్పుడు వారందరూ 'మనపిల్లలే' వాళ్లను జాగ్రత్తగా చూసుకోవాలి అన్నారు.

ఇప్పుడు భారతదేశంలో ఎక్కడబడితే అక్కడ విచ్ఛిన్న పరిస్థితి ఏర్పడిందీ అంటే అందుకు కారణం విభేదవర్గాలయిన మంత్రివర్గం. 'మహారాజుల భరణాల ఉద్యమం' ఇందుకు చక్కని ఉదాహరణ. ఒకవైపున దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్‌గారు భరణాన్ని రద్దు చేయాలి అని సంకల్పించుకున్నారు. ప్రభుత్వం నోరుజారి పోయింది గనక దానిని సమర్థించడం తప్పదనుకుంటూ ఉపప్రధాని మొరార్జీ దేశాయ్‌గారు 'సై' అంటున్నారు. ప్రతి మంత్రివర్యునికీ, ఆమె, లేదా అతని అభిప్రాయాన్ని నిష్కర్షగా వెలిబుచ్చడానికి స్వాతంత్ర్యం వుంది అంటూ ఆ తర్వాత ప్రధానమంత్రిగారు వాక్రుచ్చారు.

మంత్రులు, ఉపాధ్యాయులు 'ధర్ణా'ల్లో పాల్గొంటున్నారు. ఇవ్వేళ గురువులు 'ధర్ణా' చేస్తున్నారూ అంటే రేపొద్దున్న వారి శిష్యులూ చేస్తారు. మంత్రులకు సంబంధించినంత వరకు ఏమవుతుందో మనం కొంచెం వేచి చూడాలి, అంతే!

ఒక బెంగాలీ, రొట్టె తినడం గురించి విశేష ప్రచారం కోరుకుంటున్నాడు. 'ధర్ణా' చేస్తామనే బెంగాలీ మంత్రులు ఆకలితో వుండడం లేదన్నది నిజం. వారందరికీ మృష్టాన్న భోజనం ఎప్పుడూ వుంటూనే వుంది. ధర్ణాలు ఆహారాన్ని ఉత్పత్తి చేయవు. అదంతా ప్రచారం కోసం ఒక తంతు!

మాస్టర్ తారాసింగ్ గారి ఉదంతం ఈ విషయాన్ని బాగా విశదం చేస్తుంది. ఆందోళన కోసం ఆయన ఢిల్లీకి దిగి వచ్చారు. వచ్చీ రాగానే సర్దార్ పటేలుగారు ఆయన్ని అరెస్టు చేయించారు. అంతతో సరిపెట్టలేదు. వెంటనే అమృత్‌సర్‌కు పంపించి చేతులు దులుపుకున్నారు. మరి చవాన్ గారు వారి పెద్దల అడుగుజాడల్లో నడుస్తారా లేదా అనేది తెలియని విషయం. బెంగాలీ మంత్రులు ఢిల్లీ సరిహద్దుల్లో అడుగు పెట్టీ పెట్టగానే తిరిగి కలకత్తాకు ఎగుమతి చేసేస్తే ఎంతో బాగుండును!

కేంద్ర ఉద్యోగుల సమ్మె ప్రభుత్వాన్ని కొంచెం కదిలించిందనే చెప్పాలి. ఉద్యోగుల ఉద్యోగాలన్నీ దేశీయాంగ మంత్రి అధీనంలో వుంటే, వారి జీత భత్యాల విషయమంతా ఆర్థికమంత్రి చూసుకుంటారు. ఇది ఆచారం. దేశీయాంగ మంత్రి హాజరు కాకుండా పార్లమెంటు సభ్యుల్లో ఒకరయిన వాజ్‌పాయ్‌గారి సహాయంతో ఉద్యోగుల్లో అసంతృప్తిని తీర్చడానికి ప్రయత్నించారు ప్రధానమంత్రిగారు! వెంటనే శ్రీ యస్. యమ్. బెనర్జీ రంగంలోకి ప్రవేశించి రక్షణ మంత్రిగార్ని నిలవేసి మా సయిన్యం మాటేం చేశావు అని అడిగారు. వాజ్‌పాయ్ గారికి గాని, బెనర్జీగారికి గానీ, కేంద్ర ప్రభోత్వోద్యోగుల విషయాల్లో కలగజేసుకోవడానికి ఏం అవసరం వచ్చిందో ఎవరికీ తెలియదు.

కేంద్ర కార్మిక శాఖామంత్రి జైయ్ శుక్లాల్ హాథీగారు ఉద్యోగుల సంఘ నాయకుల్ని పిలిచి సంప్రదించాలి. ఈ సంఘ నాయకులు ఏమిచెప్పారు? సెప్టెంబరు పదకొండవ తేదీన అఖిలభారత సమ్మెను లేవదీయడానికి ఆయత్తమైనవాడు శ్రీ డాంగే. ఆయన అనుయాయులు బెంగాలును 'బంధ్' చేయడానికి చూశారు. రెండోవారు శ్రీ యస్. యమ్. బెనర్జీ. ఆయన కమ్యూనిస్టుల కుర్చీమీద కూర్చుని 'ఇండిపెండెంటు'నని చెప్పుకుంటూ వుంటారు. ఆయన రక్షణదళంలో కమ్యూనిజాన్ని ప్రవేశపెట్టాలని చూస్తూ వుండొచ్చు! వారిని అక్షరాలా అనుసరించేవారు శ్రీ వాజ్‌పాయ్ మహాశయులు. సమ్మె గనక జరగకపోతే అది శ్రీ వాజ్‌పాయ్‌గారి అంత్రక్రియే అవుతుంది! ఒకప్పుడు శ్రీయుతులు వాజ్‌పాయ్, బెనర్జీల ఆటలు చెల్లాయీ అంటే అది లాలా గుల్జారీలాల్‌నందా ప్రభుత్వం గనక ఇప్పటి విషయం అలాకాదు ప్రధానమంత్రికీ దేశీయాంగమంత్రికి పడటంలేదని అందరికి ఎప్పుడో తెలుసు. అలానే ఉపప్రధానిగారికీ, దేశీయాంగమంత్రిగారికీ వుండనే వున్నాయి!

ప్రభుత్వానికి ఉమ్మడి ఒప్పందం ఒకటుంది. అది 'పాలించండి, లేకపోతే బయటికిపొండి' అనేది చీలిపోయిన ప్రభుత్వం పాలించలేదు. ప్రభుత్వానికి - ఉద్యోగులకి మధ్య కమ్యూనిస్టులు కలగజేసుకోవడం నుంచి మన దేశాన్ని రక్షించుకోవాలి. కరువుభత్యం సమస్య కంటె ఇది అతిప్రధానమైనది. అంతగా కావాలనుకుంటె ఉద్యోగాల్ని తగ్గించడంద్వారా ఆర్థికపరమైన పరిస్థితిని చక్క చేయవచ్చు. ఇది అందరికీ తెలిసిన పద్ధతే. కేంద్ర సచివాలయం కనీసం 33 శాతంతో సన్నా ఎక్కువ ఉద్యోగుల్తో క్రిక్కిరిసివుంది. ఈ 33 శాతాన్ని తగ్గించి ద్రవ్యరూపంగా కరువు భత్యాన్ని పంచి ఇవ్వడానికి అవకాశం లేకపోలేదు., ఇది ఉద్యోగుల్ని చీలికలు చేస్తుంది. ఉద్యోగం పోయిన వాళ్ళంతా శ్రీ వాజ్‌పాయ్‌ని ఆశ్రయిస్తారు!


ఇంకో ప్రశ్న ఇక్కడ వేసుకోవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు అంతబాగా కష్టపడుతున్నారా? వారిలో 80 శాతానికి ఢిల్లీలో నివాసగృహాలున్నాయి. అవన్నీ తగ్గింపు రేట్లతో వచ్చాయి. నిత్యజీవితావసరాలకి కో ఆపరేటివ్ సొసైటీలున్నాయి మధ్యతరగతి ప్రజల్ని తీసుకుందాం. వారిలో చాల సరకు ప్రయివేటు సంస్థల్లో పనిచేస్తున్నారు. వారి విషయమేమిటి? పెరుగుతున్న ధరలు, అనారోగ్యకరమైన జీవిత పరిస్థితులు వారిని బాధపెట్టడం లేదా? ఎందుకు లేదు? అందరూ ఒకేవిధంగా బాధపడుతున్నారు. నిజం చెప్పాలంటే ప్రభుత్వోద్యోగులకున్న సవుకర్యాలు ప్రయివేటు సంస్థల్లో ఉద్యోగులకు లేవు అసలు కేంద్రప్రభుత్వోద్యోగులకు పనిలేక గోళ్ళు గిల్లుకుంటున్నారు. అందులో చాలమంది మేట్నీ సినిమాలకిపోయి కాలాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు!

మరోరకమైన 'రిట్రెంచ్‌మెంట్' ఉంది. ప్రజలకు ఇది అనేక రకాలయిన కష్టనష్టాలు తెచ్చిపెడుతుంది. ఇక్కడ రెండు పద్ధతులు సూచించారు. క్రొత్తగా ఉద్యోగాల్లోకి తీసుకోకుండా వుండడం మొదటిది. ఉద్యోగుల్ని తీసుకుని వారికి ఆఫీసులు కట్టించలేక, నివాసాల్ని కల్పించలేక, కరువు భత్యం ఆందోళనల్ని ఎదుర్కోలేక సతమతమయ్యేదానికంటే ఇది ఉత్తమమైందే. కొత్త ఉద్యోగాల్ని భర్తీచేయడానికి ఖాళీగా వున్న పాతవారు చాలు అని ఒకప్పుడు కార్మికశాఖ సెక్రటరీ చెప్పారు. రెండో పద్ధతి ఏమిటీ అంటే — పనిపెంచి, ఇప్పుడు ఉన్న వారినే బాధ్యతగా పని చేసేట్టు చూడడం.

మన దురదృష్టం కొద్దీ దీనినంతా ప్రజాస్వామ్యంతో ముడిపెట్టడం జరుగుతున్నది. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం గురించి చెప్పుకోవాలి. గత ఎన్నికల్లో ప్రభుత్వోద్యోగులందరూ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేశారు! 'పరిపాలనా సవరణ సంఘం' ప్రభుత్వంలోని ఉద్యోగాలని వర్గానుగుణ్యంగా ఇవ్వాలని సూచిస్తే దానిని ప్రభుత్వం అంగీకరిస్తుందేమో చూద్దాం!

సి. డి. కె. మూర్తి

మోటార్ సైకిలిస్ట్‌తో ఇంటర్వ్యూ



ప్రశ్న—మీ కీ వాహనం ఎంత కాలంగా వాడుతున్నారు? ఎలా నడపటం నేర్చుకున్నారు?

జవాబు — దీన్ని సెప్టెంబర్ '58లో కొన్నాను. నాటి నుంచీ వాడుతున్నాను. నాకు ఈ బండి అమ్మిన కంపెనీవారే ఉచితంగా నడపటం నేర్పించారు. అంతే, బండిని గురించేకాక ట్రాఫిక్ సిగ్నల్‌లు, ట్రాఫిక్ రూల్స్ గురించి కూడా చెప్పించారు. ఇదంతా ఒక వారం రోజులయింది. ముందు 'ఎల్' లయిసెన్సు తీసుకున్నాను.

*   *   *

ప్ర: మీది అసలు తంజావూరన్నారు. అక్కడ కన్నా ఇక్కడ బండి నడపటం కష్టం అనిపిస్తోందా? అసలు భేదం ఏదయినా ఉందా?

జ: ఒకవూరికీ మరొక వూరికీ అంత భేదం ఏమీ ఉండదని నా అభిప్రాయం. కాని, పట్నంలో బండి నడిపే వారు మాత్రం పల్లెటూరికి వెడితే అక్కడ కొంచెం కష్టపడవచ్చు; ప్రజలకి బండివచ్చినప్పుడు తప్పుకోవాలని ఉండదు, ఎద్దుబళ్లు తరచూ అడ్డం వస్తూంటాయి! ఒక విధంగా ఈ బళ్లే ఎక్కువ ప్రమాదాలకి కారణాలేమో అనిపిస్తుంది...

*   *   *

ప్ర: చాలామంది మోటార్ సయిక్లిస్ట్‌లు భార్యా పిల్లల్ని సీటు వెనక కూర్చోపెట్టి తీసుకుపోతూ ఉంటారు. దీన్ని గురించి మీ అభిప్రాయం?

జ: సీటు వెనక భార్య కూర్చుని, ముందు చిన్న బిడ్డ కూర్చుంటే ఫర్వాలేదుగాని భార్య బిడ్డని ఎత్తుకుని సీటు వెనక కూర్చోవటం చాలా ప్రమాదకరం.

బండి నడిపేవారు వెనక కూర్చున్నప్పుడు కొన్ని జాగ్రత్తలు పడేట్లు చెయ్యాలి. చీర అంచులు చక్రాలలో ఇరుక్కుపోకుండా చూడాలి. బండి వెళ్లేటప్పుడు కుదుపులకి కిందపడకుండా గట్టిగా పట్టుకుని కూర్చోవటం నేర్వాలి. అన్నిటికన్నా ముఖ్యం మోటార్ సయిక్లిస్ట్ ఎప్పుడూ ప్రమాదాలని ఎంతో జాగ్రత్తగా తప్పించుకొనటానికి ప్రయత్నించాలి. ఈ విధంగా హటాత్తుగా బ్రేకులు వెయ్యటం వంటి అవకాశాలు తగ్గుతాయి.

*   *   *

ప్ర: రోజూ ఏదో స్కూటర్, మోటర్ సయికిల్ ప్రమాదాలని గురించి పత్రికలలో చదువుతూ ఉంటాము. ఇవి జరగకుండా ఏదయినా చెయ్యటానికి వీలవుతుందా?

జ: పయిన చెప్పినదంతా దీన్ని గురించే! మోటార్‌సయిక్లిస్ట్ ఎప్పుడూ అప్రమత్తుడయి ఉండాలి! బండి బ్రేకులు, వగయిరా సరిగ్గా ఉన్నాయో లేవో ఎలాగూ చూసుకొనా లనుకోండి!

*   *   *

ప్ర: కాలి నడకమీద వెళ్లేవారిని గురించి మీరంతా ఏమనుకొంటారు?

జ: ఏమనుకున్నా, వారి మనస్తత్వం అర్థంచేసుకొనటం మాత్రం చాలా అవసరం! వారు ఎటు కదుల్తారో, కంగారులో ఏమి చేస్తారో ఎదురు చూసి దానిగి తగినట్లు నడుచుకోవాలి. సరదాకని ఊరికే స్పీడు వెళ్లకూడదు.

*   *   *

ప్ర: మీరెప్పుడయినా పందేలలో పాల్గొన్నారా?

జ: లేదు. పందెంలో వెడితే బండి చెడిపోతుంది. పిచ్చి సరదాకోసం వాహనాన్ని చెడగొట్టటం నాకిష్టంలేదు!

*   *   *

ప్ర: రిపెయిర్లెలా ఉంటాయి?

జ: చిన్నవాటినన్నిటినీ నేనే చూసుకుంటూ ఉంటాను. అందుకనే, నా రిపెయిరు బిల్లులు అంతగా ఉండవేమో!

*   *   *

ప్ర: ఇంతదాకా మీరు చేసిన పెద్ద ప్రయాణం ఏది? అంటే మోటార్ సయికిల్ మీద!

జ: చాలాసార్లు బెంగుళూరు — మద్రాసుల మధ్య వెడుతూ ఉంటాను. ఇది 250 మయిళ్ల ప్రయాణం. కాని, ఒకసారి మద్రాసు నుంచి మదనపల్లి వెళ్లి తిరిగి వచ్చేశాను. ఒక్కరోజులో 350 మయిళ్లు వెళ్లానన్నమాట. మోటార్ సయికిల్ మీద పెద్ద ప్రయాణాలు చాలా అలసట కలిగిస్తాయి. నేను సాధారణంగా 40, 50 మయిళ్ల స్పీడులో వెడుతూ ఉంటాను...

*   *   *

ప్ర: మీ కెంతమంది పిల్లలు? మీరు తీరిక సమయాలలో ఏమి చేస్తూ ఉంటారు?

జ: ఇద్దరు మొగపిల్లలున్నారు. 5, 2 ఏళ్లవాళ్లు. ఒకడ్ని ముందూ, రెండోవాడిని వెనకా కూర్చోపెట్టుకుని పోతూ ఉంటాను. —ఎంతో జాగ్రత్తగా!

తీరిక సమయాలలో కసరత్తు, ఆసనాలు లేదా ట్రాన్సిస్టర్ రేడియోలు తయారు చెయ్యటం...

మోటార్ సయిక్లిస్ట్ తంజావూరుకి చెందిన సర్వీస్ ఇంజనీరు శ్రీ ఎం. కృష్ణన్.








"బారాకూడాని ఈటెతో పొడిచి చంపటం ప్రాక్టీసు చేస్తున్నాను."
"నేనేమో నీకొచ్చిన రహస్య సంకేతం విడమరిచాను."

మిస్టర్ బిగ్ తన పడవ ఎక్కాడు. ఇక్కడికి స్వయంగా రావటం రెండవసారి, వెంట అమ్మాయి ఉంది.

"కాని ఆమె అతనితో చాలాకాలం ఉండదని— నా ఆశ..."








అదేనన్నమాట ఆశ్చర్యాలద్వీపం. నా జీవితంలో ఇంతజూదం ఎప్పుడూ ఆడలేదు. నిధి రహస్యమే కాదు, మిస్టర్ బిగ్‌ని చితక్కొట్టటమే కాదు— సాలిటెయిర్ ఉంది. అన్నిటికన్నా గొప్ప బహుమతి.

"మరో సిగ్నల్ — అమ్మాయి మిస్టర్ బిగ్ పడవమీద అతని గదిలో ఉంది. ఆమెకి సముద్ర ప్రయాణం అలవాటులేదేమో వికారం వచ్చింది అని కాప్టెన్ నా మనిషితో చెప్పాడు."







"అదుగో కాప్టెన్!"

అవును అదిగో — కనిపించేది మిస్టర్ బిగ్ [illegible]

మిస్టర్ బిగ్ ఆశ్చర్యాల ద్వీపంమీద దిగటం చూశాను— తర్వాత—




సాలిటెయిర్‌ని ఎత్తుకుని తీసుకుపోవటం కనిపించింది. గుండె కలుక్కుమంది.



వెంటనే మిస్టర్ బిగ్ పడవమీద చేపల తొట్లు ఎక్కించటం మొదలుపెట్టారు—ఒక్కొక్క తొట్టిలో బంగారు నాణేలనిధి! తొట్టి కింద బురదలో!




"వాళ్ళు పనిచేసే విధంచూస్తే పడవ పొద్దున్నే బయలుదేరేటట్లుంది, కాప్టెన్..."
"అవును, క్వారల్—ఇదే ముహూర్తం!"



"క్షేమంగా వెళ్ళండి కాప్టెన్!"
"గుడ్‌లక్ బాండ్..."






నీటికింద మూడువందలగజాల యాత్ర మొదలుపెట్టాను, మిస్టర్ బిగ్ ద్వీపంమీద ప్రధాన కేంద్రం వైపుగా.



కారిబియన్ సముద్రగర్భం విచిత్రంగా ఉంది.



మునిగిఉన్న పగడాల గట్టు దాటేశాను...



కొంతసేపు విశ్రాంతి తీసుకున్నాను. నా ఊపిరి బుడగలు నీటి పయికి తేలితే నా ఉనికి తెలిసిపోవచ్చు. అమాంతంగా నన్ను 'ఆక్టోపస్' పట్టుకుంది.

(ఇంకా వుంది)

విలియమ్ మాంచెస్టర్

అధ్యక్షుని మరణం

13

టక్‌మీద ఉన్న శవపేటిక ప్రయాణానికి సిద్ధంగా ఉంది. జాక్వలీన్ కెన్నెడీ తన సిగరెట్టు ఆర్పివేసి బయలుదేరటానికి సిద్ధం అయింది. అందరూ సిద్ధంగా ఉన్నారు. కాని ఏదీ కదలలేదు.

'సార్జెంట్ నేనూ నా భర్తతో వాషింగ్టన్‌కి వెళ్ళాలి. ఎందుకీ ఆలస్యం?' అని అడిగింది శ్రీమతి కెన్నెడీ. అప్పటికి వాళు ఆస్పత్రిలో గంటన్నర ఉన్నారు.

బాబ్‌డగ్గర్‌కి ఆలస్యం ఏమిటో తెలుసు కాని చెప్పే ధయిర్యం లేకపోయింది. తను టెక్సాస్ మనిషి. ఒక టెక్సాస్ పట్నంలో శ్రీమతి కెన్నెడీకి అవమానం జరుగుతోంది. తనకీ అది అవమానమే, అనుకున్నాడు.

శవపేటిక వచ్చేముందే ఒక కోటులేని వ్యక్తివచ్చాడు. నర్సులగదిలో అందరూ నుంచుని టెలిఫోన్లు చేసుకుంటున్నారు. అధ్యక్షుని డాక్టరు జార్జ్ బర్క్లీ 'వైట్ హవుస్'కి ఫోన్ చేస్తున్నాడు. వచ్చిన మనిషి ఒక ఫోన్ రిసీవర్ అందుకుంటూ, 'నా పేరు ఎర్ల్‌రోస్ ఇక్కడ జరిగింది హత్య. శవపరీక్ష జరిగే దాకా ఎవరూ కదలటానికి వీలులేదు' అన్నాడు.

ఫాదర్ హుయిన్ ఒక తాత్కాలికమయిన చిరాకు: రోస్ నాటకాలలో దుష్టుడిలాగ ప్రవర్తించాడు. ఫాదరీ ఉద్దేశం మంచిదే. వత్తిడిలో విలకడ పోగొట్టుకున్నాడు. రోస్ సంగతివేరు. అతను కొంతదాకా ఇతరుల విమర్శని సహించలేని అధికారి. 'డల్లాస్ కవుంటీ మెడికల్ ఆఫీసర్'గా ఆస్పత్రిలో అధికారం కలవాడు. అందరితో పోట్లాట పెట్టుకునే వాడిలాగ కనిపిస్తాడు. అతని సహోద్యోగులు అతను గర్విష్ఠి, గట్టివాడు, అనుకునేవారు. అతనికి టెక్సాస్ చట్టాల వివరాలు చాలా తెలుసు. ట్టివాడన్నా తప్పు లేదు. చట్టం అతనికి దైవంతో సమానం.

ఫాదరీ తన ప్రవర్తన గురించి తర్వాత తలుచుకుని సిగ్గుపడ్డాడు. రోస్ నవంబరు 22న కోపం తెచ్చుకుని యుద్ధం చేశాడు. తనది తప్పు ఉందని ఎప్పుడూ అనుకో లేదు. ఆ దినం గుర్తుకి వచ్చినప్పుడల్లా కోపంతో వణికి పోయేవాడు, తర్వాత కూడా. అతనికి అడ్డుపడే శక్తి ఉంది. అడ్డుపడా లనుకున్నాడు. పార్క్‌లాండ్‌లో పరిస్థితి అతనికి ఒక విధంగా అర్థం అయింది. డల్లాస్‌లో ఒక వ్యక్తి హత్య చెయ్యబడ్డాడు. టెక్సాస్ చట్టాన్ని ధిక్కరిస్తూ కొందరు ఆ వ్యక్తి కళేబరాన్ని అక్కడి నుంచి తీసుకుపోదామని చూస్తున్నారు. ఈ చట్టం నడిచేట్లు చూడటం మన ధర్మం. దేని కయినా తెగించటానికి సిద్ధంగా ఉన్నాడు.

రోస్ టెలిఫోన్ రిసీవర్ పెట్టేసి గది వదిలి వెళ్ళపోయాడు. కెల్లర్‌మాన్ అడ్డం నుంచుని మాటలు సాగదీసి చెప్పాడు: 'ఇది అమెరికా అధ్యక్షుడి కళేబరం. ఈ కళేబరాన్ని మేము వాషింగ్టన్ తీసుకు వెళ్ళ పోతున్నాము!'

'నో! అది పద్ధతికాదు,' అన్నాడు రోస్ చూపుడు వేలు ఆడిస్తూ. 'హత్య జరిగితే శవపరీక్ష యధావిధిగా జరగవలసిందే!'

'ఆయన అధ్యక్షుడు. మాతో వెళ్ళాలి సిందే...'

'శవం వెళ్ళటానికి వీలులేదు!' అన్నాడు రోస్ కటువుగా,

'ఇదిగో వినండి బాబూ, నా పేరు రాయి కెల్లర్‌మాన్. వైట్‌హవుస్‌కి చెందిన స్పెషల్ ఏజెంటుని. అధ్యక్షుడు కెన్నెడీ దేహాన్ని రాజధానికి తీసుకుపోతున్నాము.'

'మీరు <u>దేహాన్ని</u> ఎక్కడికీ తీసుకుపోలేరు. అది ఇక్కడ శాసనం. అమలుపరచ పోతున్నాము.'

డాక్టర్ బర్క్లీ ఒక డాక్టరుగా రోస్‌తో వాదించి చూశాడు. లాభంలేకపోయింది. కెల్లర్‌మాన్ ఇంకా అడ్డంగా నుంచునే ఉన్నాడు. 'బాబూ, శాసనంలో ఈ భాగం తప్పించినా ఫరవాలేదు.'

రోస్ తల అడ్డంగా ఆడించాడు.

'అయితే మీ అధికార యోగ్యత నాకు మరింత చూపించాలి!' అన్నాడు కెల్లర్‌మాన్.

'ఇదుగో' అంటూ రోస్ టెలిఫోన్ అందుకున్నాడు.

నిజానికి అతనికి ఆ పని అసాధ్యంకాదు. జాన్ కెన్నెడీ బతికి ఉన్నంత దాకానే అధ్యక్షుడు. అతని మృతదేహం ఆ రాష్ట్రం ఆధీనంకింద ఉన్నాయి. రోస్ షెరీఫ్ ఆఫీసుకి టెలిఫోన్ చేశాడు. పోలీసు హామిసయిడ్ శాఖకి ఫోన్ చేశాడు.

రెండు ఆఫీసులవారూ శవపరీక్ష జరిగి తీరాలి, అన్నారు. చట్టం అలాగ ఉంది. హత్య ఒక నేరం. నేరం జరిగితే తన 'కవుంటీ' శాసనం ప్రకారం పరీక్ష జరపాలి. ఒకవేళ హంతకుడు పట్టుబడితే సరయిన పరీక్ష జరగలేదని తర్వాత పేచీపెట్టవచ్చు. అందుకనే, రోస్ ఆఫీసు పార్క్‌లాండ్ ఆస్పత్రి లోపలే ఉంది, ప్రతి హత్యనీ వెంటనే తనిఖీ చేయించగలడు. కాని, రోస్ ధోరణి మొండిగా ఉన్నదేకాని మంచీ చెడ్డా చూసి ఆలోచించే పద్ధతిగాలేదు. రహస్య రక్షక దళం వారు నిరంతరమూ అధ్యక్షుడి శవాన్ని కాపాడుతూనే ఉంటారు. పరీక్షలో అవక తవక వీలులేదు. కేవలం వివాదానికి అవకాశం ఉంది కాబట్టి పంతం పడుతున్నాడు.

డా. బర్క్లీ మళ్ళీ చెప్పి చూశాడు. 'దేహం కదిపేదాకా శ్రీమతి కెన్నెడీ అక్కడే ఉండిపోతుంది. అదెలా?'

శ్రీమతి కెన్నెడీ ఏమిచేసినా రోస్‌కి అనవసరం. ఆవిడ వెళ్ళినా, ఉన్నా ఆమె ఇష్టం. శాసనాన్ని దేనినీ ఉల్లంఘించలేదు. రోస్‌కి శవం తప్పితే మరేదీ అవసరంలేదు. 'అవశేషాలు ఉండవలసిందే. పద్ధతి మార్చటానికి వీలులేదు. శవాన్ని ఈ రాష్ట్రం నుంచి కదిపేముందు ఒక 'సర్టిఫికేట్' ఫయిల్ చెయ్యాలి. కావలిస్తే శవాన్ని ఒక టెక్సాస్ 'జె పి.'కి అప్పగిస్తాను. ఆ జె పి. కరోనర్‌గా శవపరీక్ష చేయించవచ్చు.'

'అది అమెరికా అధ్యక్షుడి దేహం!' అని అరిచాడు డా. బర్క్లీ.

'అవును. కాని, సాక్ష్యం వ్రాతమూలంగా రావాలిసిందే!'

డేవ్ పవర్స్ ఈ పేచీ గురించి విని నమ్మలేకపోయాడు రోస్ అతనికి అంతా విడమరిచి చెప్పాడు. ఈ ఒక్క విషయంలో చట్టప్రకారం వెళ్ళనక్కరలేదని పవర్స్ అన్నప్పుడు ఏ మాత్రం అంగీకరించలేదు. 'రెగులేషన్స్!' అన్నాడు కఠినంగా.

జనరల్ గాడ్ఫ్రేమెక్‌హ్యూగ్ రోస్‌తో వాదించ పోయాడు 'రాష్ట్రంలో చట్టం అలా ఉంది వాషింగ్టన్ నుంచి వచ్చినంత మాత్రాన మీరు దాన్ని ఇష్టం వచ్చినట్లు మార్చటానికి వీలులేదు,' అన్నాడు రోస్

మెక్‌హ్యూగ్ డల్లాస్ మేయర్ కాబెల్ వంక తిరిగాడు అతను తనకి రోస్‌ని శాసించే అధికారం లేదన్నాడు. ఇదే అభిప్రాయాన్ని మరి ఇద్దరు ప్రకటించారు. ఒక పోలీసు అధికారి మాత్రం జస్టిస్ ఆఫ్ పీస్‌ని అడిగి చూడవచ్చు నన్నాడు.

'ఎంతసేపవుతుంది?' మెక్‌హ్యూగ్ అడిగాడు

'పదిపదిహేను నిముషాలు.'

'మేము సిద్ధం అవగానే వెళ్ళిపోబోతున్నాము' అన్నాడు మెక్‌హ్యూగ్.

డా బర్క్‌లీ రోస్‌ని కూడా విమానంలో, రమ్మన్నాడు రోస్ శాసనంలో అటువంటి విమానప్రయాణం గురించి లేదన్నాడు. ఇంతలో జనరల్ టెడ్‌క్లిఫ్టన్‌కి టెక్సాస్ రాష్ట్రం ఎటార్నీ జనరల్ వాగనర్‌కార్ గురించి జ్ఞాపకం వచ్చింది అతనికోసం లవుడ్‌స్పీకర్‌లో ప్రకటనలు చెయ్యమన్నాడు కార్ దొరకలేదు

ఇప్పుడు ఆలోచించి చూస్తే రోస్‌చేసిన హడావుడి ఆశ్చర్యం కలిగిస్తుంది. అతను అధికారి, నిజమే కాని, అతని అధికారాన్ని తప్పించే మార్గం ఉండి ఉండాలి. అతనిది కేవలం మొండిపట్టు

డా. కెంప్‌క్లార్క్‌కి అధ్యక్షుడి పరివారం చెప్పేది న్యాయంగా తోచింది, జాక్ బ్రయిన్‌తో, 'జాక్ ఈ బిల్డింగ్‌లోనే ఎవరయినా జె పి ఉన్నాడా? ఎలాగో అలా ఒకడ్నిపట్టు!' అన్నాడు.

మేయర్ కాబెల్, ఇంకా ఇతరులు కొందరు జె పి అన్వేషణ ప్రారంభించారు. ఎవరికోసం అడిగినా భోజనానికి వెళ్ళారనే సమాధానం వచ్చేది. చివరికి థెరాన్‌వార్డ్ అనే అతను దొరికాడు. వెంటనే పార్క్‌లాండ్‌కి రమ్మన్నారు.

థెరాన్‌వార్డ్‌కి ఇది సాధ్యంకాలేదు. ఎందుకంటే అతను అప్పుడు 14 మయిళ్ళ అవతల ఉన్నాడు. ఇంతలో రోస్‌తో పేచీలు అధికం అయ్యాయి. డిస్ట్రిక్ట్ ఎటార్నీ హెన్రీవేడ్ డాక్టర్ రోస్‌తో సీక్రెట్‌సర్వీస్ వారు చెప్పినట్లు చెయ్యమన్నాడు. రోస్ అంగీకరించలేదు. ఇంకా మొండికి ఎత్తాడు. కెంప్‌క్లార్క్ జాక్‌బ్రయిన్‌ని అవతలికి తీసుకువెళ్ళి, బలవంతం అవసరమేమో అన్నాడు. 'నేలమీద పడేసి మీద కూర్చుంటే నయమేమో!' అంటూ అంత పరిస్థితి వస్తే తనూ సంతోషంగా కూర్చుంటానన్నాడు. ఈ విధంగా ఎందరో అనుకుంటున్నారు. రోస్ ఎంతో తెలివిగా అందరితోనూ పోట్లాట పెట్టుకుంటున్నాడు.

ఇంతలో జె. పి. థెరాన్ వార్డ్ వచ్చాడు. ఆస్పత్రి ద్వారం దగ్గర అతను 'జె. పి.' అని వినగానే అక్కడే కాపలా కాస్తున్న ఒక ఏజెంటు అతన్ని లోపలికి రానివ్వలేదు! తూర్పు అమెరికా ప్రాంతాలలో 'జె. పి.' అంటే అతి సాధారణ వ్యక్తి. టెక్సాస్‌లో 'జె. పి.' అంటే ఎన్నిక అయిన మేజిస్ట్రేటు! ఆ ఏజెంటు ఇటువంటివాడుకాదు. వార్డ్ మరొక ద్వారం దగ్గిరికి వెళ్ళాడు. ఒక నర్సు అతనిని మర్యాదగా ఆహ్వానించి లోపలికి తీసుకు వెళ్ళింది. ఇంత మర్యాద తిరిగి కొంతసేపటి దాకా అతనికి లభించలేదు.



పతి సుతులతో జె. ఎఫ్. కెన్నెడీ

డా. ఎర్ల్‌రోజ్ అతన్ని చూడగానే గుర్తుపట్టి, వేలుఆడిస్తూ— 'జడ్జ్‌వార్డ్! మీరు చట్ట ప్రకారం నడుచుకోవాలి! చరిత్రలో ఏ కేసునీ నడపనట్లు నడపాలి! శవాన్ని కదలనిచ్చారంటే, అది చట్టానికి విరుద్ధంగా కదలనిచ్చినట్లే!'— అన్నాడు. తర్వాత వార్డ్ చెప్పాడు, రోజ్ వాలకం దురుసుగా ఉందని.

పరిచయాలు అయ్యాయి. వార్డ్ తన పాత్రని గురించి ఉరిమి చూస్తున్న వాషింగ్టన్ అధికారులకి చెప్పాడు. 'ఈ కేసు నడిపే జె. పి, ని నేనే!' అన్నాడు. బర్క్లీ జబ్బ పట్టుకోపోయాడు. బర్క్లీ తప్పుకున్నాడు. రోజ్ ధోరణి వారందరిలోనూ స్థానిక అధికారులంటే ద్వేషం కలిగేట్లు చేసింది. అంతేకాక, వాషింగ్టన్ వారికి జె. పి. అనే బిరుదు అంత గొప్పగా కనిపించలేదు. కాస్తలోంగ మంచి రూప గాంభీర్యం ఉండి ఉన్నట్లయితే వార్డ్ నెగ్గుకు వచ్చే వాడేమోకాని అతను సాధారణంగా కనిపించే వ్యక్తి. పొట్టిగా, సన్నగా ఉన్నాడు. వయస్సు కూడా తక్కువే. వీటన్నిటికీ తోడు దృఢ నిశ్చయం లేని మనిషిగా కనిపించాడు.

'అంతా వీలయినంత త్వరగా నడిపిస్తాను,' అన్నాడు అతను బర్క్లీ, కెల్లర్‌మాన్‌లతో. వారు సందేహంగా చూశారు అతనివయిపు దానికితోడు, అతను, 'ఒక 'లా పాయింట్' తనిఖీ చేస్తా' ననటంతో మరింత సందేహించారు.

నిజానికి వార్డ్ సందేహం సరయినదే. అది అతని కవుంటే కాదు. కొంత సలహా అవసరం అయింది. అతనికి అప్పుడు పౌను భూతి లభించి ఉండాలి. లభించలేదు.

అతను నచ్చచెప్ప చూసే వారందరూ చాలా కోపంగా ఉన్నారు. హత్య వారిని కుంగతీసింది. టెక్సాస్ వారంటే అసహ్యించుకుంటున్నారు. ఇక రోజ్ ధోరణి మరీ దుర్భరంగా ఉంది.

కెల్లర్‌మాన్ తన 'కమిషన్ బుక్' చూపించాడు. 'బాబూ...యువర్ ఆనర్— చట్టంలో ఇదంతా తప్పించే అవకాశం లేదా?'

'క్షమించండి,' అన్నాడు వార్డ్ బాధగా. 'మీరెవరో నాకూ తెలుసు కాని నిస్సహాయుడినయి పోయాను...'

వార్డ్ మాట్లాడుతూ ఉండగా శవపేటిక బండీ అక్కడికి తోసుకు వచ్చారు. అవతలగా జాక్వలీన్ కెన్నెడీ పేటిక మీద చెయ్యి ఉంచి నుంచుని ఉంది. ఆమె చుట్టూ క్లింట్‌హిల్, మెక్‌హ్యూగ్, డగ్గర్, వోనీర్ — వారంతా నుంచుని ఉన్నారు. తక్కినవారు శవపేటికకి ఇరువయిపులా నుంచుని ఉన్నారు. ఇదంతా కెల్లర్‌మాన్ గమనిస్తూనే ఉన్నాడు. ఎర్ల్‌రోజ్ తలుపుకి అడ్డంగా నుంచున్నాడు. పరిస్థితి అంతదాకా వచ్చిందన్నమాట.

ఈ సమయంలో కొంత గందరగోళం జరిగింది. ఈ గందరగోళం కొన్ని క్షణాలు మాత్రమే పట్టింది, అనుకున్నాడు జడ్జి వార్డ్. నిజానికి ఇది 10 నిముషాలు పట్టింది. ఈ సంగతి కొందరు నర్సులు గమనించారు. అసలు జరిగినదాని విషయమయి ఎంతో వాదవివాదం ఉంది. శ్రీమతి కెన్నెడీ దీనిని గమనించలేదు. లేకపోయినట్లయితే సరయిన సాక్ష్యం ఇచ్చేది.

రోజ్ ట్రాఫిక్ కాన్‌స్టేబుల్‌వలె చెయ్యి ఎత్తిపట్టుకున్నాడని గొంజాలెస్ అంటాడు. 'ఏదీ వదలటానికి వీల్లేదు!' అన్నాడు రోజ్. బలవంతపు చావుకి 'పోస్ట్' అవసరం! అది మా చట్టం!'

అతని వాలకం చాలా విచిత్రంగా ఉంది. మనిషిచాలా హైరానుపడిపోతున్నాడు. చేతులు ఆడించేస్తున్నాడు. ముఖం ఎర్రబడింది; తర్వాత పాలిపోయింది. గొంతుక కీచుగా మారిపోయింది. అతను చెప్పేది సరిగ్గా తెలియటంలేదు కాని శిష్టరక్షణ, కోర్టు విచారణ, వయిద్యుడి ధర్మనిర్వహణ, టెక్సాస్ చట్టం ప్రత్యేకత గురించి మాట్లాడుతున్నట్లున్నాడు.

శవపేటిక చుట్టూ నుంచున్నవారు కెంప్‌క్లార్క్ సూచన అమలుపరిస్తే మంచిది అనుకున్నారు. రోజ్ చుట్టూ చాలా కండబలం చేరింది.

'ఇప్పుడు వెళ్ళటానికి వీలులేదు!' అని అరుస్తున్నాడు అతను. శవపేటిక కనిపించకుండా పోతుందేమోనని పయికీ కిందకీ ఎగురుతున్నాడు. 'కదపటానికి వీలులేదు!'


ఇంతలో తలుపు అవతలనుంచి కొందరు లోపలికి వచ్చారు. ఇది డల్లాస్. రోజ్ ఎంతకాదన్నా ఒక అధికారి. ఒక పోలీసువాడు వచ్చి అతని పక్కనే నుంచున్నాడు.

నడుముకి కట్టుకున్న పిస్టల్‌ని సర్దటం ప్రారంభించాడు.

వోడాన్నెల్, వోబ్రయన్‌లు రోజ్ వయిపుకి తోసుకు వచ్చారు. డాక్టర్ బర్క్లీ, మెక్‌హ్యూగ్‌లు వారిని ఆపి, 'జె. పి.'కి రోజ్ ఆజ్ఞని తోసివేసే అధికారం ఉందన్నారు. జడ్జివార్డ్ కోసం కబురు పంపారు. అతను వచ్చాడు. 'నాకు సంబంధించినంత దాకా ఇదీ ఒక హత్య కేసు,' అన్నాడు. శవ పరీక్ష, విచారణ మూడుగంటలు పట్టవచ్చునన్నాడు.

వోడాన్నెల్ మీద ఈ నిర్ణయం ప్రభావం వెంటనే తెలిసి పోయింది. ఒక తిట్టుతిట్టుకుని, అతని ముఖంలో ముఖం పెట్టి 'మేము పోతున్నా' మన్నాడు.

రోజ్ పక్కన పోలీసు అధికారి వోబ్రయన్‌తో, 'వీరిద్దరూ మీరు పోవటానికి వీలులేకుంటున్నారే!' అన్నాడు రోజ్, 'జె.పి.'



శార్డంని ఉద్దేశించి.

'పక్కకి!' అన్నాడు శాకీ. కెర్ తల ఎగరవేసి, 'తప్పుకో! మేము పోతున్నాము! చట్టం ఏమనుకుంటే మాకేమిటి? ఇక్కడ మరొక మూడు గంటలు కాదు కదా మూడు నిముషాలు కూడా ఆగలేము.'

జాకీని ఒక చిన్న గదిలోకి తీసుకు వెళ్ళిన డేవ్‌ని పిలిచాడు. 'పోదాం పద!' అన్నాడు. కెల్లర్‌మాన్‌తో, 'బయటికి తోయి బండిని!' అన్నాడు.

బండి ముందుకి పాగిపోయింది. పోలీసు అధికారివారిని ఎదిరించలేదు. రోస్‌ని తోసి వేశారు. వార్డ్ ఒక టెలిఫోన్‌వద్దకి వెళ్ళాడు. డిస్ట్రిక్ట్ ఎటార్నీ అతని సందేహం తీర్చలేకపోయాడు. శవం కదప రాదని తను అడ్డుపడటానికి వీలు లేదన్నాడు. జడ్జి వార్డ్ కుడిచేత్తో టెలిఫోన్ రిసీవర్ని పట్టుకుని ఎడంచేత్తో బండిని వెళ్ళమన్నట్టుగా సయిగచేశాడు. ఇది చవకబారు సయిగలాగ ఉందనవచ్చు. అతని అనుమతి లేకుండానే బండి కదిలి పోతోంది. భర్తృవిహీన అయిన శ్రీమతి కెన్నెడీ మెరిసిపోయే శవపేటికమీద చెయ్యి ఉంచి వెంటనే నడిచి వెడుతున్నది.

దారిలో ఒక ఆర్డర్లీ పరిగెత్తుకుంటూ వచ్చి 'మరణ పత్రం' ఒకటి ఒక ఏజెంటుకి ఇచ్చాడు. అది కెంప్ క్లార్క్ సంతకం పెట్టినది. ఏ వివరమూ నింపనిది. ఈ హడావుడిలో డాక్టర్ బర్క్లీ, ఏజెంట్ బిల్ గ్రేర్‌లు వెనకపడ్డారు. 'అక్కడనుంచి ఎప్పుడు బయటపడ్తావా, అనుకంటున్నారు ప్రతివొక్కరూ!' అని తర్వాత ఎప్పుడో అన్నాడు వో'బ్రియన్. 'పాపం ఆవిడ తన భర్త శవంతో అక్కడ ఎంతసేపని ఉంటుంది!'

ఫాదర్ కెయిన్‌ని ఒక మూలకి తోశారు. అందరూ భద్రంగా అధ్యక్షుడిని అంబులెన్స్ శవవాహనంలోకి మార్చారు. శవపేటిక పక్కనే ఒక చిన్న సీటు ఉంది. జాక్విలిన్ కెన్నెడీని దానిమీద కూర్చోపెట్టారు. అప్పుడు గంట మధ్యాహ్నం 2 08.

అందరికీ రోస్ ఏమి అఘాయిత్యానికి పూనుకుంటాడో అని భయంగా ఉంది. ఏరకమయిన రక్షణదళం వచ్చేముందూ విమానంలో ఎక్కిపోవాలని వారి ఆత్రం.

ఆండీ బెర్జర్ అనే ఏజెంటు శవ వాహనం డ్రయివింగ్ సీటులో కూర్చుని బండిని స్టార్టు చెయ్యటానికి సిద్ధమయ్యాడు. ఇంతలో ఎవరో కారు తలుపు మీద దబదబ కొట్టారు. కాని, భయపడ వలసిన అవసరం లేకపోయింది. ఆ వాహనం మామూలు డ్రయివరు కొత్తవాడు తన స్థానంలో కూర్చోనటం చూసి కంగారు పడ్డాడు. 'నన్నూ ఎక్కనీ!' అని అరిచాడు. వో'నీల్ కూడా తలుపు కొడుతున్నా, కంగారు పడలేదు. శవాన్ని వాషింగ్టన్‌లోనే భూస్థాపితం చెయ్యపోతున్నారని అతను అనుకుంటున్నాడు.


'మార్చ్యురీకి దారి తెలుసా?' అని అడిగాడు బెర్జర్‌ని. 'అక్కడ కలుస్తాను.'

'అక్కడికి పోవటం లేదు!' అన్నాడు రాయికెల్లర్‌మాన్. 'లవ్‌ఫీల్డ్‌కి వెడుతున్నాము. మావెంటే వచ్చి మీ అంబులెన్స్‌ని తీసుకోండి!'

'అంబులెన్స్ కాదు, హీర్స్!' అని సవరించాడు వో'నీల్ అనాలోచితంగా. 'అవును కాని, నా బిల్లు మొత్తం ఇచ్చేది ఎవరూ?' అని అడిగాడు పక్కనే నుంచున్న 'టయిమ్' పత్రిక విలేఖరి హ్యూగ్ సిడీని.

సిడీ అతని వంక గుడ్లప్పగించి చూశాడు. తర్వాత అక్కడ పోగయిన వారి వంక చూశాడు. వారిలో ఎందరో వేడుక చూడటానికి వచ్చారు. వారి వెనుక అప్పట్రి, అప్పట్రి అవతల వీథిలో వచ్చే పోయే కార్లు, నిర్విరామంగా యాంత్రికంగా మారే ఎరుపు, పసుపు, పచ్చదీపాలు— 'ఎంత నీచం,' అనుకున్నాడు. 'కెన్నెడీ యుగం పయిళిరం ఈ నీచమయిన ప్రదేశంలోనా ముగియాలి!'

(ఇంకా వుంది)



నేనూ కాదు డ్రైవ్ చేస్తా. ఫొటో: బ్రహ్మదేవ్.

జరిగిన కథ

శంకరం మాస్టారి ప్రభావంవల్ల వేణు ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. అతని అక్కయ్య జ్యోతికి ఆనందరావుతో వివాహమవుతుంది. ప్రాణస్నేహితులయిన జ్యోతి, రమణలు చాలకాలానికి కలుసుకుంటారు. రమణ భర్త వెంకట్రావు. పార్టీ రాజకీయాలతో విరోధివర్గాలయిన కుటుంబాలు వాళ్లవి. సెలవుల నెపంమీద వేణు సుశీలను చూడ్డానికి జ్యోతి యింటికి వెళ్తుంటాడు. తన మీద ఆదినుంచి శత్రుత్వం వహించినా, వరదరాజులు హాస్పిటల్లో వుండడాన్ని విని కలతపడి శంకరంగారు భార్యతోసహా ఆయన్ని చూడ్డానికి వెళ్తారు.

19

జోరుగాపోతున్న ఆర్. టి. సి. బస్సులో కూచున్న వేణు ఆలోచనలు, అంతకంటె జోరుగాపోయి అప్పడే చేరవలసిన చోటుకు చేరుకున్నాయి !...పరీక్షలయి 'హమ్మయ్య' అనుకుంటుండగానే సుశీలను గురించిన ఆలోచనలు వచ్చి కూచున్నాయి అతడి మనసులో...పి. యు. సి. పరీక్ష లయ్యాక రావడమే అక్కావాళ్ల వూరికి. క్రితం సంవత్సరం సెలవుల్లో కాలేజిస్టూడెంట్స్‌తో బాటు 'ఎక్స్‌కర్షన్' వెళ్లాడు...ఆ తర్వాత ఎన్నిసార్లు వెళదామన్నా చదువు గొడవల్లో వెళ్లలేకపోయ్యాడు...జ్యోతియే రెండుసార్లు గుంటూరు వచ్చింది కాబట్టి చూశాడు గానీ, సుశీలను చూడ్డానికే వీలుపడలేదు. ఒకసారి అప్పట్రోడ్డులో సుశీల మొక్కట్లో ఓ పిల్ల కన్పించింది దూరంగా...దగ్గరకు వెళ్ళి చూద్దామనుకుంటుండగానే మలుపు తిరిగి వెళ్లిపోయిందామ్మాయి...అయినా సుశీల యిక్కడి కెందుకు వస్తుంది అనుకున్న వేణుకు ఎప్పుడెప్పుడు పరీక్షలయి, అక్కావాళ్ల వూరు చేరుకుందామా అని అనిపించింది...

ఇంట్లో అడుగుపెట్టడమే తరువాయి ఆతడి కళ్లు ఆత్రంగా వెదికాయి సుశీల కోసం. ఎక్కడా జాడ కన్పించలేదు... రంగడ్ని అడుగుదామంటే పెద్దరికం అడ్డు వచ్చింది...మధ్యాహ్నం వేణు నిద్రపోయి లేచే సరికి.

'వదినమ్మా! లెక్కలు చేశాను. ఇంగ్లీషు పాఠం చదువుతుంటావా?...'అంటూ మృదువుగా, సుకోమలంగా విన్పించింది సుశీల స్వరం క్రింద హాల్లోనుండి...హుషారుగా

సీరియల్

పూర్వ సంధ్యా ప్రవర్తతే...

తేజోవతి

పక్కమీంచి లేచి, రేగిన క్రాపు సరిచేసుకుని చకచకా క్రిందికి దిగివచ్చాడు వేణు...

మెట్లమీద అడుగుల సవ్వడి విని తలెత్తి చూసిన సుశీల ఆశ్చర్యంగా రెప్పవాల్చకుండా అలాగే చూస్తూ కూర్చుంది శిలాప్రతిమలా... ఆజానుబాహు విగ్రహం, అందాన్నీ హుందానీ కూడా నింపుకున్న వేణును చూడగానే సుశీల హృదయం స్పందించింది. అంతలోనే సిగ్గుపడి తలొంచుకుంది...

సుశీల అణువణువునా తొణికిసలాడుతున్న నవయువ్వనాన్ని ముగ్ధుడై చూస్తున్నాడు వేణు. చెక్కిన ప్రతిమలా కూర్చున్న ఆ భంగిమలోని సుశీల రూపాన్ని మనసనే రీలుమీద ఫోటో తీసుకుంటూ...

'తిరిగి చూచేసరికి అరటిచెట్టులా ఎదిగిపోయ్యావే!...' దగ్గరగావచ్చి మెల్లిగా అన్నాడు వేణు కళ్ళు తమాషాగా ఎగవేస్తూ...

మార్దవమూ, గాంభీర్యమూ కూడా మిళితమైన ఆ స్వరం కొత్త అనుభూతిని లేకెత్తించింది సుశీల మనసులో...సిగ్గు కూడా ముంచుకొచ్చింది...

'మీరు ఎదగలేదా యింతలో అంత పొడుగున తాటిచెట్టులా?...' సిగ్గు బరువుతో కనురెప్పలు వాలిపోతుంటే అతిచిన్నగా అంది సుశీల. అబ్బ!...ఆ రెప్పలమీద అలా ముద్దు పెట్టుకుంటే—అనుకున్నాడు వేణు...

'ఎంతదాకా వచ్చిందేమిటి చదువు?'

'గొంతుదాకా...'సుశీల కిలకిలా నవ్వింది... ఆ నవ్వు వేణు గుండెల్లో పన్నీరు చిలికింది.

'మాటలుమాత్రం చాలా నేర్చావ్....'

'ఇదివరలో మూగదాన్నయినట్లు!...'

వేణు అలాగే నిలబడి చూస్తున్నాడు... మురళీకృష్ణుని వేణునాదం విని పశువులు పరవశించి నిలబడ్డట్టు! ... సుశీలలో చాలా మార్పు వచ్చింది...మనిషిలో అందం, మాటల్లో పొందిక. కానీ కళ్లల్లోమాత్రం మార్పు రాలేదు—అవి అలానే స్వచ్ఛంగా అమాయకంగా మెరుస్తున్నాయి-అనుకున్నాడు వేణు.

'మీ ఉపాధ్యాయులంతా ఏరి?'

'వాళ్ళు తెలుగు చదవడం, వ్రాయడం రాగానే మానేశారు.'

'ఓహో!...అన్నట్లు తమ రొక్కరే యూనివర్సిటీమీద యుద్ధం ప్రకటించదల్చుకున్నారు గదూ!...'

'అదీ తమరేగా పురికొల్పారు!...'అని టకామని జవాబిచ్చింది సుశీల.

'అబ్బో! మాటకు మాట!...'అంటూ చనువుగా దగ్గరకువచ్చి ముక్కు పట్టుకున్నాడు వేణు...సుశీల ఒళ్ళు జలదరించింది ఆ స్పర్శతో...

మర్నాడు మధ్యాహ్నం...జ్యోతి, ఆనందరావుకు, వేణుకు అన్నం వడ్డిస్తోంది... 'వదినమ్మా! ... గుత్తివంకాయ కూరచేశాను. అన్నయ్యకు వేసిపెట్టు' తలుపు ఓరగా నిలబడి గిన్నెను ముందుకుతోస్తూ అన్నది సుశీల.

'గుత్తివంకాయ కూరోయ్ బావా! కోరి వండినావోయ్ బావా!...' అని కూనిరాగం తీస్తూ, సుశీలవైపు వేణువైపు నవ్వుతూ చూచాడు ఆనందరావు.

'జ్యోతీ! మధ్యలో మన కెందుకుగానీ... అదంతా వాళ్ళ బావకే యిచ్చెయ్...'కూర గిన్నెను వేణు ముందుకుతోస్తూ మరో మాటకూడా జోడించాడు ఆనందరావు.

'నువ్వెప్పుడైనా పెళ్లికిముందు యిలా తెచ్చిపెట్టావ్ జ్యోతీ! మా చెల్లెలు చూడు ఎంత మంచిదో? ... బావంటే ఎంత ఆపేక్షో!...'

'ఫో!...అన్నయ్యా...' అంటూ సుశీల

క్షణమంత పారిపోయింది. వేణు మొహం సిగ్గుతో ఎర్రబడింది...తలవంచుకు భోజనం కానిచ్చాడు ... పారిపోతున్న సుశీలను, తల వంచుకున్న తమ్ముణ్ణి చూసిన జ్యోతి మనసులో సరిక్రొత్త వూహ మెదిలి...తనలో తనే నవ్వుకుంది,

మర్నాడు మధ్యాహ్నం...సుశీల వేణును దూచి తలవంచుకుని లోపలకు వెళు తోంది...మేడ చివరి మెట్టుమీద నిలబడున్న వేణు, అటూ యిటూ చూసి సుశీల జడ పట్టుకున్నాడు...

'ఉష్!...వదలండి...యిలా అల్లరిచేస్తే నేను మీ యింటికే రాను...'

'నిన్ను చూస్తే నా మనసే అల్లరి చేస్తోంది. ఏం చెయ్యమంటావ్?'

'ఉహుం...పాపం!...' సుశీల జడ విడి పించుకుంటూ అన్నది.

'సరేగానీ — వచ్చినప్పటినుండీ చూస్తున్నాను...'మీరుమీరు'అంటూ ఏమిటి పరాయి వాణ్ణి చూసినట్టు చూస్తున్నావ్!...నేను ఎంత దగ్గరగా వద్దామా అని చూస్తుంటే!...

'గౌరవ మివ్వకపోతే ఎలా?'

'మనసులో గౌరవముంటే మాటల్లో వున్నా లేకపోయినా ఫర్వాలేదు. అయినా— నేను నీనుండి కోరుతున్నది గౌరవంకాదు...'

'మరేం కోరుతున్నారో?...'

'ప్రేమ...'... చెవిలో దగ్గరగా వెళ్లి మెల్లిగా అన్నాడు వేణు...

'ఓహో...అలాగా?...!...!...' అలవోకగా నవ్వి వెళ్లిపోతున్న సుశీలను గబుక్కున చెయ్యిపట్టుకున్నాడు వేణు వెళనీయకుండా.

'సుశీ!...'

'ఊఁ...' ఓక్షణం అలాగే నిలబడింది సుశీల మైమర్చినట్లు...అంతలో నిగ్రహించుకుని 'ఉష్! వదినమ్మ!...' వంటింటి వైపు చూస్తూ అంది మెల్లిగా...

చటుక్కున చెయ్యివదిలేశాడు వేణు ... అల్లంత దూరం వెళ్ళి తమాషాగా నవ్వుతున్న సుశీలను చూచి, 'అమ్మ దొంగా!...' అన్నాడు వినీ వినపడకుండా...

* * *

చక్కని సాయంత్రం. సంధ్య ప్రకృతి నంతా రాగరంజితం చేస్తోంది. పక్షులు కిల కిలలాడుతూ గూళ్లు చేరుకుంటున్నాయి. వేపచెట్టుమీద రెండుపక్షులు కూచున్నాయి. మామిడిచెట్టు కల్లుకున్న మొల్లపూల



తీగె, పూరిబాలలతో కలకలలాడుతోంది... దూరంగా భార్యాభర్తలు యిద్దరు వెరోగడ్డి తివాచు నెత్తివేసుకుని నడుస్తున్నారు పక్క పక్కగా...ఓ పక్క జ్యోతి ఆనందరావులు కలిసి వెళుతూ, రవణయ్యగారింటికెళ్ళే మలుపు తిరుగుతున్నారు!...

పిట్టగోడ దగ్గర నిలబడి చూస్తున్న వేణు, 'ఓహో! యివ్వాళే కాబోలు రవణయ్యగారి అమ్మాయిని మాడ్డానికి పెళ్లి వారు వచ్చేది యివ్వాళే కాబోలు' అనుకున్నాడు...ప్రకృతి అంతా రాగభరితం... చిత్రమైన అనుభూతుల నిలయం అనుకున్నాడు వేణూ...అతడికి సుశీల జ్ఞాపకం వచ్చింది ... ఇవ్వాళంతా సుశీల కన్పించక పోతే అతడి మనసేవీ బాగుండలేదు... సెలవులు గూడా అప్పుడే నగపడినయి... ఈ సెలవులు యింకా పొడిగిస్తే బాగుండుననిపిస్తోందతడికి. అతడి మనస్థితి తల్చుకుంటే అతడికే చిత్రంగా వుంది. అక్కను చూడాలని అక్కదగ్గర వుండాలని వచ్చాడతడు. కానీ సుశీలను చూడాలని తహతహలాడిపోతున్నాడు ... ఒక్కరోజు సుశీల కనబడకపోతే విలవిల్లాడి పోతున్నాడు!...వేణు నవ్వుకున్నాడు...

'బావా!...' వెనుక నుంచి పిలుపు.

అమృత ఝురులు ప్రవహించాయి వేణు హృదయంలో ... గబగబా గది లోపలికి వచ్చి చూస్తే టేబిల్ మీద ఏదో గ్లాసు పెడుతూ కన్పించింది సుశీల ... వేణును చూసి,

పగాల్యా సంధ్యా...

'వదినమ్మావాళ్ళా ఏరి? ... కన్పించలేదు' అని అడిగింది.

'లేరులే...ఏమిటా గ్లాసు...?

'పానకం...'

'నాకేనా?...'

'ఆహా...'

'ఏమిటి కథ? ... పానకం పట్టుకొచ్చావ్!...తియ్యటి కబురు కూడా ఏదన్నా చెబుతావా?'

'ఏం లేదు. మాపిన్ని, నేనూ మంగళగిరి వెళ్ళి వచ్చాం...పానకాల రాయుడి ప్రసాదం యిది...'

'ఓహో!... ఈ మధ్య భక్తి ఎక్కువవుతోందే! ... ఏమన్నా కోరుకున్నా వేంటి దేముడ్ని?'

'ఊఁ...'చాలా మెల్లిగా అంది సుశీల.

'ఏం వరం అడిగావో చెప్పు. విని సంతోషిస్తాను.'

'చెప్పుకోవాలి చేతయితే...'

'చెప్పమంటావా?...'

'అనేగా అన్నాను!...'సుశీల ముసిముసిగా నవ్వింది...

'అయితే విను...'నే మనసారా కోరిన వాడ్ని నా వాడ్ని చెయ్యి తండ్రీ'—అని...ఏం?'

'పోనీ అలాగే అనుకోండి...'పీర చెరగు వేలికి చుట్టుకుంటూ అంది సుశీల.

'ఒకవేళ నువు కోరేవాడు నిన్ను కోరక పోతే ఏంచేస్తాడో మీ దేముడు?...' వేణు బింకంగా అన్నాడు వచ్చే నవ్వు నాపుకుంటూ.

'ఒక్క మొట్టికాయ మొట్టి మూడు ముళ్ళా వేయిస్తాడు...' కిలకిలా నవ్వింది సుశీల.

'అబ్బో మంచి నమ్మకమే వుందే దేముడంటే?...'

'బాగుంది. నమ్మకమున్నవాళ్ళకే దేముడు!...నాకా నమ్మకముంది దేముడంటే...'

'పోనీ...నువు కోరిన వాడెవడో చెబితే పాపం ఎక్కడోవున్న ఆ దేముడి దాకా ఎందుకు?...నేనే ముక్కుకు తాడేసి లాక్కొస్తాను...'

'ఇంతకూ మీకు దేముడంటే నమ్మకముందా లేదా? చెప్పండి?...'మాట మార్చి అడిగింది సుశీల. 'మీరు గుడికి వెళతారా వెళ్ళరా?...'

'నేను గుడికి వెళ్ళట మెందుకు?... నా మనసులోనే ఒక గుడి కట్టి వుంచుకుంటే...'

'అంటే?...' వింతగా చూసింది సుశీల.

'అంటే...నా మనసులో ఓ చిన్న గుడి కట్టి అందులో ఓ అమ్మాయిని దాచుకున్నాను భద్రంగా...ఆ అమ్మాయి యింకెవ్వరికీ చోటివ్వదట......ఆఖరికి దేముడిక్కూడా...'

'దేముడిక్కూడా చోటివ్వని ఆ అమ్మాయి పేరేమిటో పాపం...'అంది సుశీల కొంటెగా.

'ఉందిలే...నీకు తెలీదు— సుశీల అనే ఓ దుశ్శీల...'

'నేనేం దుశ్శీలను కాదు...' ఉక్రోషం వచ్చింది సుశీలకు.

'బాగుంది! మనిషికి ప్రధానమైంది మనసు... ఆ మనసును దోచుకున్నవాళ్ళు దుశ్శీలలుకాక సుశీలలెలా గవుతారు!...' అని వేణు కొంటెగా అన్నాడు...

'ఇంతకూ నువు కోరిన ఆ అదృష్టవంతు డెవరో చెప్పనే లేదు...'అంటూ మళ్ళీ జ్ఞాపకం చేశాడు.

'అడుగుతున్నవాళ్లే ఎందు కయ్యుండ గూడదు?'

'సుశీ!...' సంతోషంతో వుక్కిరి బిక్కిరయిన వేణు సుశీల రెండు చేతులూ తన చేతిలోకి తీసుకున్నాడు...ఇద్దరి హృదయాలూ స్పందించాయి...ఇద్దరి తనువులూ ఒకసారే



చూడు నాయనా! నీ బుర్ర గోక్కుంటే ఐడియా త్వరగా తడుతుంది



వాటర్‌బరీస్ కాంపౌండ్


ఎఱ్ఱ లేబిలు

ఉపశమనముతో సహా రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది!

దగ్గు, జలుబులతో తీవ్రముగా ఉంది రోగనిరోధక శక్తిని కోల్పోతారు. అటువంటప్పుడు మీకు యితర వ్యాధులు సోకే అవకాశముంది.

వాటర్‌బరీస్ కాంపౌండులో గల ఓషధులు ఆకలిని వృద్ధి చేస్తాయి, కోల్పోయిన శక్తిని తిరిగి చేకూరుస్తాయి, ఇతర వ్యాధులు కలగకుండా రోగనిరోధక శక్తిని యిస్తాయి. దీనిలో చేర్చబడిన 'క్రియోసోట్' మరియు 'గయొకోల్' దగ్గు, జలుబుల నుండి ఉపశమనమును కలిగిస్తాయి.

బలము మరియు ఆరోగ్యమునకు
వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి!





వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీ లేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక

పూర్వాసంధ్యా ప్రవర్తతే...

పులకింతలు ... సర్వమూ మరచి ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ క్షణకాలం అలాగే నిలబడ్డారు...

మరుక్షణం ఏదో గుర్తొచ్చినట్లు చేతులు విడిపించుకుని కొంచెం దూరంగా జరిగి నిలబడింది సుశీల... 'మా వాళ్ళు నాకు సంబంధాలు చూస్తున్నారు...' అన్నది చిన్నవదనంతో...

'నిజమా ?...' వేణు నిశ్చేష్టుడయ్యాడు.

'ఊఁ...మా పిన్నికి ఒంట్లో బావుంటం లేదు...వచ్చే శ్రావణ మాసంలోనైనా పెళ్ళి చేసెయ్యాలని మా పిన్ని పట్టుబట్టింది...' బొటన వ్రేలితో నేలమీద రాస్తూ, తల వంచుకుని అన్నది సుశీల...

వేణుకు మౌంట్ ఎవరెస్టు మీద నుండి క్రిందికి తోసేసినట్లయింది, సుశీల పరాయిదై పోతుందన్న భావమే అతడు భరించలేక పొయ్యాడు...ఎలాగైనా తను సుశీలను దక్కించుకోవాలని అతడి మనసు వేగిరపడ్డది...

'సుశీ!... వచ్చే ఏటితో బి. ఎస్సీ ఐపోతుంది...ఆ తర్వాత రెండు సంవత్సరాలు ఎమ్మెస్సీ...ఈ ఒక్క మూడేళ్ళు నా కోసం నువు ఆగలేవా? ... నా సుశీ యింకోళ్ళదవడం నేను భరించలేను ... నేను నిన్ను పెళ్ళి చేసుకుంటాను సుశీ...' అన్నాడు వేణు సుశీల కళ్ళల్లోకి చూస్తూ ఆవేశంగా...

'మీ హోదాకు తగ్గ కట్నం మా వాళ్ళు యివ్వలేరేమో? ... మా నాన్నగారు కూడా — మామూలు...' సుశీల చెబుతుండగానే అడ్డువచ్చి 'సుశీ!...కావల్సినంత అనురాగధనం వుందిగా నీ దగ్గర. వెలపోసి కొనుక్కోడానికి!...' అన్నాడు వేణు...

'నిజంగా నన్ను పెళ్ళి చేసుకుంటావా బావా!...' మెరిసే కళ్ళతో, వింతగా, సంతోషంగా అడిగింది సుశీల...

'నన్ను నమ్మలేవా సుశీ!...ఒక్క మూడు సంవత్సరాలు ఆగితే ఎమ్మెస్సీ అవగానే తప్పక చేసుకుంటాను ... ఆగుతావా సుశీ?...'

'నీ కోసం మూడు సంవత్సరాలు కాదు వెయ్యి సంవత్సరాలు ఆగమన్నా ఆగుతాను బావా!...' అంది ఆనందంతో చెమ్మగిల్లిన కళ్ళతో...

'సుశీ...' సంతోషంలో సుశీల రెండు చేతులూ పట్టుకుని దగ్గరకు లాక్కున్నాడు వేణు...

* * *

'అక్కా ! ఫోటో తీస్తానంటే అప్పటి నుండి రేపు రేపని వాయిదా వేస్తున్నావ్... రేపు నేను వెళ్ళిపోతున్నాను...మా సెలవులు గూడా అయిపోయినయి. ఇంకెప్పుడక్కా?...' వంటింట్లో అక్క పక్కన కూర్చొని గోముగా అడిగాడు వేణు.

'ఒరేయ్ వేణూ!...నీకేమన్నా పిచ్చి పట్టిందట్రా?...మనింట్లో నా ఫోటోలు కుప్పతిప్పలుగా అన్ని పడుంటే మళ్ళీ ఫోటో అంటావ్?...'

'అది కాదక్కా...అవన్నీ గల గలా పారే సెలయేరు లాంటి జ్యోతి అక్క ఫోటోలు ...జీవితంలోని సులువు మెలువులు అర్థం చేసుకుని, నిండుగా ప్రవహించే జ్యోతి అక్క ఫోటో నా దగ్గర వుండద్దా?...'

'చచ్చాం! నాయనా మవ్వూ కవిత్వం మొదలెట్టావ్?...'

'ఏమిటి వదినమ్మా అక్కా తమ్ముళ్ళు కవిత్వం మీద చర్చలు జరుపుతున్నారు?' అప్పుడే వస్తున్న సుశీల అడిగింది నవ్వుతూ.

'అక్కా!... నువ్వూ సుశీలా నిలబడండక్కా...గురువుగార్నీ, శిష్యురాల్నీ యిద్దర్నీ నిలబెట్టి...' అన్నాడు వేణు వుత్సాహంగా.

మనసులో నవ్వుకుంది జ్యోతి ... 'పద శిష్యురాలా ! మా వాడు యిద్దరికీ ఫోటో తీస్తాట్ట... నా ప్రాణాలు తీస్తున్నాడు...' అంది సుశీలతో...

'ఇలాగే యీ బట్టలతోనే!...ఆజాట్లూ ఆ బట్టలూ!!...అక్కా ! యింకెందుకు ఆ పొయి దగ్గర కూచో గొట్టం పెట్టి పొయ్యూదుతూ!...చక్కగా వస్తావ్!'

'అబ్బబ్బ!... వీడు చిన్నప్పుడే మంచి వాడుగా వుండేవాడమ్మా ! నేనేం చెబితే అది బుద్ధిగా వినేవాడు... ఇప్పుడు వీడు చెప్పింది చెయ్యలేక చస్తున్నాను!...' అని నవ్వుతూనే కసురుకుంది జ్యోతి...'రామ్మరా ...ముస్తాబు కాందే మా వాడు ఫోటో తియ్యడంట...' అంటూ సుశీలను కూడా

పిల్చింది ... ముందు సుశీలకు జడవేసి, మంచి చీర కట్టుకోడానికి యిచ్చి, తనూ ఓ పట్టు చీర కట్టుకుని మేడ మీదకు వచ్చింది.

ఫోటో తియ్యడానికి అనువైన స్థలం కోసం వెతుకుతున్నాడు వేణు.

'అక్కా!...యిక్కడ నిలుచోండి . కొంచెం ముందుకు...అహ...మరీ ముందుకు కాదు ...ఒక్కడుగు వెనక్కు వెళ్ళాలి...ఆఁ సుశీ ...నువు కొంచెం యిటు జరగాలి...అక్కా ...నీ చేతులు 'కట్' అవుతున్నయి...'

'అబ్బబ్బ!. ఎంతసేపురా నీ గొడవ ?.. 'అటు జరుగూ యిటు జరుగు' అని...' అన్నది జ్యోతి విసుగ్గా...

'మరి ఎడ్జస్ట్‌మెంట్ చేసుకోవద్దా అక్కా ?...'

'అయితే నువు చూసుకో... పొయి మీద అన్నం పడేశాను... ఒక్కమాటు చూసి వస్తాను...' అంటూ గబ గబా క్రిందికి వెళ్ళిపోయింది జ్యోతి...

'సుశీ !...అలాగే నిలబడు నీకు ఫోటో తీస్తాను.'

'ఒక్కదానికీనా!!...'

'నా డైరీలో పెట్టుకుంటాను... అలా ముంగిలా కాదు...కొంచెం నవ్వాలి...స్టెడీ...' కెమేరా మెడలో తగిలించుకుని, 'అటూ యిటూ' అంటున్న వేణును చూస్తుంటే నవ్వే వస్తున్నది సుశీలకు...ఆ 'పోజ్'లో మరీ అందంగా కన్పిస్తున్న అతడ్ని తనివి దీరా చూస్తూ నిలబడ్డది సుశీల నవ్వుతున్న కళ్ళతో...

'గుడ్ !...బ్యూటిఫుల్‌గా వచ్చావు సుశీ! ...'థాంక్యూ'..., గబ గబా వచ్చి సుశీల చేతిని తన చేతిలోకి తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు వేణు.

*　　*　　*

'ఏంది నరసింహం మామా!—అంత హడావుడిగా వస్తున్నావ్ ?...' అప్పటిదాకా తిరిగి తిరిగి వచ్చి భోంచేసి, నడుం వాల్చబోతున్న వెంకట్రావు, వురుకులు పరుగులమీద ఆయాసపడుతూ వస్తున్న నరసింహంను అడిగాడు ఆదుర్దాగా లేచి కూర్చుని...

'ఏం దేంది? కొంప మునిగింది!.... ఆ ఎలక్షను ఆఫీసరుతో ఏం మంతనం చేశాడో ఆనందరావు, మనవి యాభైవోట్లు ఎగిరిపోయినయి ... అక్కడ పంచాయతీ ఆఫీసులో వార్డు లిస్టు తగిలించారు చూడు...ఆయాసపడుతూ వచ్చిన నరసింహం మంచం వాలుతూ, 'అవన్నాయి రవణమ్మా! అన్ని దాహమిప్పించు...' అన్నాడు...

'యాభై ఓట్లా !!...' గుండెలాగిపోయినయి వెంకట్రావుకు... ఆ ఎర్రటి ఎండలో కండువా భుజాన వేసుకుని ఆమైన బయలు దేరాడు... అన్ని మజ్జిగ గొంతులో పోసుకున్న నరసింహం కూడా అతడి వెనకాలే బయలుదేరాడు...హడావుడిగా వెళుతున్న వాళ్ళ వెంట, కర్రలు పుచ్చుకుని మరికొందరూ బయలుదేరారు...ఆఫీసు దగ్గరకెళ్ళి, వార్డుల వారీ ఓటర్ల జాబితాచూస్తే ఏముంది!... వెంకట్రావు వాళ్ళ వార్డులో సీరియల్ మూడువందల ఎనభైమూడు నెంబరుదాకా వుండాల్సింది, మూడువందల ముప్ఫయి మూడు వున్నది !...

'ఆఁ... యాభైవోట్లు వాళ్ళవార్డులో కలుపుతారా?...ఎంత అన్యాయం!... దీని సంగతేదో అంతుతేల్చుకోవాల్సిందే పదండి...' అంటూ మందీ మార్బలంతోసహా అంతా ఎలక్షను ఆఫీసరున్నచోటికి వెళ్ళారు...

ఆ ఎలక్షను ఆఫీసరు ఎలక్షను డ్యూటీ మీద రావడం యిదే ప్రథమం...ఇంత మంది జనం, కర్రలతోసహా వుద్రిక్తులై వచ్చేసరికి, అతడి పై ప్రాణాలు పైనే పోయినయి ... అందులోనూ ఆ వూర్లో జాగ్రత్తగా వుండమని, తోటి వుద్యోగులు మరీ మరీ హెచ్చరించి పంపారు గూడా... అందుకే అతను కంగారుపడుతూ చెప్పాడు.

'ఏం జరిగిందం...'టూ...వెంకట్రావు చెప్పిందంతా విని అతడు మాటమాట్లాడకుండా లోపలికి వెళ్ళి గవర్నమెంటు కాపీ తీసుకొచ్చి చూపించాడు...అది లాస్ట్ కాపీ కాదు!... అందులో అంతా అలికేసినట్లుగా వుంది. అందులోని సంఖ్యలు వెంకట్రావే పోల్చుకోలేక పోయాడు...


'అయితే డి. ఎల్. పి. ఒ. ఆఫీసుకు వెళ్ళి కనుక్కుందాం పదండి...' అన్నాడు వెంకట్రావు ... ఎలక్షను అఫీసరుతోసహా అంతా డి. ఎల్. పి. ఒ. ఆఫీసుకు వెళ్ళి అక్కడ ఒరిజినల్స్ రిఫర్‌చేసి అది మూడు వందల ఎనభైమూడనీ, ముప్ఫయి మూడు కాదనీ తేల్చుకు వచ్చారు. వెంటనే ఆ విధంగా మార్పు చేయించి క్రొత్త జాబితా ఆఫీసులో కట్టించి, యిల్లు చేరుకునేసరికి బాగా పొద్దుపోయింది వెంకట్రావుకు...

'అయ్యో! అన్యాయంగా అనుమానించాం...' అన్నాడు వెంకట్రావు.

'ఆఁ...అదే జరిగుంటేనా రెండో మూడో తలకాయలు ఎగిరి పొయ్యుండేవి కావూ?...' అన్నాడు కిష్టయ్య.

'లేకపోతే వూరుకుంటావా?...'అన్నాడు వెంకట్రావు... 'ఇంతకూ...కిష్టయ్యబావా! ఊళ్ళో ట్రెండ్ ఎట్లావుందేంటి?... నిన్నెప్పటికప్పుడు కనుక్కుంటుండమన్నాంగా కిష్టయ్యబావా?...'

'ఏందో వెంకట్రావ్ !...ఊళ్ళో మన వాళ్ళు సరే అనుకో, అటూ యిటూకాని



[illegible]...

[illegible] ప్రయత్నం [illegible]...'

'ఎందుకని ?... [illegible] వెళ్ళి అడుగుతున్నాంగా ?'

'ఎందుకేంటి !...ఆ ఆనందరావు ఏమని ప్రచారం చేస్తున్నాడో తెలుసా ?. 'పి.హెచ్. సి. మనూరికి రాకుండా చెడగొట్టింది ఆ వెంకట్రావే...పక్కవూరివాళ్ళచేత 'ఆ వూరికి సరైన రోడ్లు లేవు. మా వూళ్ళో అయితే నాలుగు వూళ్ళకూ అందుబాటుగా వుంటుంది...ఆ ఆనందరావు యిస్తానన్నట్టు రెండెకరాల భూమి, పదివేల రూపాయల విరాళం యిస్తామని 'పిటీషను పెట్టించింది వెంకట్రావేనని, కావాలంటే నిరూపిస్తానని, సవాలుకు పిల్చి, బాగా ప్రచారం చేస్తుండె...మేం ఎంత నచ్చచెప్పినా వూరికే తలూపుతున్నారు...అంతే...

'అయినా ఫర్వాలేదులే కిష్టయ్యబావా !... హరిజనుల ఓట్లన్నీ మనకేగా ?...' అన్నాడు ధైర్యం చెబుతూ వెంకట్రావు.

ఇంతలో నరసింహం కల్పించుకుని, 'ఏ హరిజన చేరీయో... వీళ్ళు గెలిచేదీలేదు పెట్టేదీలేదు...వీళ్ళను నమ్ముకుని ప్రెసిడెంటును విరోధం చేసుకున్నాం...అన్నీ పోగొట్టుకున్నాం...' అని అంటున్నారట కొందరు...కొందరేమో 'యిచ్చిన మాటకే కట్టుబడి వుంటాం' అంటున్నారట... అలావుంది వాళ్ళపరిస్థితి,' అన్నాడు.

'వాళ్ళా జారిపోయ్యారన్నమాట!...' అన్నాడు వెంకట్రావు నీరసంగా...అతడి ఆశలూ క్రమంగా జారిపోతున్నాయి... నరసింహంవైపు తిరిగి, 'ఏదన్నా వుపాయం ఆలోచించు. మామా ?...' అన్నాడు.

'ఇక ఒక్కటే వుపాయం....డబ్బుకు దానుడు కానివాడులేడు...తలా ఓ ఐదు వొలు...ఒక్కఓటు చీరుపోతే ఒట్టు పెట్టుకుంటాను.' అని బల్లగుద్ది చెప్పాడు నరసింహం...

తలపట్టుకుని విటుర్చాడు వెంకట్రావు... 'అది కాదు మామా!... మొన్న ఆ పొలం అమ్మినడబ్బు అయిపోయింది... ఇంకెక్కడనుండీ తేగలను ?...ఇప్పుడెవరినడిగితే ఏవరిస్తారు ?...ఋణాలమీద పొలం బేరం కావాలంటే ఏం వస్తుంది ?...' అన్నాడు అప్పటికే [illegible] వెళ్ళాడు.

'సంయిష్టం...ఇంతా [illegible], [illegible] డబ్బు పెట్టి ఆవమానంపాలు కావల్సి వస్తుందేమోనని చెప్పాను...అంతగా కావాలంటే... ఆ చెరువుకింద మాగాణి తాకట్టెట్టి... నాదగ్గరుంది తీసుకో...నీ అవసరం ఒకటే, నా అవసరం ఒకటేనా ?...' అని నరసింహం అనగానే. 'నా పరువు దక్కించావు మామా!...నీ మేలు మరువలేను...' అంటూ అతడి రెండుచేతులతా పట్టుకున్నాడు వెంకట్రావ్...

మరునాడు ప్రొద్దుట ఆనందరావు గారింట్లో సమావేశమైన అతడి వర్గం వాళ్ళంతా ఎలక్షను విషయాలు మాట్లాడుకుంటున్నారు...

'నే చెప్పినంతా జరిగిందా ఆనందరావ్!... పల్లె ఓట్లన్నీ అతడు కొనేస్తడని... ముందే చెప్పానా?...' అన్నాడు రవణయ్య...

'ఆ ఓట్లు పోతే పోయినయిలే రవణయ్య బాబాయి!... మనవాళ్ళలో వచ్చి మనకేగా ?...ఇవన్నీ పడితే పైచెయి మనదే అవుతుంది...' ధైర్యంగా అన్నాడు, ఆనందరావు...

'అయ్యో ! ... నీ పిచ్చి అక్కడ మొదలెట్టినవాడు అన్నిచోట్లా ఆశపెట్టడూ ?.. అప్పుడే కొన్ని కొనేశాడని గూడా విన్నాను.'

'అయితే కొంప మునుగుతుందే!...ఇప్పుడేం చేద్దామంటావ్ బాబాయి!...' కుప్ప కూలి కూచున్నాడు ఆనందరావు...

'ఏముంది ! ... మనమూ అదే మొదలెట్టాలి...' అని సూచించాడు రవణయ్య.

'నా దగ్గర రెండు మూడొందలకంటె ఎక్కువ మిగిలినట్లు లేవే...సరే! బాబాయి! మొన్న ఆ తోట అమ్మిన కాసులది బాంకిలో వేశాను...చెక్కు యిస్తాను గానీ, గుంటూరెళ్ళి, 'డ్రా' చేసుకురా బాబాయి' అని చెక్కు వ్రాసి యిచ్చాడు ఆనందరావు.

అది తీసుకుని వెళ్ళిపోయ్యాడు రవణయ్య ... అతడటు వెళ్ళగానే రంగయ్య వచ్చాడు...

'ఏమైంది రంగయ్యన్నా నే కనుక్కోమన్న సంగతి ?'

'అడనుండేగా రావడం ?...' రంగయ్య సరాసరి వచ్చి ఓ కుర్చీలో కూర్చుని పై [illegible] కూలి [illegible] చాలా [illegible], [illegible] [illegible] [illegible] ... 'మళ్ళీ గెలిపిస్తే, [illegible] 'రోడ్లు' యిప్పిస్తాం, ఎరువులివీ యిప్పిస్తాం. కట్టకింది చెరువు మరామత్తు 'కాంట్రాక్టు' కావాలంటే మీకే యిప్పిస్తాం...' అని చెప్పాను ... వాళ్ళు మొగ్గినట్లే కనబడుతున్నారు...గానీ నమ్మదగ్గ మనుషుల్లా లేరు. ఆ వెంకట్రావూ వాళ్ళొచ్చి ఏమన్నా ముట్టచెబితే అటు తిరుగుతారేమోనని నాకు భయంగా వుంది... అందుకని ఓ వుపాయం తోచింది నాకు. వాళ్ళు మనకు సరే అన్నారు గాబట్టి, మళ్ళీ వెంకట్రావు వాళ్ళతో మాట్లాడ్డానికి వీల్లేకుండా చేశామంటే చాలు... వాళ్ళ నాలుగు కుటుంబాలకూ నలుగురు పెద్దలున్నారు ... వాళ్ళు ఎట్టా చెబితే మిగతావాళ్ళు అట్టా వింటారు...ఎలక్షను రోజుదాకా వాళ్ళమీద నిఘా వేసివుంచితే సరి...' అన్నాడు.

'అయితే ఓ పని చేద్దాం...ఆ నలుగుర్నీ బయలుదేర్నీ, మన మనిషి ఎవడన్నా కూడా వెంటబెట్టుకుని, హైదరాబాదు తీసుకెళితే సరి...'పోలింగ్ రోజు పొద్దుటికి దింపొచ్చు... ఏమంటావ్ ?'

'భేషుగ్గా వుంది ఆలోచన ... ఎవరో ఎందుకు ?...నాకే వదిలెయ్...' అన్నాడు రంగయ్య సంతోషంగా...

* * *

పోలింగ్ జరిగిపోయింది ఓట్ల లెక్కింపు కూడా పూర్తయింది...వంద ఓట్ల మెజారిటీతో ఆనందరావు గెల్చాడని ప్రకటించగానే, వెంకట్రావు యింటికి గూడా వెళ్ళకుండా 'ఆనందరావు ఓట్లు కొన్నాడని, ఓటర్లను దాచేశాడని, కనుక అతడి ఎన్నిక చెల్లదని' ఎలక్షను పిటీషను పడేసి వచ్చాడు ... దానికి వెంటనే ఆనందరావు 'కౌంటరు పిటీషను' పడెయ్యడం గూడా జరిగిపోయింది...

'హమ్మయ్య' ఒక గండం గడిచిందని సంతోషిస్తున్న జ్యోతి యిది విని, ఏడుకొండలవాడి పటం ముందు నిలబడి, 'హే! భగవాన్!...కక్షలతో పార్టీలలో, రకరకాల విబేధాలతో కొట్టుకుంటున్న వీళ్ళ మనసుల్లోని చీకటి తొలగేది ఏనాటికి భగవాన్!' అని ప్రార్థించింది.

(ఇంకా వుంది)

మద్రాసు హత్యాకేసు

ఆ యువకుని పేరు భాస్కర్ ప్రభాకర్ లాగు. అతనివయస్సు ఇరవయ్యేళ్లు. మహారాష్ట్రంలోని సాంగ్లి సమీపంలోని హరిహర్ అనే పట్నంలో జన్మించాడు. అతనిది మధ్యతరగతికి చెందిన కుటుంబం. అతని తండ్రి గ్వాలియర్ సైనికదళంలో పని చేస్తూ వుండేవాడు. క్రిందటి సంవత్సరం భాస్కర్ పూనాలో ఒక కాలేజీలో బి. యస్సీ పాసయ్యాడు. తర్వాత పెళ్లిచేసుకున్నాడు.

అతనిది చాల సాధుస్వభావం, మంచి నడవడిక గలవాడని అందరూ అనుకునేవారు పూనాలో స్వంత ఇల్లుంది. పెళ్లి అయిన తర్వాత అక్కడ వుండడం మానేశాడు. బొంబాయిలోనో లేదా దేశంమీదనో తిరుగుతుండేవాడు. కాని భార్యనిమాత్రం కూడా తీసుకువెళ్లేవాడు కాదు.

అతని అడ్రసు శీష్‌మహల్, మెరైన్ లైన్స్, బొంబాయి. అలా అని అతను చెప్పుకున్నాడు. బొంబాయిలోని ఈ ప్రాంతమంతా అయిశ్వర్యవంతులది, పెద్ద కుటుంబాల వాళ్లదీను. ప్రభాకర్ చుట్టాలు గాని, స్నేహితులు గాని బొంబాయిలోని ఈ శీష్ మహల్‌ను దర్శించినవారు ఎవరూ లేరు.

'భిడే కంట్రాక్టర్స్ ఫర్మ్'లో పని చేస్తున్నానని అతని చెప్పాడు. ఈ ఆఫీసును కూడా చూసినవాళ్లు ఎవరూలేరు.

మే 24 వ తేదీన భాస్కర్ బెంగుళూరు వెళ్తున్నట్లు భార్యకి తెలియపరిచాడు. కాని, రైల్వేస్టేషనుకి వెళ్లి బొంబాయికి పోయే ట్రయినులో ఎక్కాడు. అతను బెంగుళూరుకు వెళ్లనేలేదు. బొంబాయినుంచి మద్రాసుకు వెళ్లాడు.

జూన్ ఒకటోతారీఖున తండ్రికి ఉత్తరం రాశాడు. అందులో తాను మద్రాసులో వున్నట్లు తెలియపరిచాడు. రెండో తారీఖున భార్యకు మరో ఉత్తరం రాశాడు అందులో తన 'బాస్' కార్లో కొచ్చిన్ వగైరాలు తిరిగి ఐదోతారీఖు నాటికి రాలేనని, కొద్దిగా ఆలస్యమవుతుందని రాశాడు.

బిజినెస్‌కోసం పూనాలో తీసుకున్న అప్పు తీర్చివేస్తానని కూడా అందులో ఉదహరించాడు.

హత్యజరిగిన తర్వాత భాస్కర్ భార్యకి ఒక ఉత్తరం వచ్చింది. అది ఇంగ్లీషులో టైపుచేసివుంది. జూన్ ఎనిమిదో తారీఖుగల ఉత్తరం అది. సి. వి. రావ్ అనే అతను సంతకంచేశాడు.

భాస్కర్, అతని బాస్ ఇద్దరూ కారు ప్రమాదానికి గురి అయ్యారని, అతనికి చెందిన వస్తువులన్నీ శ్రీ ఆప్టే అనే అతను పూనాకు తీసుకువస్తాడని—ఆ వుత్తరం సారాంశం.

ఉత్తరంలో రాసినట్టుగానే శ్రీ ఆప్టే, జూన్ 16 వ తేదీన పూనాలో దిగాడు. కాని భాస్కర్‌కి సంబంధించిన గొడవ తనకేమీ తెలియదన్నాడు!

పోలీసుల పరిశోధనలో బొంబాయిలోని మెరెయిన్ లైన్సులో శీష్‌మహల్ అనే భవనం లేదనీ, భిడేకాంట్రాక్టర్స్ ఫర్మ్ అనేది కూడా లేదనీ తెలుసుకున్నారు!

మద్రాసు, బొంబాయి, పూనా పోలీసు శాఖలు దర్యాప్తు చేస్తున్నాయి.


—విను.


అవీ-ఇవీ

కుమారి పద్మిని నృత్య ప్రదర్శన

నందనం ఆర్ట్స్ ఎకాడెమీ తరఫున మద్రాసు గవర్నమెంటు హైస్కూలు ఆడిటోరియంలో కుమారి పద్మిని ఇటీవల కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించింది. కృష్ణశబ్దం, తరంగ అభినయాల్లో ప్రత్యేకమయిన కౌశలాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల మన్నన అందుకున్నది. కూచిపూడి నృత్యాన్ని ప్రకాశింప చేయడానికి మరోవెలుగు కుమారి పద్మిని. కూచిపూడి ఆర్ట్స్ ఎకాడెమీని నిర్వహిస్తున్న శ్రీ వెంపటి చినసత్యం శిష్యురాలు. పెక్కుచోట్ల ప్రదర్శనాలిచ్చి అనతికాలంలోనే అధిక సంఖ్యాకుల ఆదరాభిమానాలను సంపాదించుకున్న కుమారి పద్మినికి ఉజ్వలమయిన భవిష్యత్తు వుంది.

—సీతారాజు





స ర్వాంతర్యామి అయిన భగవంతుడు నిర్గుణుడూ, నిరాకారుడూ, ఒక్కడున్నూ.

అన్ని మతాలూ దేవుడొక్కడే అని చెప్తున్నాయి. వేదాంతులంతా భగవంతుడు అన్నిటికీ అతీతుడనే అంటున్నారు.

అయితే ఒక సందేహం.

అద్వైతమత స్థాపకులు ఆదిశంకరులు చాలా మంది దేవతలను స్తుతించారు. ఆ రీతినే మతాచార్యులందరూ పెక్కుమంది దేవతలను స్తుతించారు.

ఎన్నో దేవాలయాల ప్రతిష్ఠచేసి, విగ్రహాలను నెలకొల్పి పూజలు జరపడానికి ఏర్పాట్లు చేశారు.

భగవంతుణ్ణి ప్రత్యక్షం చేసుకున్న రామకృష్ణ పరమహంస కాళీమాయి పూజలోనే సదా నిమగ్నుడయ్యేవాడు.

ఆయన శిష్యుడు ప్రపంచ విఖ్యాతిగన్న వేదాంతి వివేకానందస్వామి మొదట శ్రీరామచంద్రమూర్తిని ఉపాస్య దేవతగా ఎన్నుకుని, తర్వాత ఆ స్థానాన్ని శాశ్వతబ్రహ్మచారి అయిన ఆంజనేయస్వామికి ఇచ్చాడు.

విజ్ఞానవేత్తలు కూడా వేర్వేరు సమయాల్లో వేర్వేరు దేవతలను ధ్యానించడం, పూజించడం కద్దు.

దేవుడు ఒక్కడే అని తెలిసి కూడా వీరందరూ ఇలా పెక్కుమంది దేవతలను ఎందుకు పూజిస్తున్నట్లు?

భగవంతుడు చరాచర వస్తువులన్నింటియందున్నూ వ్యాపించి ఉంటాడు. సర్వవ్యాపకుడు. అందువల్ల అతడు ధరించరాని—ధరించలేని రూపమేదీ ఉండదు.

ఏ దేవతను పూజించినా భగవంతుని పూజించినట్లే అవుతుంది.

మానవుల చిత్తవృత్తి అనేక విధాలు! ఒక్కొక్కరి అభిలాష ఒక్క విధంగా ఉంటుంది. ఇలువేల్పు మీదనే కొందరికి ఎక్కువ ఆదరం ఉంటుంది. ఆయాదేవతలను పూజించినంతమాత్రమున ఇతరదేవతలను నిరసించినట్లు భావించనక్కరలేదు.

ఏ దేవతను పూజించినా, పరాత్పరుడు తన్ను పూజించినట్లే భావిస్తాడు,

ఈ విషయాన్ని గ్రహించే పరమహంస, వివేకానందుడు మొదలైన మహాయోగులు వేర్వేరు దేవతలను ఉపాసించేవారు.



శ్రీకృష్ణభగవానుడు అర్జునుడికి ధర్మోపదేశం చేస్తూ భగవద్గీతలో ఇలా విషయాన్ని ఈ క్రింది విధంగా వివరించి ఉన్నాడు—

'యే యథా మాం ప్రపద్యంతే
తాం స్తథైవ భజామ్యహమ్,
మమ వర్త్మానువర్తంతే
మనుష్యాః పార్థ! సర్వశః'
[జ్ఞానయోగం—11 శ్లో.]

'ఓ అర్జునుడా! ఎవరు, నన్ను ఏవిధంగా సేవిస్తారో, నేను వారిని ఆరూపంగానే అనుగ్రహిస్తూ ఉంటాను. మనుష్యులందరూ ఏ పద్ధతిని అనుసరించినప్పటికీ వారు నా మార్గానికేవచ్చి, నన్ను చేరుతారు' అని దీని భావం.

'నన్నాశ్రయించ గోరినవారు వారి వారి అభిలాషలను అనుసరించి నామ, రూపాలను ఊహించుకొనే రీతిలోనే వారివారికి నా స్వరూపాన్ని చూపుతూ, తరింపజేస్తూ ఉంటా'నని కృష్ణభగవానుడు చెప్పినట్లు మనం గ్రహించాలి.

గమ్యస్థాన మనేది ఒక్కటే! దాన్ని చేరే మార్గాలు మాత్రం వేరువేరుగా ఉండవచ్చును. ఏదారిగుండా వెళ్ళినా గమ్యస్థానాన్ని చేరవచ్చును. ఆ విధంగానే ఉపాస్య దేవతలు వేర్వేరుగా ఉన్నా వ్యక్తులు ద్వైత అద్వైత, విశిష్టాద్వైత, శాక్తేయాది సంప్రదాయాలకు చెందివున్నా, ఆయా పద్ధతులద్వారా అధిగమింపబడే భగవంతుడు ఒక్కడే!

'సమస్తమైన కర్మలకూ నేనే కర్తను: భోక్తను కూడా నేనే! అన్యదేవతలను గురించి చేసే యజ్ఞయాగాలూ, హోములూ, వ్రతాలూ మొదలయినవన్నీ నన్నే చెందుతూ ఉంటాయి. నాకే తృప్తిని కలిగిస్తూ ఉంటాయి' అని శ్రీకృష్ణభగవానుడే వివరించి ఉన్నాడు.

దేవుళ్ళు యిందరు లేరు! ఒక్కడే! వేర్వేరు నామాలతోవుండే దేవతలంతా ఆభగవంతుని రూపాంతరాలే అని గ్రహించాలి. ●

వియత్ కాంగ్ వీరవనితలు-వనితలే!

ఈ మధ్యనే వియత్‌నామ్‌లోని ఆన్ లావ్ నది లోయ ప్రాంతంలో అమెరికన్ సోల్జర్లు కొందరు ఒక వియత్‌కాంగ్‌ని పట్టుకున్నారు. ఈ వియత్‌కాంగ్ వ్యక్తి ఒక గోతిలో దాక్కొని ఉండగా సోల్జర్లు చూసి బయటికి లాగబోయారు. వెంటనే ఆ వ్యక్తి కత్తి పోట్లని ఎదిరించవలసి వచ్చింది వారికి.

ఆ వ్యక్తి ఒక వనిత. సోల్జర్లతో కలియబడినంతసేపూ 'హోచిమిన్ చిరకాలం వర్ధిల్లాలి!' అని అరుస్తూ ఉండిందట. ఆమెను అదుపులో పెట్టటానికి వాళ్ళకి 20 నిముషాలు పట్టింది.

'ఆమె నిజంగా గట్టిది. అదుపులో పెట్టేసరికి తల ప్రాణం తోకకి వచ్చింది!' అన్నాడు లెఫ్టినెంట్ బెయిలీ ఆ సంఘటనను వర్ణిస్తూ. 'నన్ను కరిచింది. తన్ని పోయింది.'

క్రమంగా వియత్‌కాంగ్‌లో స్త్రీల సంఖ్య అధికం అవుతోంది. తుపాకులకి తోటాలు తీసుకు వెళ్ళేందుకు, బియ్యం, మందులు, సందేశాలు తీసుకు పోయేందుకు వారిని ప్రత్యేకంగా వాడుతున్నారు. అంతేకాక, ఈ వనితలు కందకాలు త్రవ్వుతారు, వస్త్రాలు కుడతారు, నర్సు పని చేస్తారు.

ఆడవారి తోడు

ఆడవారు పక్కనే ఉంటే పురుషులు మరింత ఉత్సాహంతో యుద్ధానికి వెడతారుట. రణరంగానికి వెళ్ళేవారికి అందమయిన అమ్మాయిలు పూలమాలలు వేసి పంపిస్తే వారు సంతోషంగా యుద్ధానికి వెడతారుట.

కొందరు, 'వియత్‌కాంగ్‌కి మగవారు చాలక స్త్రీలనికూడా పంపిస్తున్నా'రంటారు. వియత్‌కాంగ్‌వారు ఈ అభిప్రాయాన్ని ఖండిస్తారు. ఆడవారితోడు ఉండాలని మాత్రమే వారిని పంపుతున్నామంటారు.

అంతేకాక వీధినాటకాలవంటి వినోదాల ద్వారా రాజకీయప్రచారం చేస్తూ ఉంటారు. (ఈపద్ధతిని దక్షిణ వియత్‌నామ్ ప్రభుత్వం వారుకూడా అవలంబిస్తున్నారు.)

అయితే, యుద్ధంలో 'వి.కాం.' వనితల పరాక్రమంపురుషులపరాక్రమానికి ఏమాత్రం తీసిపోదు. ఇటీవలే ప్రచురించిన ఒక వీరుల జాబితాలో 2000 ఆడవారిపేర్లుఉన్నాయి. 'వి. కాం' ఆఫీసర్లలో విశేష ప్రశంసలని అందుకొన్న శ్రీమతి హాయిన్ థీడిన్ వయసు 31 సంవత్సరాలు. ఆమె ఒక 'డిప్యూటీ కమాండర్.' ఆమె కింద 150మంది ఉండేవారు. ఇంతదాకా ఆమె 50 యుద్ధాలలో పాల్గొన్నది. 43సార్లు ఆమె శౌర్యపరాక్రమాల ప్రశంసలు చేశారు పయి అధికారులు; 11 వీరపతకాలు బహూకరించారు.

ఎన్నో కారణాల కోసం ఆమె కొన్ని నెలల కింద వియత్‌కాంగ్‌ని వదిలి వేసింది. ఆమె భర్త కూడా ఒక కంపెనీ కమాండరే. అతను చావుని అధికారులు ఆమెకి తెలుపలేదు. ఆమె అప్పుడు మొదటిసారిగా గర్భవతి. ఎల్లకాలం అడవుల్లో దాక్కొని పోట్లాటటం ఆమెకి కష్టం అనిపించింది. ఇదంతాకాక ఒక ఆఫీసరుతో ఏదో యుద్ధం విషయమయి పేచీ వచ్చింది. వియత్‌కాంగ్‌ని వదిలివేసింది. అయినా, తను యుద్ధంచేసిన 6 సంవత్సరాలని గురించి సగర్వంగా మాట్లాడుతుంది. 'ఆ సైనికుల కమాండర్‌గా ఉండటం నా అదృష్టం. అందరూ నన్ను గౌరవించేవారు.'

నెగ్గలేదు

యుద్ధంలో పాల్గొనే ఆడవారికి ప్రేమ, వివాహం, పిల్లలు కలగటం ఆటంకాలు కాబట్టి వీటిని వాయిదా వెయ్యాలనే ప్రచారాన్ని శ్రీమతి థీడిన్ చేసిందిట కాని ఈ ప్రచారాలు నెగ్గలేదు.

సయిగాన్‌లోని బార్‌లలో పని చేసే అమ్మాయిలందరూ వియత్‌కాంగ్ గూఢచారిణులనే అనుమానం ఎందరికో ఉంది. చివరికి కూరగాయల బజారులోని స్త్రీలు కూడా వియత్‌కాంగ్ ఏజెంట్లు అయిఉండవచ్చునంటారు.

ఈ ఏడు జనవరి నుంచి కొందరు ఆడవారు తమ ప్రియులు మోటారు సయికిలు నడుపుతూ ఉంటే వెనక సీటులో కూర్చొని సోల్జర్లని కాల్చటం మొదలుపెట్టారు వీరి వల్ల అయిదుగురు అమెరికన్లుగాయపడ్డారు.

కమ్యూనిస్టు అధికార వర్గాలవారు, 'విప్లవంలో ఆడవారు పాల్గొనకపోతే అది విజయవంతం కాజాలదు,' అంటారు. కాని, ప్రపంచంలో ఎక్కడయినా ఆడవారి స్వభావం ఒకటేనేమో! వాళ్ళే 'చిరాకు కలిగించే స్త్రీగుణాల'ని కొన్నిటిని ఖండిస్తూ ఉంటారు: పేచీకోరుతనం, గయ్యాళితనం, 'గొప్ప' చూపించటం. 'నా కోసం ఈ మాత్రం చెయ్యలేవా?' అనటం...'

—యుథాటీ కాజికాన్. (ఇన్‌ఫా.)

డాక్టర్ కబుర్లు

వీపునొప్పిని అశ్రద్ధ చెయ్యకండి!

ఎంతోసేపు కాళ్ళుజాపి కూర్చుంటే కాళ్ల కండరాలకి బాధ. దీనివల్ల వీపు కండరాలకీ బాధే!

ఇది మాత్రం గుర్తుంచుకోండి: నడుం దగ్గర వళ్ళు వంగినప్పుడు మోకాళ్ళదగ్గిర కాళ్ళూవంగి వుండాలి. కొందరు కుర్చీలో ముడుముకు కూర్చుంటారు. ఇది వీపుకి మంచిది.

డెస్కుదగ్గిర చాలాసేపు కూర్చునే వారు కుర్చీ వీపు కొంచెం వెనక్కివాలి ఉండేది వాడటం మంచిది. ఈవిధంగా అలసట తగ్గుతుంది.



హెచ్. ఎల్. హెర్షన్‌సాన్

(కాపీరయిటు)

గైరుహాజరులో ఆడవారిదీ పిల్లలదీ అగ్రస్థానం!

ఉద్యోగాలలో, పాఠశాలలలో గైరుహాజర్ కావడం విషయంలో ఆడవారిదీ, పిల్లలదీ ముందంజ అన్న వాస్తవానికి కారణాలు కనిపెట్టడానికి కొంతమంది పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు.

మాంట్రియల్‌కి చెందిన డాక్టర్ బ్యాన్ కొన్ని ఆసక్తికరమైన విషయాలను తెలియజేశారు.

ఆడవారి పర్యవేక్షణలో ఉన్న ఆడవారు మగవారిపర్యవేక్షణక్రింద ఉన్నవారికంటే 30 శాతం ఎక్కువ గైరుహాజరు ఉన్నట్లు నిరూపింపబడింది.

ముప్పయి సంవత్సరాల లోపు వయస్సు కల ఆడవారిలో ఈ ఎగవేత ఎక్కువగా కనిపిస్తున్నది. కొందరికి పనిమీద ఆసక్తి ఉండదు, యితరవ్యాపకాలు ఉన్నట్లు కన్పించదు. అందువల్ల వారు సున్నితమైన, ఉద్వేగపూరితమైన భౌతిక, మానసిక ఒడిదుడుకులవల్ల ఎగవేతకు ప్రాధాన్యత నిస్తున్నారని అనిపిస్తుంది.

వారంలో మొదటిరోజు అయిన సోమవారంనాడు మిగతా రోజులకంటే 40 శాతం అధికంగా ఈ గైరుహాజరు కని పిస్తుంది.

ఉపయోగించిన పథకం

పారిశ్రామిక రంగంలో వైద్యుడుగా ఉన్న డాక్టర్ ప్రెస్టన్ డి డన్నింగ్ ఉత్తర కాలిఫోర్నియాలోని ఇ. ఐ. డూపాంట్ డి నార్మన్ కర్మాగారంలో ఉపయోగించిన విధానాన్ని గురించి చెప్పారు.

'చిన్నచిన్న, నిర్లక్ష్యం చేయదగిన అస్వస్థతల వల్ల చాలామంది పని ఎగవేయటం ఎంతో మంది యజమానులకు పెద్ద సమస్యగా తయారైంది.'

'మానసికమైన కొన్ని ఊహలవల్ల, ఆడదంటే అబల అని అనాదిగా ఉన్న నానుడివల్ల మగవారికన్నా రెట్టింపు సంఖ్యలో ఆడవారు గైరుహాజరుకి కారణం' అంటారాయన.

హాజరుకి సంబంధించినంతవరకూ అస్వస్థత సమస్యలు లక్ష్యపెట్టి తగినవిగా లేక పోతే కొంత నిర్ణీతవ్యవధిలో హాజరు మెరుగు పడని పక్షంలో వారికి పైస్థాయికి ప్రమోషన్ యివ్వకుండా, జీతం పెంచకుండా, మార్పులు చేయకుండా ఉంటే సత్ఫలితాలు సాధించ వచ్చన్నది డూపాంట్ పథకం.

అందువలన మగవారికన్నా ఆడవారిలో పని ఎగవేయటం అన్నది 1.10 శాతానికి పడిపోయిందని డాక్టర్ డన్నింగ్ అన్నారు.

విద్యార్థులలో గైరు హాజర్

ఇటీవల న్యూయార్కులో జరిగిన ఓ సమావేశంలో విద్యార్థులు ఎందుకు బడి ఎగగొడ్తారన్నది చర్చించారు.

ఒకదశలో బడిపిల్లలు సగటున పది రోజులకి ఒకరోజు గైరుహాజరు అవుతారని న్యూయార్కులోని ఓ నర్సింగ్ స్కూల్ పర్యవేక్షకురాలు కుమారి డొరోటీ టెపుల్ అన్నారు.

వారిలో అయిదుగురిలో నలుగురు అస్వస్థత కారణంగా గైరుహాజరు అవటం జరుగుతుంది, ఆ రోజుల్లో 59 శాతం మందికి జలుబు సాధారణంగా ఉంటుంది. దానినే శ్వాససంబంధమైన వ్యాధులుగా పరిగణించి సెలవుపెట్టటం జరుగుతున్నదని అంచనా వేశారు.

కడుపునొప్పి ఆదిగాగల జీర్ణాశయ సంబంధమైన వడిదుడుకులు ఎగవేత కారణాలుగా రెండవస్థానాన్ని ఆక్రమించాయి. మొత్తంలో అలాంటివి 16 శాతం అని అంచనావేశారు. విద్యార్థులు ఎంత బుద్ధిమంతులైతే హాజరు అంతమెరుగ్గా ఉంటుందని ఈ పరిశీలన తెలిపింది.

మామూలుకన్నా తక్కువ ఆర్థికస్తోమతు కలిగినవారి పిల్లలు స్కూల్లో గడపాల్సిన చాలాకాలాన్ని వృథాచేస్తారనదికూడా ఈ పరిశీలనవల్ల బయటపడింది.

—రూత్ వింటర్

(ఇన్‌ఫా)

వార్తలలో వనిత

మాలాసిన్హా పేరు ఈ వారం రాజ్యసభలో వినపడింది! ఈ ప్రఖ్యాత



సినిమాతార దగ్గర కొంతకాలం కింద 18.5 లక్షల రూపాయలు దొరి కాయి — వీటి లెక్క ఆమె ఇన్కమ్ టాక్స్‌వారికి చెప్పినట్లు లేదు. కాని, పట్టుబడిన తర్వాత ఎవరో సేఠ్ దానా ఇచ్చాడన్నదిట. ప్రభుత్వంవారు రెండవ వివరణనే స్వీకరించి ఆ ప్రకారం పన్ను వేశారుట — ఇదీ మంత్రి కె. సి. పంత్ పార్లమెంటులో చెప్పినదాని సారాంశం.

శ్రీయుతులు మోహన్‌ధారియా, ఎ. ఎం. తారిక్, చంద్రశేఖర్, భూపేష్‌గుప్తలు ప్రభుత్వంవారు ఆమెని ప్రాసిక్యూట్ చేసి ఉండాలని అన్నారు. సెక్షన్ 68, ఫయినాన్స్ ఏక్టు ప్రకారం అక్కర్లేదని మంత్రి గారు అన్నారు.

ఈ వివరణ సభ్యులని సంతృప్తి పరచలేదు. ఈ మొదటి వివరణ చేసినప్పుడు కుమారి సిన్హా 'నటిస్తున్నా?' అని శ్రీ అరోరా అడిగారుట.

—తక్కాక్

ఎంతో మంది అందమైన యువతులు పెప్సోడెంట్ టూత్ పేస్టును ఎందుకు వాడతారు?

మీ దరహాసము, పెప్సోడెంట్‌ను వాడే ఏ యువతి చిరునవ్వు చిందించుటకు భయపడనక్కరలేదు. ఆమె తియ్యగా నవ్వుతూ, హాయిగా, సంతోషముగా ఉండవచ్చును.

ఎందుకంటె, పెప్సోడెంట్ పళ్ళను తెల్లగా, మెరిసేలా ఉజ్జ్వల పరుస్తుంది. కనుక మీరు నవ్వితే మీ అందమైన నోటికి కొత్త కళ వస్తుంది—పెప్సోడెంట్ మీ నోటిలో సూక్ష్మక్రిముల వలన పెరుగకుండా అరికడుతుంది.



పెప్సోడెంట్‌లో కల్పబడిన 'ఐరియమ్ ప్లస్' అద్భుతమైన ఫలితాలను ఇస్తుంది. అది పళ్ళమీది అసహ్యమైన పాచిని తొలగించి మరల తెల్లగా మెరిసేలా చేస్తుంది!

పెప్సోడెంట్‌తో తోముకొన్న పళ్ల మెరుగు...మీ ముఖానికిస్తుంది సాటిలేని వెలుగు!

HDL 5837

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి ఒక విశిష్టమైన తయారీ

పల్లకీలో ఊరేగిన పురాణం

మహారాష్ట్ర యువకుడు గంగా స్నానం పూర్తి చేసుకుని, గట్టుమీద కూర్చుని మాతృభాషలో రాసిన భాగవతం గట్టిగా పైకి చదువుతున్నాడు. ఆ దారినే వెడుతున్న పండితుడు ఒకాయన ఇది విని కోపగించుకున్నాడు. 'ఈ పవిత్ర గ్రంథాన్ని సంస్కృత భాషలో నుంచి కేవలం ప్రాకృతంలోకి మార్చిన వాడెవ'డని అడిగాడు.

'మా గురువుగారు శ్రీ ఏక్‌నాథ్!' అన్నాడు ఆ యువకుడు. 'వారిప్పుడు పైఠాన్‌లో ఉంటున్నారు. శ్రీమద్భాగవతాన్ని మరాఠీలోకి అనువదిస్తున్నారు. ఇక్కడికి చదువుకోసం వచ్చాను — నాతోబాటు వారి గ్రంథంలోని భాగం ఒకటి తీసుకు వచ్చాను! వారి రచన అంత అందంగా ఉంది! ప్రతి దినం గంగాస్నానం అవగానే ఈ పద్యాలు చదువుకుంటాను...'

ఆ పండితుడు ఈ సంగతిని ఇతర పండితులతో చెప్పాడు. కాశీలో ఒక సంచలనం బయలుదేరింది. ఇది నాలుగు వందల సంవత్సరాల కిందటిమాట. అప్పటి కాలంలో దేవభాష అయిన సంస్కృతంలో నుంచి పవిత్ర గ్రంథాలని ప్రాకృతాలలోకి అనువాదం చెయ్యటం తప్పు అనుకునేవారు. అందుచేత, పండితులు ఏక్‌నాథ్‌ని పైఠాన్ నుంచి పిలిపించి అతనిని సంజాయిషీ చెప్పుకోమన్నారు.

ఏక్‌నాథ్ కాశీకి వచ్చి తన మరాఠీ భాగవతాన్ని వారికి చదివి వినిపించాడు. అది విన్న పండితులు ముగ్ధులయ్యారు! వారి ఆగ్రహం ప్రశంసగా మారిపోయింది. అక్కడే కాశీలోనే ఉండిపోయి తన మహత్కార్యాన్ని పూర్తి చెయ్యవలసిందిగా కోరారు.


ఏక్‌నాథ్ తన భాగవత పురాణం పూర్తి చేశాడు. అప్పుడు కాశీలో ఒక గొప్ప వింత జరిగింది పండితులందరూ పూర్తి అయిన మరాఠీ భాగవత గ్రంథాన్ని పల్లకీలో పెట్టి ఊరంతా ఊరేగించారు! కాశీ నగరం ఏక్‌నాథ్ ప్రశంసలతో మారు మోగింది.

ఏక్‌నాథుడు పైఠాన్‌లో 1470 శక వర్షంలో జన్మించాడు. 1520లో మరణించాడు. చిన్న వయస్సులోనే తలిదండ్రులని పోగొట్టుకున్నాడు. తాతగారు చక్రపాణి వద్దనే పెరిగాడు. ఏక్‌నాథ్‌కి దైవభక్తి ఎక్కువ. దేవగిరిలో జ్ఞానానందస్వామి గురించి విని అతని దగ్గరికి వెళ్ళిపోయాడు. ఆయన వద్ద కొంతకాలం శిష్యరికం చేశాడు. శిష్యుడు వెళ్ళిపోయే ముందు జ్ఞానానందస్వామి అతనితో భాగవతాన్ని మరాఠీ భాషలోకి అనువాదం చెయ్యమన్నాడు. పైఠాన్‌కి తిరిగి రాగానే ఏక్‌నాథ్ ఈ పనిలో మునిగిపోయాడు.

'స్త్రీలు, శూద్రులు సంస్కృతం నేర్చుకోరాదంటారు. వారి కోసం ఈ మహా గ్రంథాన్ని మరాఠీ భాషలోకి మార్చాను,' అన్నాడు ఏక్‌నాథ్.

మరాఠీ సాహిత్యంలో ఏక్‌నాథ్ స్థానం చాలా గొప్పది. ఇతను భాగవతం మాత్రమే కాక 'స్వాత్మసుఖ'మనే వేదాంత గ్రంథం కూడా రాశాడు. ఇంకా, చిన్న కావ్యాలు చాలా రచించాడు. కాని, అతని భాగవత పురాణమే చిరస్థాయిగా నిలిచిపోతుంది. మహారాష్ట్ర దేశంలో ప్రతిచోటా ఈ పవిత్ర గ్రంథంలోని పద్యాలు వినవచ్చు. శాంత్ తుకారామ్ ఏక్‌నాథ్‌నే తన గురువుగా స్వీకరించాడు.

—ఎస్.



గంజాయి సేవించిన దిగంబరకన్య

రోలింగ్‌స్టోన్స్‌లోని కీత్ రిచర్డ్స్ ఇంటిపై పోలీసులు దాడిచేశారు. సోఫాలో ఇద్దరు పురుషుల మధ్య కూర్చున్న దిగంబర కన్యను చూచామని చిచెస్టర్ సెషన్స్‌లో పోలీసులు చెప్పారు. భారతీయ గంజాయి రిచర్డ్స్ ఇంటినుంచి సరఫరా అవుతున్నందున ఈ దాడి జరిగింది. పోలీసులకు కనిపించిన దిగంబర కన్యపేరును ప్రకటించరాదని ప్రభుత్వ న్యాయవాదీ, ముద్దాయి తరఫు న్యాయవాదీ అంగీకరించారు—

ప్రభుత్వ న్యాయవాది జ్యారీకి ఇట్లా చెప్పారు:

'ఈ అభియోగం రిచర్డ్స్‌మీదనే గానీ మరెవరిమీదా కాదు. కాబట్టి పోలీస్ దాడి జరిగినప్పుడు విందారగించుతున్న వారి పేర్లు అనవసరం, మీకు వారెవరో మీరు తెలుసుకోనక్కరలేదు.

'మిస్ ఎక్స్'ను విందులో పోలీసులు చూచారు. చాలా సంతోషంగా ఉల్లాసంగా మత్తెక్కిన మనిషివలె కనిపించినది. భారతదేశం నుంచి దిగుమతయిన గంజాయి మత్తులో ఆమె ఉన్నట్టు కనిపించినది.

'మరి తన యింట్లో జరుగుతున్న ఈ వింతలు రిచర్డ్స్‌కు తెలియవనుకోడానికి వీలులేదు కదా!'

దాడిలో 18 మంది పోలీసులు పాల్గొన్నారు. మహిళా డిటెక్టివ్ కాన్‌స్టేబుల్ రోస్‌మేరీ స్లేడ్ ఇట్లా చెప్పారు: 'నేను చూచేప్పటికి దిగంబరంగా ఉన్నది ఆ యువతి. వంటిమీద ఏమీలేకుండా కూర్చుని ఉన్నది.

'కొంచెం సేపటి తరువాత ఆగదిలోకి మళ్ళీ వెళ్ళినప్పుడు ఆమె భుజాలమీద చిన్న ఫర్ దుప్పటి కనిపించినది.'

సార్జంట్ జాన్ చాల్లిన్ ఇట్లా చెప్పాడు: నేను ఆమెను మొదట చూచినప్పుడు భుజాలమీద లేతరంగు దుప్పటి ఉన్నది. మేడమీదికి తీసుకు వెళ్ళాను ఆమెను. పడకగది తలుపు దగ్గరికి వెళ్ళగానె దుప్పటిని నేలమీదికి జార విడిచింది. ఆమె వంటిమీద ఆచ్ఛాదనమేమీ లేదు.

'ఎవరో నవ్వినట్టు పడకగదిలో' నుంచి వినిపించింది.'

మహిళా డిటెక్టివ్ కాన్‌స్టేబుల్ ఐలిన్ ఫుల్లర్ ఇట్లా చెప్పింది. 'ఆమెవెంట మేడమీదికి వెళ్ళాను. ఆమె భుజాలమీది దుప్పటీతప్ప మరో ఆచ్ఛాదనమేమీ లేదు వంటిమీద. మెట్లవద్ద ఒక పోలీస్ నుంచొని ఉన్నాడు.


'నన్ను వాళ్ళు సోదా చేస్తారట అంటూ ఆమె దుప్పటిని జారవిడిచింది, ఆమె వంటిమీద ఆచ్ఛాదమేమీ లేదు. ఏమి జరుగుతున్నదీ తెలియనట్టు ప్రవర్తించినది.'

సోఫా దృశ్యాన్ని సార్జంట్ స్టాన్లీ కడ్‌మోర్ ఇట్లా వర్ణించాడు. 'మిస్ ఎక్స్ భుజాలమీద దుప్పటిమాత్రమే కనిపించినది ఆమె వంటిమీద దుస్తులేమీ లేవని అందరికీ తెలుస్తూనే ఉన్నది.'

రిచర్డ్స్ తరఫు న్యాయవాది పోలీసులను ఎదురుప్రశ్నలు వేశాడు. మిస్ఎక్స్ ఆరాత్రి ఉపయోగించినదని పోలీసులు చెప్పిన సరంజామాను జ్యూరర్లకు చూపించాడు. ఆమె ఉపయోగించిన దుప్పటి పోలీసులు చెప్పినట్టు చిన్నదేమీ కాదు — న్యాయవాది ఇట్లా అన్నాడు. 'భారతదేశంనుంచి సరఫరా అయిన గంజాయి సేవించగా కైపెక్కిన వనితవలె మిస్ ఎక్స్ ప్రవర్తించినట్టు పోలీసులు చిత్రించారు. ఆరాత్రి మిస్ ఎక్స్ గంజాయి సేవించినమాట నిజమా?'

గంజాయి సేవించుతుండగా ఘాటైన వాసన వస్తుంది. సేవించేవారు మర్మం లేకుండా మాట్లాడుతారు. కైపులో, స్వర్గం వంటిదేదో కనిపించినంత సంభ్రమాశ్చర్యాలకు లోనవుతారని నిపుణుల అభిప్రాయమని ప్రభుత్వ న్యాయవాది చెప్పాడు. ఇంకా యిట్లా అన్నాడు: 'పోలీసులు వెళ్ళేప్పటికి గదినుంచి ఘాటైన వాసన వస్తుంది. గంజాయి కలిగించే కైపుల లక్షణాలన్నీ మిస్ ఎక్స్‌లో పోలీసులకు కనిపించినయ్. మామూలు సభ్యత, పట్టింపులనేవేమీ పాటించకుండా వ్యవహరించినది మిస్ ఎక్స్. నగ్నంగా కనిపించేట్టు భుజాలమీది దుప్పటిని జారవిడిచింది.

'గమనించవలసిన ముఖ్యమైన సంగతి మరొకటి ఉన్నది: పోలీస్‌లు వెళ్ళేప్పటికి ఇద్దరు పురుషులమధ్య నగ్నంగా మిస్ ఎక్స్ కూర్చొని ఉన్నది. పోలీస్‌లు వచ్చారని భయపడలేదు. జరుగుతున్నదంతా తనకు సంతోషం కలిగిస్తున్నట్టు ప్రవర్తించినది. ఆగదిలోనే యింకో ఆరుగురు పురుషులు కూడా ఉన్నారు.' —వి.ఎస్.అవధాని.



వానరసైన్యం



ఉత్తర దేశంమీదకు దండెత్తిన సైన్యం తిరిగి రాలేదనీ, మల్లన్న పన్నిన వలలో తాము పడిపోయేమనీ కొద్దిరోజులు పోయిన తరువాత దక్షిణదేశపు రాజుకు తెలిసింది. అప్పటికికూడా ఉత్తరదేశంనుంచి మల్లన్నమంత్రి సైన్యం తిరిగిరాలేదు కాబట్టి వెంటనే మళ్ళా దండయాత్రకు బయల్దేరేడు దక్షిణదేశపు రాజు.

ఈ లోపున మల్లన్నమంత్రి భటులచేత వందకోతులను పట్టించాడు పెద్దపెద్ద మామిడిచెట్లూ, చుట్టూ ప్రహారీగోడా ఉన్న తోటకు మీదనుకూడా యినుపతీగలతో చిక్కం అల్లించి కోతులను అందులో ప్రవేశ పెట్టాడు.

తరువాత మల్లన్నమంత్రి ప్రత్యేకంగా చిన్న మూతులుగల కుండలను తయారు చేయించాడు వాటిలో మిఠాయి ఉండలు, బెల్లం ముక్కలు మొదలైన ఆహారపదార్థాలను ఉంచి తిరిగి మూతను మూయించివేసి, వాటికి ఆకుపచ్చరంగును వేయించాడు. ఆ కుండలను కోతులు ఉన్న తోటలో గల చెట్ల కొమ్మలకు కట్టించాడు.

కోతులు చూస్తుండగానే కుండలను చెట్లకు కట్టడంవలన, తరువాత అవి కుండలను బ్రద్దలుకొట్టి అందులో ఉన్న మిఠాయి వగైరాలను తింటూ ఉండేవి. చెట్ల ఆకుల రంగులో యీ కుండలు కలిసి పోయినా కోతులు రోజూ వాటిని వెతికి పట్టుకొనేవి. ఆ కుండలను సులభంగా వెదకడం క్రమంగా కోతులకు అలవాటు అయిపోయింది.

దక్షిణదేశపు రాజు మల్లన్నమంత్రి రాజ్యానికి వచ్చేదారిలో ఒకపెద్ద మామిడితోట ఉంది. ఆ చుట్టుప్రక్కల ఎక్కడా సైన్యానికి కావలసినంత నీరూ నీడా దొరికేచోటు లేదు కాబట్టి ఆ మార్గంలో ప్రయాణం చేసే ప్రతిసైన్యమూ అక్కడ ఒక రోజు ఆగక తప్పదు.

చిన్న మూతులుగల వెయ్యికుండలను మల్లన్నమంత్రి ప్రత్యేక్యంగా తయారు చేయించాడు. దురదగొండాకును మెత్తగా గుండ కొట్టించి ఆ కుండల్లో పోసి మూతులను మూయించి వేశాడు. ఆ కుండలకు కూడా మామిడిఆకు రంగువంటి ఆకుపచ్చరంగును పూయించి శత్రు సైన్యం వచ్చే దారిలో ఉన్న మామిడి చెట్లకు కట్టించాడు.

దక్షణదేశపు రాజు సైన్యం మల్లన్న మంత్రి మీదకు దండయాత్రకు బయల్దేరి ఆ మామిడతోటలో ఆగింది. మామిడిచెట్లకు కట్టిన కుండలు ఆకుపచ్చరంగులో ఉండడం వల్లను వాటిని యెత్తుగా ఉన్న కొమ్మలకు కట్టడం వల్లను అది దిగువను ఉన్న సైన్యానికి కన్పించలేదు. ప్రయాణం చేసి అలసి పోవడంవలన శత్రుసైన్యం ఆ తోటలో నిద్రపోయింది.

కుండలను పగులగొట్టడానికి అలవాటుపడిన కోతులను బోనుల్లో ఉంచి, మల్లన్నమంత్రి సైనికులు మామిడి తోటవద్దకు తీసికొనివచ్చి వదలి వేశారు. ఆ కోతులు అలవాటు ప్రకారం చకచకా మామిడిచెట్లను యెక్కి దురదగొండాకు గుండపోసి ఉంచిన కుండలను పగులగొట్టి వేశాయి.

ఆ గుండ మీదపడగానే శత్రు సైనికులకు శరీరమంతటా దురదా, మంటా బయల్దేరాయి. ఇది ఆకస్మికంగా జరగడంవలన శత్రుసైనికుల్లో కలకలం కూడా బయల్దేరింది. ఇదే సమయానికి పొంచి ఉన్న మల్లన్న మంత్రి సైనికులు ఆ అదావుడిలో శత్రుసైన్యం మీదపడి దాన్ని పూర్తిగా ఓడించి వేశారు.

మెదడుకి మేత




డాక్టర్ మహీధర నళినీమోహన్



(క) వస్తువుల మార్పిడి:

మా పక్క వాటాలోకి ఒక ప్రొఫెసరు గారు ఈ రోజునే దిగేరు. సాయంకాలం వారిని పలుకరించి వద్దామని వెళ్ళేను. చూద్దును కదా బల్లమీద ఏమిటేమిటో గీతలు గీసి. గ్లాసులు, కప్పులు, సాసర్లు వగైరా వస్తువులతో ఒక్కడూ కూర్చుని ఆ ప్రొఫెసరు ఏదో ఆడుకుంటున్నారు! ఏదో దీర్ఘాలోచనలో మునిగి ఆ వస్తువు



లను అటూ ఇటూ కదుపుతున్నారు. ఆయన అదే ధ్యాసలో ఉండి నన్ను గమనించలేదు. నేను వాడిదగ్గర దగ్గేను. అఖరికి ఆయన తల పైకెత్తి చూశారు. నేనెవరో తెలియజెప్పుకున్నాను. పరస్పరాభివందనలు అయాయి.

ఆయన ఆడుతున్న ఆట ఏమిటని అడిగేను సంశయిస్తూనే.

'ఇది ఆటకాదు. సామాను సర్దుకుంటున్నాను' అన్నాడాయన.

నాకు మరింత ఆశ్చర్యం కలిగింది. ఆయన అసలు సంగతి వివరించాడు.

వాళ్ళది ఆరు గదుల వాటా. ఆయనకి బోలెడంత సామాను ఉందిట. చిన్నచిన్నవి తీసేస్తే పెద్దపెద్ద సామానులు ఐదు ఉన్నాయట. పందిరిపట్టె మంచం, డైనింగు టేబులు, బీరువా, సోఫా, రెఫ్రిజిరేటరూనూ. గదులు మరీ పెద్దవి కాకపోవడం చేత ఒక్కొక్క గదిలో వాటిలో ఒక్కొక్కటి మాత్రమే ఉంచడానికి సాధ్యం. ఏక సమయంలో ఒక్క గదిలో రెండు పెద్ద సామానులు పట్టవు, సామాను మోసుకు వచ్చిన కూలీలు పొరబాటున మంచం ఉంచవలసిన గదిలో టేబులు, టేబులు ఉంచవలసిన గదిలో మంచమూ ఉంచి చక్కా పోయారట. ఇప్పుడు ఆ రెండింటినీ యథాస్థానాలలోకి మార్చడానికి ఆయన ప్రయత్నంట. ఆ వస్తువులు చాలా బరువు కనుక వాటికి బదులుగా కప్పు, సీసా, సాసరు, వాచీ, గ్లాసు ఉంచి, బల్లమీద సుద్దముక్కతో ఇంటి ప్లానుగీసి, ఎల్లా మార్పులు చేస్తే అనుకున్నట్లు మంచము, టేబులు అమరుతాయో అని ప్రయత్నిస్తున్నాడట. అదే ఇందాకటి నుంచీ ఆయన చేస్తున్నపని!

ఇక్కడి బొమ్మలో సీసా మంచానికి గుర్తు. కప్పు టేబులుకి గుర్తు. ఖాళీగా మిగిలిపోయిన గదిలో ఒక్కొక్కసారి ఒక్కొక్క వస్తువునే మారుస్తూ కప్పు, సీసాల స్థానాలను సాధ్యమైనన్ని తక్కువ 'ఎత్తులలో' తారుమారు చేయగలరేమో ప్రయత్నించండి, లేకపోతే పాపం ఆ ప్రొఫెసరుగారికి ఈ రాత్రి నిద్రపట్టదు.

* * *

(చ) తెగిన గొలుసు:

ఐదేసి కొక్కీలున్న ఆరు బంగారు గొలుసు ముక్కలు పెట్టెలోనుంచి బయటికి తీశాడు ఒక గృహస్థు. వాటిని అతుకులు పెట్టి, ఒకే గొలుసుగా చేయించాలని కంసాలి దగ్గరకు తీసుకువెళ్ళేడు. కంసాలి ఆ ముక్కలను చూసి, దానికి అయే మజూరీ తెలియజెప్పేడు. 'కొక్కీ విడదీయడానికి 15 పైసలు, అతకడానికి 35



పైసలు తీసుకుంటాం. మొత్తం ఆరు కొక్కీలు విడదీసి మళ్ళీ అతకడానికి మొత్తం మూడురూపాయలు అవుతుంది.'

మూడురూపాయలకన్న తక్కువ మజూరీ పడే పద్ధతి ఏదైనా ఉందా అని ఆలోచించాడు ఆ గృహస్థు. మీకేదైనా ఉపాయం తట్టితే చెప్పండి పాపం.

* * *

(ట) కుచేల సంతానం:

ఎలిమెంటరీ స్కూలు మేష్టరుగా పనిచేస్తున్న కుటుంబరావుకి ఏణ్ణర్థం తేడాలతో వరసగా 15 మంది పిల్లలు పుట్టుకు



వచ్చారు. అందరికన్న చిన్నవాడైన బుజ్జికన్న తాను ఎనిమిదిరెట్లుదాన్ని అంటోంది మొట్టమొదటిపిల్ల విశాలాక్షి. ఇంతకీ ఆమె వయస్సు ఎంత?

(జవాబులు 64 వ పేజీలో)



ఇందిర ఎదురయ్యేసరికి ప్రసాద్ మనస్సు కలుక్కుమంది. అంత ఎదురుగా ఇంత దగ్గరలో ఇందిరను చూసి చాన్నాళ్ళయింది. గులాబీ రంగు చీర అకునప్పుని కాటే పసిడి రంగుతో మెరిసే ముఖ బింబం—ఆకుల మధ్య నవ్వే గులాబీలా ఉంటుంది ఇందిర.

ముఖంలో నవ్వు తెచ్చుకుంటూ 'కులాసా స్టడీస్ ఎలా సాగుతున్నై.' అన్నాడు.

'కులాసానే గాని ఈ మధ్య బొత్తిగా కన్పించటం మానేశావే' అంది ఇందిర.

'కొంచెం పనుండి ఊరెళ్ళి రావాల్సి వచ్చింది—నాన్నగారు ఇంటి దగ్గర కులాసానే గదా, రేపు సాయంత్రం ఇంటికి వస్తాను'—అంటూనే 'మీ స్నేహితురాళ్ళు ఎదురు చూస్తున్నారు—వెళ్తున్నాను రేపు సాయంత్రం మంచి వార్తొకటి విన్పిస్తాను.' అస్పష్టంగా అంటూ ప్రసాద్ ముందుకు వెళ్ళిపోయాడు.

ఇందిర మనస్సు భారమై చేతనత్వం తప్పినట్లుయింది. ప్రసాద్ తననుంచి చాలా దూరం పోయేవరకు కనుమరుగయేవరకు అలాగే చూస్తూ నిలబడింది.

స్నేహితురాళ్ళిద్దరూ ఇందిరకు చెరొక ప్రక్క చేరారు. శ్యామల అంది 'ఎవరే అతను బాగున్నాడు ఫ్రెండా. బంధువా లేక.' కళ్ళు త్రిప్పుతూ.

ఇందిర మాట్లాడలేదు. అది అలుసుగా తీసుకొని నళిని చేతులు త్రిప్పుతూ 'పూర్వాశ్రమంలో ప్రేమికుడు. అయినా మనకెందు కివన్నీ' అని శ్యామలను గద్దించినట్లు మాట్లాడి 'అవునా ఇందిరా' అంది.

ఇందిర తేరుకొని అలుసిస్తే వలుచనై పోతావని గ్రహించి 'అలవాట్లున్నై కనుక మీకు ఒక యువతీ యువకుల జంట మాట్లాడుకుంటే అవే అర్థాలు తీస్తుంటారు. మీలాగా నా కెవరూ అటువంటి వాళ్ళు లేరు. అయిన, మా బంధువు అబ్బాయి' అంది ఈసడింపుగా గట్టిగా.

'ఐ సీ' అంది నళిని చిన్ని కళ్లను పెద్దవి చేస్తూ.

ఇందిర మరింత కోపంగా 'ఏమిటి ఐ సీ ఏ తలకాయ. పెళ్లయిన పిల్లల తండ్రి కూడా అతను.' అపద్ధర్మంగా అబద్ధం ఆడేసింది.

వాళ్ళేమీ మాట్లాడలేదు. ఇందిర తనన్న మాటకు కలవరపడింది. ఆ మాటలు ఎంతో తీవ్రంగా ఉన్నవి. నోరు జారి అబద్ధమాడింది కాని ప్రసాదుకు తన ముందే పెళ్ళయితే విల విల్లాడిపోనా—అని బాధపడింది.

* * *

ప్రసాద్ బి. కాం. ఫైనలియరు చది

ఇప్పుడు అదే కాలేజీలో ఇందిర పి.యు.సి.లో చేరింది.

ఒకనాటి సాయంత్రం కాలేజీ వదలిన తర్వాత టెన్నిస్ గ్రౌండునుంచి స్నేహితుడు రామంతో కలిసి వస్తుంటే తొలిసారిగా ప్రసాద్ ఇందిరను చూడటం జరిగింది. సాయం సంధ్యా కాంతులు ఆమె చెక్కిలిపై పడి సిగ్గుతో జారిపోతుంటే అరవిచ్చిన కుసుమంలా అందంగా లావణ్యంగా ఉన్న ఇందిర రిక్రియేషన్ హాలు నుంచి వస్తున్న తోటి స్నేహితురాళ్ళకోసం సిమెంటుగట్టుపై నిలబడి తన నీడను చూస్తూ ఒక్కసారి తన చుట్టూ తను తిరిగింది. పొడగాటి వాల్జడ వెనుక నుంచి వచ్చి వక్షోజాలను చుట్టి ముందుకు వచ్చి పడింది.

అదే సమయంలో ప్రసాద్ దూరం నుంచి చూడటం జరిగింది. అతని కన్నులు అందంగా అమాయకంగా తన నీడను తనే చూచుకుంటున్న ఇందిరను చూసి పారవశ్యం చెందినవి. ఆమె నలాగే చూస్తూ నిలబడ్డ చోటుకు నడచి రాసాగాడు. రామం కళ్ళు చిట్లించి ప్రసాద్ ముఖం వంక చూస్తూ 'వాళ్ళ పియుసి వాళ్ళ గురూ' అన్నాడు.

ప్రసాద్ కొద్దిసేపు మౌనంగా ఉండి 'ఆ అమ్మాయి కూడానా అన్నాడు వ్రేలితో చూపిస్తూ.'

రామం విపులంగా చెప్పాడు.'ఆ అమ్మాయి ఇందిర నామధేయురాలని, ఈ ఊళ్ళో ప్రఖ్యాతి వహించిన ప్లీడరు రాజారావుగారి కుమార్తె అని. పియుసిలో ఈ ఏడే చేరిందని.

ప్రసాద్‌కు ఒక్కసారిగా గతం గుర్తుకు వచ్చి మహా ఆనందం కలిగింది. ఇందిర తనకు బంధువు. తను స్కూలుఫైనలు చదివేటప్పుడు తన పెదతండ్రి కూతురు పెండ్లికి వెళ్ళినప్పుడు ఆ అమ్మాయిని చూడటం జరిగింది. వచ్చిన బంధువులందరి కంటె ప్లీడరు—డబ్బు హోదా ఉన్నవాడు అని రాజారావుగారికి ఎక్కడలేని గౌరవం చూపించారు. అప్పుడే ఇందిర పరిచయం. స్కూల్లో చదువుతుంది. చాలా తెలివి గలమ్మాయినీ చాలా అందంగా ముచ్చటగా ఉందనీ పెళ్ళి కొచ్చిన ఆడాళ్ళంతా చెవులు కొరుక్కున్నారు.

ఈ విషయం రామానికి చెప్పాలంటే మనస్కరించలేదు ప్రసాద్‌కు. ఇందిర వంక చూస్తూ రామంతో వెళ్ళిపోయాడు. క్షణ కాలం ఇందిర కూడా మనస్సులో ప్రశ్న వేసుకొని ప్రసాద్ వంక చూసింది. నాలుగు కళ్ళూ కలుసుకున్నవి కొద్ది క్షణాలు.

కొన్ని రోజులకు ఇరువురూ 'లైబరేటరీ'లో కలుసుకోవటం జరిగింది. ప్రసాద్ నవ్వుతూ 'మీరు నాకు జ్ఞాపకం ఉన్నారు. మీ పేరు ఇందిర కదూ మా పెద్దనాన్న గారింట్లో పెళ్ళికి మీరూ వచ్చారు అనాడు. కొద్దిసేపు మనం తోటలో పిల్లలతో కలసి తిరిగాం! జ్ఞాపకం ఉందా' అన్నాడు.

ఇందిర సిగ్గుతో మందహాస వదనంతో చూపులు త్రిప్పుకొని 'అవును జ్ఞాపకం వస్తుంది. ఒకసారి మీరు మీ స్నేహితుడు టెన్నిస్ రాకెట్ పట్టుకొని వెళ్తుంటే చూశాను. ఎక్కడ చూశానా అని మనస్సునంతా మథించి గుర్తుకు తెచ్చుకున్నాను' అంది.

ప్రసాదుకు సంతోషాంతరంగంతో ఇంకా ఏం మాట్లాడాలో తెలియలేదు. సిగ్గుతో ఆమె పెదాలు అదరటం క్షణాని కొకసారి తన కన్నుల్లోకి చూడటం తల వాల్చుకోటం చూచి ప్రసాద్‌కు ముచ్చట వేసింది.

స్నేహితురాండ్రంతా గదిలో జొరబడటం చూచిన ఇందిర 'రేపు సాయంత్రం మా ఇంటికి రండి నాన్నగారికి పరిచయం చేస్తాను. ప్రసాద్ టాకీస్ వెనుక వైపు చూస్తే కొత్తడాబా కన్పిస్తుంది. ఎవరి నడిగినా మా నాన్నగారి పేరు చెప్తారు,' అంది. నవ్వుతూ తలూపాడు. 'వస్తారు కదూ' అంటూ వెళ్ళిపోయింది.

వారిద్దరి పరిచయం అలా మొదలయింది. ఇందిర ప్రసాద్‌ను తండ్రికి పరిచయం చేసింది. చెల్లెండ్రనూ తమ్ముళ్ళనూ చూపించింది గర్వంగా.

ప్రాయంలో ఉన్నవారి మనస్సులు చేరువయితే ఒకరి నొకరు ఏ రోజు చూడలేక పోయినా మనస్సులో తీవ్ర అసంతృప్తికి లోనవుతారు. వారిద్దరూ ఎవరి మనస్సులోని ప్రేమభావాన్ని వారిలోనే ఉంచుకోవటం జరిగింది.

ఒకనాటి సాయంకాలం ఇందిర వేల చూపులు చూస్తూ 'ఒక మాట చెప్తాను. మీరు సరిగా అర్థం చేసుకుంటానంటే' అంది.

ప్రసాద్ సాధారణంగా 'చెప్పండి' అన్నాడు.

'మీరు నన్ను కాలేజీలో ఎక్కువగా పలుకరిస్తుంటే మా స్నేహితురాండ్రంతా ఏవేవో ప్రశ్నలు గుచ్చి గుచ్చి అడుగుతూంటారు. సమాధానం చెప్పలేక నాకు మహా— సిగ్గేస్తుంది. అందుకని' ... సందేహం సంకోచం మిళితంచేసి అంది ప్రసాద్ వంక చూస్తూ.

ప్రసాద్ పెదాలమాటున నవ్వు నుంచి 'కావలసిన వాళ్ళం కాబట్టి ఏమైనా మాట్లాడుకోవచ్చు. అందులో తప్పేమిటి? అయినా వాళ్ళు ఏమి స్నేహం అడుగుతున్నారు' కొంటెగా ఆమె మనస్సులోని భావాలను చెప్పించాలని అన్నాడు.

'ఏదో లెండి పోనీయండి. చదువెలా సాగుతుందో చెప్పండి' అంది మాట మారుస్తూ చేతి వ్రేలినున్న ఉంగరాన్ని త్రిప్పుతూ.

'మనిద్దరికీ ఏదో అనుబంధం ఉందని వాళ్ళ అభిప్రాయం. మనలో ఎటువంటి ప్రేమానుబంధం ఉందో వాళ్ళు పసికట్టారు' అన్నాడు ఇందిర కళ్ళలోకి చూస్తూ.

ఇందిరకు సిగ్గుతో ఒళ్ళంతా పులకించి పోయింది. వెన్నెల సోకిన కలువలా చిరుగాలికి ఊగిన పూవులా వసంతవాయువు రాకవిని చిగురించిన తీవెలా నవ్వు ముఖంలో ప్రసన్నత నింపుకుని ప్రసాద్ వంక సూటిగా చూసింది.

క్షణ కాలం పరవశంతో పరస్పరం ముఖావలోకనంలో మునిగిపోయా రిద్దరూ.

పరీక్షలనంతరం ఇంటికి వెళ్ళబోతూ 'మా ఇంటికి వెళ్తున్నాను. శలవులయేలోగా ఇంటివద్దనుంచి నీకో మంచి శుభవార్త పంపిస్తాను' అన్నాడు ప్రసాద్.

'ఏమిటా శుభ వార్త' కుతూహలంగా అడిగింది ఇందిర.

'ఇప్పుడే చెప్తే అందులో రసపట్టుండదు. ఎదురు చూడు ఆ క్షణం కోసం. తర్వాత తెలుస్తుంది. అందుకోసం ఇప్పటి నుంచే సిద్ధపడు.' అన్నాడు ఊరేంపుగా.

అంతలో రాజారావు రావటంతో ఇందిర ఆతృత త్రుంచివేయబడింది. రాజారావుకు చెప్పి ఇంటికి వెళ్ళిపోయాడు ప్రసాద్.

ప్రసాద్ స్వగ్రామం వెళ్ళి తల్లిదండ్రు

అని తన అభిప్రాయం చెప్పాను. 'ఇందిర తనపై మనసున్నదని రాజారావుగారింటికి వెళ్ళి సంప్రదించమని.'

ప్రసాద్ తండ్రి ముందు ఒప్పుకోలేదు. 'మగపిల్లవాడి తండ్రి ఆడపిల్లల ఇండ్లకెళ్ళి పిల్ల నిమ్మని అడిగే రోజులు కావవి వాళ్ళంతట వాళ్ళనే రానివ్వమని' అన్నాడు.

ప్రసాద్ కోపంతో మండిపడ్డాడు అవన్నీ పాత సాంప్రదాయాలని.

తల్లి అనుమానం వెలిబుచ్చింది 'ఆడపిల్లనిచ్చేటప్పుడు కలిగినవాళ్ళకు, తెచ్చుకొనేప్పుడు సాధారణంగా గుణం కలవారింటి పిల్లను తీసుకురావాలని పెద్దలంటుంటారు. వాళ్ళు అంగీకరిస్తారని నాకు నమ్మకం కుదరటంలేదు' అంది.

'అవన్నీ స్వార్థపరులు సృష్టించిన మాటలని' త్రోసేశాడు.

పెళ్ళిసంగతి మాట్లాడటానికి వెళ్ళిన వాళ్ళు విచారవదనాలతో తిరిగొచ్చారు. రాజారావు ఖండితంగా చెప్పాడట. ఇందిరను మెడిసిన్ చదివించాలని ఉందని, చదువు పూర్తయేవరకు పెళ్ళి ప్రసక్తే లేదని...

ప్రసాద్ ఆశ భగ్నమైపోయింది. అయినా మనస్సును గట్టిపరచుకోగలిగినవాడు అతను. పొరపాటయిందనిమాత్రం అనుకొని అంతా అలు తప్పినవి అని విచారించాడు.

పరీక్షలు తెలిసినవి. ప్రసాదు ఇందిర క్లాసులు తెచ్చుకున్నారు. సర్టిఫికెట్ తీసుకోటానికి కాలేజికి వెళ్తే అల్లంత దూరాన్నించి ఇందిర ప్రసన్నవదనంతోవచ్చి కంగ్రాచ్యులేషన్సు చెప్పింది ప్రసాదుకు.

మొఖం తప్పించాలని ప్రయత్నించినా విఫలుడయ్యాడు 'క్లాసొచ్చిందికదా మెడిసిన్ కు అప్లై చేస్తారా' అన్నాడు కసిగా.

మా నాన్నగారు అదే ప్రయత్నంలో ఉన్నారు!

'అంటే మీ ఇష్టంలేదా' గంభీరంగా అడిగాడు.

'అంత పెద్దచదువుకు నేనర్హురాలను కానేమో అని భయం. నిజం చెప్పాలంటే నాకు ఇష్టంకూడా లేదు' అంది అమాయకంగా ఇందిర.

ఇందిరకు పెళ్ళిసంబంధం పంపిస్తే తిరస్కరించిన విషయం తెలియదేమో అనిపించింది ప్రసాదుకు.

'నీతో ఒక చిన్నవిషయం గురించి అడగాలి' అవకాశం ఎప్పుడు కలిగిస్తారు. ఇందిరను సమీపిస్తున్న ఆడవాళ్ళందరిలో అడగటం అతనికి ఇష్టమనిపించలేదు.

'ఇప్పుడే అడగండి' అంది ఆసక్తిగా ముఖం ఉంచి.

'తర్వాత చెప్తాను. ఇంతమంది ఆడవాళ్ళ మధ్య అడగవలసినది కాదు.' అన్నాడు సంకోచిస్తూ.

'నాకేం ఫరవాలేదు... చెప్పండి. ఇప్పుడు కాకపోతే మరొకసారెప్పుడూ ఏమాట వినను' అంది కొద్ది కోపం ప్రదర్శిస్తూ. అలా అయినా వెంటనే చెప్పేస్తాడని దుగ్ధతో.


ప్రసాద్ కు కోపం తారస్థాయి నందుకుంది. 'ఆ తండ్రి బిడ్డకాదూ' అనుకొని 'సరే అలాగే చెప్పను.' అంటూ వెళ్ళిపోయాడు కందిపోయిన ముఖంతో.

ఇందిరకు ఆలోచనలు పొగలాగా ముసురుకున్నవి. ఎంత ఆలోచించినా ప్రసాదు ధోరణి ఆమెకు అర్థం కాలేదు. తనేం చేసానని రుస రుసలాడుతూ వెళ్ళిపోయాడు. ఇంటికి రమ్మని చెప్పటం మరచేపోయింది.

భోజనాల సమయంలో తండ్రితో ప్రసాదుతో జరిగిన సంభాషణ అంతా చెప్పి నిర్వేదన నణచుకుంటూ 'ఎందుకో అలా ఉన్నాడు నాన్నా నా కర్థం కావటంలేదు' అంది ఇందిర.

అంతా విని 'ఏమీ లేదు' అన్నాడు ముక్తసరిగా.

రాజారావుకు ఇందిరను మెడిసిన్ చదివించాలని గాఢమైన పట్టుదల ఉంది. ఇందిర అందుకు సమర్థురాలని ఆతని నమ్మకం. ఇందిరకు ప్రసాదుతో పరిచయం మొట్ట మొదట విముఖత చూపించినా అతని తెలివితేటలు బుద్ధిమంతతనం తెలుసుకున్న తర్వాత ఏమీ అడ్డుపెట్టలేదు. ఇందిర తన మాట దాటిపోలేదని విశ్వాసం ఉంది అతనికి. కాని పెళ్ళి విషయం వచ్చేసరికి రాజారావుకు ఆశ్చర్యం అంతకుమించిన కోపం వచ్చాయి, ప్రసాదు ఇంత సన్నాహంతో ఇంతకుమునుపు మంచే ఉన్నాడని తెలిసి. ఆ సమయంలో



అవేదన్ ప్రత్యేకత ఏమిటి?



ఆశ్చర్యకర ఎపెప్

తలపోటు, రొంపా, ఫ్లూలనుంచి మీకు సత్వర, సురక్షిత, నిశ్చిత నివారణ యిచ్చేటందుకు.

ఎపెప్ చేర్చడం మూలంగా, అవేదన్‌కు, బాధలూ, నొప్పులూ తొలిగించడంలో ఒక విశేషశక్తి ఏమకూడు తుంది. అవేదన్‌లో కలిపిన ఎపెప్ తక్షణం పనిచేస్తుంది. సత్వరం నివారణ కలిగిస్తుంది. అంతేకాక, తలపోటు బిళ్లలన్నింటికంటె అవేదన్ను సురక్షితమైనదానిగా చేస్తుంది. చెడ్డఫలితాలు కనబడవు ఆశ్చర్యకర ఎపెప్ గల అవేదన్ అంటే, సత్వర, సురక్షిత, నిశ్చయ నివారణ.

అందుచేతనే—ఇప్పుడు చాలామంది డాక్టర్లు తలపోటు, పంటిపోటు, వీపుపోటు, కండరాల నొప్పులు, రొంపా, ఫ్లూ, స్త్రీల కష్టదినాలలో, తదితర సాధారణ నొప్పులూ బాధలకు ఎపెప్‌గల

అవేదన్®ను

వాడమంటంలో ఆశ్చర్యంలేదు.

మోతాదు: 1–2 టాబ్‌లెట్లు

• ఎన్–ఎసిటిల్–పి–ఎమినోఫినాల్



SQUIBB® సారాభాయి కెమికల్స్

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్. ఇన్కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు చిహ్నం. దీని లైసెన్సు ఉపయోగదారులు కరంచంద్ ప్రేమ్‌చంద్ ప్రయివేట్ లిమిటెడ్.

ఎదురుచూసిన క్షణం

ఇందిర ఇంటివద్ద లేదు. ఊళ్ళోనే ఉన్న బంధువు లింటికి పిల్లలతో కలసి వెళ్ళింది. భారతదేశంలో వయస్సు దగ్గర పడేసరికి యువతీ యువకులు పరిచయాలు ప్రేమలుగా పెంచుకొనటం చేస్తున్నారని అందుకని వారిలో సూక్ష్మబుద్ధి కార్యదీక్ష ఏకాగ్రతలకు భంగం కల్గి పురోభివృద్ధిని సాధించలేకపోతున్నారని తీర్మానించుకొన్నాడు. ఇందిరకు ఆ విషయం చెప్పటం కూడా మంచిదికాదని చెప్పనూలేదు.

ఇందిరకు మెడిసిన్ గుంటూరులో సీటు రావటం చేరటం కూడా జరిగింది. ప్రసాదు పై చదువు చదివే స్థోమత లేక ఉద్యోగపు వేటలో దిగి యాదృచ్ఛికంగా గుంటూరు లోనే ఉద్యోగం రావటం జరిగిపోయింది.

తరచుగా ప్రసాదు ఇందిర ఎదురుపడు తుండేవారు. విచ్చిన కమలంలాంటి మోముతో ఇందిర మాట్లాడించబోతే ప్రసాదు అతి సాధారణంగానో ముభావంగానో ఉండేవాడు. ఒక్కొసారి అతనొక పేవుమెంట్ మీద వస్తుంటే ఎదురుగా మరొక 'ఫుట్‌పాత్' పైన వస్తూ గోధూళివేళ మెరిసే శుక్ర నక్షత్రంగా ఇందిర కన్పించి నవ్వుతూ వెళ్ళి పోవటం తటస్థించేది.

ప్రసాదు మనస్సు గతం గుర్తుకు వచ్చి బాధపడేది. కాని మనస్సులో తిష్టవేసిన అనుబంధ చాయలు మాసిపోలేదు కనుకనే ఇందిర క్షేమ సమాచారాలు తెలుసుకోవటం అలవాటయింది.

రాజారావు ఇందిర చదువుకోసం ఆమె భద్రతకోసం ప్రత్యేకంగా ఒక ఇంటిని కూర్చి బంధు వొకామెను నియోగించాడు గుంటూరు లోనే. ప్రసాదుతో పరిచయం తగ్గించు కోమని ఎన్నిసార్లు హెచ్చరించినా సున్నితంగా తిరస్కరించింది తండ్రి మాటను.

* * *

ఇందిర ఇంటికి వెళ్ళిందేగాని మనసేమీ బాగుండలేదు. ప్రసాదును గురించే ఆలో చించసాగింది. అతను కన్పించినపుడెల్లా ఆమె మనస్సు తెలియని కేరింతలు వేస్తుంది. ఆనాడు తండ్రి ప్రసాదు వాళ్ళ సంబంధం తిరస్కరించటం గురించి వంట మనిషి చెప్తే తెలిసి ఏడ్చింది గదిలో కూర్చుని. కనీసం తనకు తల్లైనా ఉంటే తన మనస్సు విప్పి చెప్పుకోటం జరిగేది. గ్రహించి గల్గేది. తల్లి చనిపోయి చాలా సంవత్సరాలు అయింది. ఇప్పు డెవరితో చెప్పుకోవాలి. తను డాక్టరు అయితే ఏం ఒరుగుతుంది నాన్నకు. మెడిసిన్ చదవాలని తనకు ఆశలేదు. చివరి వరకూ తను చదవలేదేమో. పూర్వం ఉన్న ఆత్మ నిగ్రహ శక్తి దీక్ష ఈనాడు లోపించినవి. మనస్సంతా ప్రసాద్ నిండి ఉన్నాడు. అతనితో జరిగిన సంభాషణ సరళి తిరుగుతుంది మెదడులో.

ఎన్నోసార్లు ప్రసాదు కన్పించినపుడు బలవంతంగా అతని చేతిని పట్టుకొని ఈడ్చుకుపోయి దీనంగా చెప్పాలనిపించేది 'ప్రసాద్ నన్ను క్షమించు. మా నాన్న ఆశకు నేను బలైపోతున్నాను. నాకీ మెడిసిన్ డిగ్రీ వద్దు. నీ కోసం ఈ చదువు ఈ పిత్రార్జితమైన ఆస్తి హోదాలు మిథ్యా గౌరవాలు అన్నీ వదిలేసి నీతో వచ్చేస్తా. ఎక్కడికైనా వెళ్ళి పెళ్ళి చేసుకుందాం' అని.

ఒక్కొసారి మరోలా భావించేది. 'స్త్రీ పుట్టుక పుట్టిన నేను నా ప్రేమను ఎలా చెప్పాలి ప్రసాదుకు. అతనే చొరవ తీసుకో వాలి గాని. గడచిన దానివలన కినిసి అభిమానంతో చెప్పటం లేదేమో. చాలాసార్లు ఒంటరిగా కలుసుకోవటం జరిగింది కదా.

తనతో మాట్లాడేప్పుడు నిర్జీవమైన కృశించిన నవ్వు నవ్వటం నేర్చాడు. ఇందిర పిచ్చిపిచ్చిగా ఆలోచిస్తుంది. ప్రసాద్ సాన్ని హిత్యం కరువయితే బ్రతుకంతా ఏకాగ్రత లోపించి ఎడతెగని ఆలోచనలతో సాగించాలేమో ఆ రాత్రి భోజనం చేయలేదు ఇందిర. తనగదిలో పడుకొని లైటార్పి చీకటిలో కన్నీళ్ళతో గడిపింది.

మరురోజు ప్రభాతంకోసం సాయంసంధ్య కోసరం ప్రసాద్ రాకకోసరం తనువూ మనస్సు ఎదురుతెన్నులు చూడసాగింది ఇప్పటినుంచే. ప్రసాదువస్తే చెప్పెయ్యాలి. 'చదువు మానేస్తాను. మా నాన్నగారిని బ్రతిమాలో భంగపడో ఒప్పించి పెళ్ళి ఏర్పాట్లు చేయిస్తా'నని అనుకుంటూ కలత నిదురలో ఏవేవో పిచ్చికలలుకంటూ కోరికలు వేసిన బంధాలను అనురాగపు తీవెలుగా ఊహించుకుంటూ వాటన్నింటినీ తన అందమైన లావణ్యమైన తనువు చుట్టూ పెన

[illegible] నిదురలో మునిగిపోయింది.

*   *   *

సంధ్య కాంతులు అస్తాద్రిని ఎర్రగా పులుముకుంటున్నవి. సాయంత్రపు గాలులు చల్లగా వీచసాగినయి. ఇందిర వంటమనిషికి పని పురమాయించి బజారుకు పంపేసింది. తనకున్న అత్యంత అందమైన పాలవెన్నెల వంటి చీరను నిండు జాబిలివంటి తెల్లనైన జాకెట్‌ను ధరించి వెన్నెలరాణిగా మారి పోయింది. వేయి వెన్నెల కాంతులనన్నింటిని ముఖంలో నింపుకొని ఉద్విగ్నతతో కాంక్షా నయనాలతో ఎదురు చూడసాగింది.

ఎదురుచూసిన క్షణం వచ్చింది. ప్రసాద్ నవ్వుతూ వచ్చాడు. అంతక్రితమే ఆ ఇంటికి వచ్చినట్లు సాధారణంగానే వచ్చాడు ఈసారి కూడా.

అసాధారణ సౌందర్యంతో ఎదురయిన ఇందిరను చూసి ఆతని కన్నులు చెదిరినయి. ఈ జ్యోత్స్న ధవళిక ఎవరిలో కరిగి పోతుందో అని మనస్సులోనే అనుకున్నాడు ప్రసాదు.

ఇందిరకూ తనకూ దూరం ఎక్కువయింది. అయినా ప్రసాదు ఆత్మను సంతృప్తి పరచ ప్రయత్నిస్తుంటాడు. 'యువకునికి ఒక 'లేడీ ఫ్రెండు' ఉండటం సాటివారిలో గొప్పగా ఉంటుందని, తనకున్న ఒక్కగా నొక్క ఫ్రెండు ఇందిర తన పత్ని అయితే 'లేడీ ఫ్రెండు' అంటూ ఎవరూ ఉండరని తను మరొకరిని వివాహమాడితే ఇందిరతో తన స్నేహం పూర్వ ప్రభావాల్లోనే ఉంటుందని కుటిలంగా ఆలోచించేవాడు.

'ఈ రోజు మీకు అమృతం త్రాపించే మాట చెప్తాను. అది ఎప్పుడో చెప్పాల్సింది. ఊగిసలాటవలన చెప్పలేకపోయాను. ఈనాడు చెప్తాను' అంది కుర్చీ చూపిస్తూ. తానొక దాన్లో ఆసీనురాలై.

'ఏమిటో చెప్పు వింటాను' అన్నాడు కళ్లల్లో ప్రశ్న ఉంచి.

'ముందు మీ సంగతి చెప్పండి. ఏదో మంచి వార్త చెప్తానన్నారు నిన్న' అంది.

ప్రసాదుకు తను చెప్పబోయేది ఇందిరకు ఎటువంటి సంచలనం కల్గిస్తుందో అని సందేహం పట్టుకుంది. బంధుత్వం ఒక వైపు అంతకుమించిన పూర్వస్నేహం మరో వైపు ప్రసాదును ఇందిరవద్దకు త్రోసుకు వచ్చినవి.

ఒకప్పుడు ఇందిర తనూ ప్రేమించుకున్నారు. విధివశాత్తూ ఊహలు వక్రించినవి. ఇందిరకు తనపైన మక్కువ కలదనే తను అనుకున్నాడు. అవునో కాదో ఇందిర నోటి నుంచీ తెలుసుకోలేదు. ఇందిర తండ్రి మాత్రం తిరస్కరించాడు. తన మనస్సు విరిగిపోయింది. డబ్బున్న వాళ్ళమ్మాయిని మనస్ఫూర్తిగా ఎవరైనా ప్రేమించినా వాళ్ళ పెద్దవాళ్లు తమ డబ్బును చూసి ప్రేమ చూపిస్తున్నాడని అపోహ పడతారు అని అనుకున్నాడు.

తనసలు పెండ్లే చేసుకోరాదని భావించాడు. కాని కన్నతల్లి తండ్రుల వేడికోలును కాదనలేక పోయాడు.


ఎన్నోసార్లు ఇందిర కన్పించినప్పుడు మనస్సు తీవ్రస్పందనకు గురై పాత ప్రేమను చిగురింప చేసుకోవాలని గాఢంగా అనిపించేది. అభిమానం వికటంగా అడ్డునిలిచేది. ఇందిర ఈవరకెలా ఉండేదో తనతో ఇప్పుడూ అలాగే ఉంటుందని ఆతనికి మనస్సుకు తెలుసు.

'ఏమిటి ఆలోచిస్తున్నారు. గతంలో రెండు [illegible] ఇలాగే [illegible] చెప్తానని ఊరించి చివరకు చెప్పనేలేదు. 'ఆలస్యం అమృతం విషం' అని అలాగే అయింది చివరకు. ఈనాకు పుణ్యం ఉంటుంది ఇప్పుడు కూడా ఆపని చేయకండి' అంది ఇందిర మల్లెలా నవ్వుతూ.

ఆనాడు అవి శుభవార్తలే. ఈ నాడు అవుతుందోకాదో అనుకున్నాడు ప్రసాదు. 'నా పెండ్లి స్థిరపడిపోయింది. అందువుగా స్నేహశీలిగా శుభలేఖ నివ్వాలని వచ్చాను. చేతిలోనున్న హాండ్‌బాగ్ నుంచి కార్డుతీసి అందిస్తూ అన్నాడు ప్రసాదు.'

ఇందిర నవ్వుముఖంతో నున్నదల్లా స్తబ్దయైపోయింది. తను ఎదురు చూసిన క్షణానికి కాలం గరళం పులిమింది. తన మనస్సులో ఈ క్షణం వరకూ పుష్పించిన పూలమకరందం విషపు చేదుగా మారి పోయింది. కళకళలాడే ఆమె కన్నుల్లో నీటి ఊటలు స్రవించినవి. అచేతనత్వం నుంచి చైతన్య స్థితిలోకి జారి 'అభినందనలు' అంది కంఠం జీరపోగా.

ప్రసాద్ ఆమె ముఖంలోకి చూసి ఆమె



స్వార్థం చేసుకో ప్రయత్నించాడు. తను పొరపాటు చేశానని శుభలేఖ పోస్టు ద్వారా పంపినట్లయితే బాగుండేదని భావించ సాగాడు. కాని పూర్వస్నేహం వెళ్ళి ఇవ్వాలని పట్టుపట్టడంవలన రావాల్సి వచ్చింది.

'ఏకారేదో చెప్తానన్నారు చెప్పండి' అన్నాడు ఆమెను మాట్లాడించాలని. ఇందిర మంచంలో నుంచి బయటపడినట్లు' ఏముంది ప్రసాదు. చెప్పాల్సినవన్నీ విధివశాత్తూ తరుణం దాటిపోయినవే. మెడిసిన్ మంచి మార్కులతో ప్యాసవ్వాలని మానాన్న ఆశ. కనీసం ఆయనగారి కోర్కెనైనా నెరవేర్చాలని ఉంది. ఎప్పుడూ ఉత్తరాల్లో అదే వ్రాస్తుంటాడు. నాకు నమ్మకం కల్గుతుంది నేను గొప్ప డాక్టరునై దీనజనులసేవ చేయగలనని' అంది విశ్వాసంతో నిండిన స్వరంతో.

ప్రసాదుకు ఆమె మాటలు ఏవో దాస్తూ మరేవో చెప్తుందని తెలుసుకున్నాడు. కాని మళ్ళీ అడగలేక పోయాడు.

ఎదురుచూసిన క్షణం

కొద్దిసేపున్న తర్వాత 'ఆదివారం పెళ్ళి. వస్తారుకదూ. మీ నాన్నగారికి కూడా శుభలేఖ పంపిస్తున్నాను. అన్నాడు టయిము చూసుకుంటూ.'

చీకటి వికృతంగా వ్యాపించసాగింది ఇందిర మనస్సులోని బాధలాగా. 'ఇందిరా వెళ్ళొస్తాను. ఇప్పటికే చాలా చీకటి పడసాగింది' అంటూ లేచాడు.

'మంచిది. అప్పుడప్పుడు కన్పిస్తూనైనా ఉండు ప్రసాద్' అంది బాధ నణచిపెట్టుకుంటూ.


ప్రసాదు ఇందిర ముఖంలోకి చూచి అస్పష్టంగా తిరుగాడే భావసంచలనాన్ని గమనించి 'తప్పకుండా ఇందిరా. పెళ్ళిలో శ్రీమతిని పరిచయం చేస్తాను కూడా' అంటూ వెళ్ళిపోయాడు.

ఆశలను కోరికలను మనసులో నింపుకుంటూ వాటి సాఫల్యత కోసం కలలు కంటూ తీయని ఊహలతో సాగాలనుకొని మొలకెత్తబోతున్న యౌవన జీవితానికి నిరాశా నిస్పృహలే మిగిలినయి. మనస్సులో అనుకున్నవి ముఖ్యంగా ఆశించినవి అందీ అందక ఆటలాడించి చివరకు దూరమవటంతోనే జీవిత చక్రం తిరుగుతుంది కాబోలు. అంతా వక్రించిన విధి అనుకుంటూ ఇందిర పుట్టెడు దుఃఖంతో, సతమతమై పోయింది.

లేతవయసులోని ప్రేమ నవ్వి వెక్కిరించింది. ఇకనైనా మనస్సునంతా చదువుమీద కేంద్రీకరించి ఈ అగ్నిని దిగమింగుకోవాలి.

మున్నని వెక్కిరిస్తైగా కంటి నీరు జాలుగా కారిపోతుంటే టేబిల్ పైనున్న కలం తీసి ప్రసాద్ కు ప్రక్క నూతన వధువుపేరుకు సౌభాగ్యవతి ఇందిర అని కూడా చేర్చి బలంగా హృదయానికి హత్తుకొని మనస్సంతా నిండిన బాధను ఆరించలేక కుర్చీలో కూలబడి పోయింది ఆ గదిలో నిండిన చీకటిలో — ●

అల్లా ఉప్పయ్య



వారఫలం

1-9-1967 శుక్రవారం మొదలు 7-9-1967 గురువారం వరకూ.

మేషం: మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. వారం మధ్యలో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంత వరకూ లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది. మిత్రుల సహాయము లభిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

వృషభం: వ్యాపారంలో పోటీవారి పోటీ యెదుర్కొని అనుకూలతను సాధించగలరు ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

మిథునం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. వారాంతంలో స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. సాంఘిక వ్యవహారాల్లో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది.

కర్కాటకం: వృత్తి వ్యాపారాల్లో యిదివరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు వారం ఆఖరులో లాభించగలవు. ప్రయాణాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం: వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు యేర్పడి తరువాత సర్దుకుంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు.

కన్య: వ్యాపారంతో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభించగలవు. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది.

స్త్రీలకు— సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

తుల: ఆదాయం మాట యెలాగఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగావుంటాయి. ఆర్థిక వ్యవహారాలు వారం మధ్యలోబాగావుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో అనుకోని చికాకులకు గురికాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. అలంకార వస్తువులు కొంటారు.

వృశ్చికం: ఇదివరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు: కొన్ని వ్యవహారాల్లో మీరు ఎంత మంచిగా ప్రవర్తించినా, అది యితరులకు చెడుగానే కన్పిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసికోవడం తగదు. వారంమధ్యలో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాటివారితో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. విలాస వస్తువులు కొంటారు.

మకరం: కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో శ్రమ పొందవలసివస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వారం మధ్యలో ఆందోళన కలిగించే పరిస్థితి యేర్పడుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగులకి కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.


కుంభం వృత్తి వ్యాపారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు శ్రమ మీద నెరవేరుతాయి. సాటివారితో మాటపట్టింపులు తగవు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టంవస్తుంది. సాంఘిక కార్యక్రమాలు బాగ ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

మీనం: వృత్తిలో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు మీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు. ప్రయాణాలు శ్రమ మీద ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణించగలదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరుగుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు.

—మహేష్ ●





కాంటీన్‌లో ఒకమూలగా కూర్చున్నారు ఇందిరా, పద్మ. సర్వర్‌కి కాఫీలుచెప్పి ఇందిర వైపు తిరిగి 'ఇప్పుడయినా చెబుతావా ఇందిరా?' అంది పద్మ.

టేబుల్‌ని పరీక్షగా చూస్తున్నదల్లా తలెత్తి 'ఏమిటి?' అంది ఇందిర.

పద్మ ఒక్కనిముషం మాట్లాడకుండా ఊరుకుంది.

'ఏమిటి పద్మా చెప్పేది?' రెట్టించింది ఇందిర.

'నేను కొన్ని విషయాలు నిన్ను సూటిగా అడుగుదామనుకుంటున్నాను ఇందూ—అలా అడిగేపాటి చనువు నువ్వే నాకిచ్చావు. అడగవలసిన అవసరంకూడా కలిగించావు' అని క్షణం ఆగి 'రాత్రి నువ్వు చాలా ఆలస్యంగా వచ్చావు తెలుసా?' అంది.

'అవును'

'రాత్రే నిన్ను అడిగాను— ఇంత ఆలస్యం అయిందేమని. కాని నువ్వు నా ప్రశ్నకి సమాధానం చెప్పలేదు. నీ ముఖం చూసిన తరువాత ఆ ప్రశ్న మళ్లీ అడగ బుద్ధి కాలేదు నాకు.

ఇందిర మాట్లాడకుండా బల్లమీద ఉన్న నీళ్లతో గీతలుగీస్తూ కూర్చుంది. పద్మకూడా కాసేపు వాటివంక చూస్తుండి పోయింది — తరువాత ఏం మాట్లాడాలా అన్నట్టు.

ఇంతలో సర్వర్ కాఫీలు తీసుకువచ్చాడు. అతని దగ్గరనుంచి బిల్లు, తన ముందున్న కాఫీని అందుకుని—

'నువ్వు మంచిదానివి ఇందిరా. అందుకనే ఇంతగా తరిచితరిచి అడుగుతున్నాను. ఇక్కడి వాతావరణం బాగా తెలిసినదాన్ని నేను. ఇక్కడ ఒక ఆడపిల్ల చేరాక జరిగేకథ యావత్తూ ఎరుగున్నదాన్ని. కావాలంటే చెబుతాను విను—రెండు మూడుసార్లు

అతని కారులో నువ్వు వెళ్ళినప్పుడు మీరు వెళ్ళినది బ్యారేజిమీదికి కదూ!'

ఇందిర తలెత్తి ఆమెవంక ఆశ్చర్యంగా చూసి అంతలో నవ్వేసి 'ఈ ఊళ్ళో అంతకన్న వెళ్ళేందుకు మంచిస్థలం ఇంకే ముందిలే!' అంది —

'సరే. రాత్రి విహారు వెళ్ళినది మామిడి తోటలకేసి కదూ!'

ఈ సారి నిజంగా ఆశ్చర్య పోయింది ఇందిర.

'ఎలా తెలుసు ?'

'ఎలా తెలియడం ఏముంది ఇందూ— 'సాలెగూటిలోకి పోయిన పురుగు పతనం' అన్న కథకి ఇతివృత్తం ఎప్పుడూ ఒక్కటే! లేకపోతే పడడంలోనే తేడా.'

ఈ మాటలు అంటున్నప్పుడు ఆమె గొంతు వణకడం గమనించి పద్మ వంక సూటిగా చూసింది ఇందిర. ఆమె కళ్ళు నీళ్ళతో నిండి ఉండటం చూసి 'అదేమిటి పద్మా, ఏడుస్తున్నావా?' అంది ఖంగారుగా.

కర్చీపు కళ్ళకి అడ్డంపెట్టుకుంది పద్మ.

'ఛ. ఛ. ఏమిటి పద్మా, ఇంతలోనే అలా అయిపోయావు. నువ్వేదో బాధపడుతున్నావు నాకు చెప్పవూ?'

పద్మ కాసేపుదాకా మాట్లాడలేక పోయింది. కర్చీపు తీసిన తరువాత ఆమె ముఖం చూసిన ఇందిర గభాలున కుర్చీ లోంచి లేచి ఆమె పక్కన కూర్చుని 'చెప్పవూ పద్మా, ఎందుకు ఏడుస్తున్నావు? నన్ను గురించి కాదు కదూ!'

'నిన్ను గురించి, నన్నుగురించి మన లాంటి దిక్కులేని ఆడపిల్లల గురించి' అంది దిగులుగా పద్మ.

కాసేపు ఎవరూ మాట్లాడలేదు.

'నాకు జరిగిన అనుభవం నీకు జరగ కుండా ఉండాలని వేయి దేముళ్ళకి మొక్కు కున్నాను. కాని...నేను భయపడినంతా అయిందనిపిస్తోంది ఇందిరా!'

'ఇంతకీ నీకెలా తెలుసునో చెప్పలేదు నువ్వు—నా దగ్గర నీ బాధని దాస్తున్నావు.'

'చెప్పేందుకేముంది ఇందూ, నేనూ సాలె గూటిలో చిక్కుకుని సర్వస్వం పోగొట్టు కున్న పురుగునే!'

'మైగాడ్!'

'అవును. ఇదంతా ఒకసంవత్సరం క్రితం జరుగుతుంది. మొదట పరిచయం, తరు వాత కారు షికార్లు, ఆ తరువాత...' మాట్లాడలేకపోయింది.

'పద్మా ప్లీజ్, నాకు సరిగా అర్థం కాకుండా మాట్లాడుతున్నావు. నువ్వు కూడా రాంప్రసాద్‌తో తిరిగావా...ఐమీన్, కారులో నిన్ను కూడా తిప్పాడా?'

'కనుకనే మొదట ఎక్కడికి వెళ్ళేది. తరువాత ఎక్కడికి తీసుకుని వెళ్ళేది తెలుసు నాకు.'

'నీకు ఉద్యోగం వేయించింది కూడా రాంప్రసాదేనా?'

'మా మూలుగా ఇంటర్వ్యూకి రమ్మన మన్నారు. ఉన్న సర్టిఫికేట్లు తీసుకుని వచ్చాను. అప్పుడు నన్నడిగింది నా జీవిత విశేషాలు మాత్రమే. నాకు ఎవరెవరున్నదీ, నేను ఎవరిమీద ఆధారపడి ఉన్నదీను! చెప్పాను. ఉద్యోగం నాకు చాలా అవసరమని కూడా చెప్పాను.

వచ్చినవారందరిలోనూ తక్కువ అర్హత లున్నా నాకే ఈ ఉద్యోగం రావడంతో మహా నందపడిపోయాను. కేవలం నా జాలి కథని విని నాకు ఉపాధి కలిపించిన రాంప్రసాద్ దేముడిలా అగపడ్డాడు నాకు. ఆయనపట్ల నా హృదయం అంతా కృతజ్ఞతతో నిండి పోయింది.

నన్నెంతగానో ఆదరిస్తూ, ఆఫీసుపనిలో తప్పులుచేసినా ఏమీ అనకుండా వాటిని సరిదిద్దుతుండేవాడు రాంప్రసాద్. ఇటువంటి ఆఫీసులో ఉద్యోగం రావడం, అందునా అతనిలాంటి వ్యక్తి మానేజరుకావడం నా అదృష్టం అనుకుంటుండేదాన్ని.

అక్కడనుంచి మొదలయింది రాంప్రసాద్ కార్యక్రమం. కారులో ఎక్కమనేవాడు. అలా చేయకపోతే ఒక మంచిమనిషి మనసును నొప్పించినట్లవుతుందని ఆయనతోపాటు కారులో కూర్చునేదాన్ని. అలా బ్యారేజి మీదికి షికారుకి తీసుకువెళ్ళేవాడు అక్కడ ఏవేవో విషయాలు మాట్లాడేవాడు. ఆఫీ సులో మంచివాళ్ళు చేరడమనేది నిజంగా ఆఫీసరు అదృష్టం అని, కనీసం నాలాంటి ఒక్కతయినా ఉన్నందుకు తనెంతో ఆనంద పడుతున్నానని అనేవాడు.

రాంప్రసాద్ గతాన్నిగురించి హెచ్చరి కలు విన్నా పట్టించుకోలేదు— 'మనం మంచిగా ఉన్నంతకాలం ఒకరు మనసేమి చేయగలరు' అన్న తత్వం నాది.

ఒకరోజున మంచి హుషారుతో ఉన్నాడు మనిషి. బ్యారేజినుంచి కారు తిప్పిన నడుపుతూ నాతో ఏవేవో మాట్లాడుతూ తీసుపోయి కారు ఆపాడు. తీరా చూద్దును కదా ఎక్కడో ఊరి బయట తోటల్లో ఉన్నాం. భయం వేసింది.

కాని అప్పటికే పరిస్థితి చేయి దాటి పోయింది. రాంప్రసాద్ నిజస్వరూపం చూసి నీరయిపోయాను. బ్రతిమాలాను. అటువంటి దాన్ని కానని, కేవలం స్నేహితురాలిగా చూడ మన్నాను.

అరిచినా ఆదుకునే ప్రాణి లేదు చుట్టూ ప్రక్కల – చెట్లు తప్ప.

నా సర్వస్వాన్ని కోల్పోయానా రోజు!'

'స్కౌండ్రల్' అంది ఇందిర కోపంగా.

'ఇక నెన్ని తిట్టుకున్నా ప్రయోజన మేముంటుంది ఇందూ! తరువాత అతని ఛాయలకి కూడా పోవడం మానుకున్నాను. అతనికీ అవసరం తీరిపోయిందిగా—నా ఊసు పెద్దగా పట్టించుకోడు!!

'ఇంతయినా ఆ రాస్కెల్ దగ్గర ఎలా పనిచేస్తున్నావు పద్మా, కనీసం పెద్దా ఫీసుకి తెలియబరచక పోయావు వీడి ప్రవర్తన?'

పేలవంగా నవ్వేసింది పద్మ.

'పిచ్చిదానా, పైకి రాసినా అల్లరిపడేది నేనే! ఈ విషయం నలుగురి నోళ్ళలో పడితే నా భవిష్యత్తేమయిపోతుం దంటావు? పై ఆఫీసులో మాత్రం నా మాట వింటారని నమ్మకం ఏముంది ?'

'నో, నో, నువ్వు పొరపడుతున్నావు. తప్పు కుండా...అయినా ఎవరికివారు 'అల్లరి, మన కెందుకులే' అనుకోబట్టే ఈ మగాళ్ళు ఇలా పేట్రేగిపోతున్నారు' అంది కోపంగా.

'ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి పోదామను కున్నాను. కాని ఈ కాస్త ఆధారం పోయాక నా గతి ఏంకాను. ఉన్నది ఒక్క అన్నయ్య మాత్రం. అమ్మ ఉంటే ఆవిడ ఒడిలో తలపెట్టుకుని భారం తీరేదాకా ఏడ్చేసే దాన్ని. మా అన్నయ్య నాకు ఈ మాత్రం టైపు నేర్పించడంతో తన బాధ్యత ఐపోయిం దనుకుంటున్న వ్యక్తి. వదినకి నా పొడ కిట్టదు. వాళ్ళపిల్లల నోటిదగ్గరది నాకు పెడుతున్నామని చెప్పుతుండేది. ఆ బాధలు పడలేక ఎక్కడయినా చిన్న ఉద్యోగం సంపా యించుకుందామని తాపత్రయ పడ్డాను.

ఇప్పుడు అన్నయ్యకి నామీద అపేక్ష పెరిగింది. వదిన నాచేత ఒక్కపనికూడా చేయించడం మానేసింది ఆ గౌరవం నేను వాళ్ళకి నెలనెలా కొంత పంపుతున్నదానికి ప్రతిఫలం!

ఈ మాత్రం మనశ్శాంతికూడా ఉండదు. నేనిది మానేసి మళ్ళీ వాళ్ల దగ్గర చేరితే. అందుకే నా జీవితం నాశనం చేసిన వ్యక్తి దగ్గరే పని చేస్తున్నాను— అభిమానం చంపుకుని, అందుకే నీ జీవితంకూడా నాలాగా పాడు కాకూడదని నిన్ను హెచ్చరిస్తున్నాను.'

ఆమె చేతుల్ని తనచేతుల్లోకి తీసుకుంది ఇందిర 'పిచ్చిదానా. ఈ ఇందిర నీ అంత అమాయకురాలు కాదు తెలుసా!... పాపం ఇంతటి బాధని దాచుకుని తిరుగుతున్నావు?'

నాచి చూసుకుంది పద్మ.

గభాలున లేచి 'లా ఇందిరా, మాటల్లో పడి టైం చూసుకోలేదు. ఇప్పటికే మనం లేటయ్యాం' అంది ఖంగారుగా.

ఆమె భుజంమీద చేయివేసి బలవంతాన కూర్చోపెట్టింది ఇందిర. 'మరేం ఫరవాలేదు నేనున్నానుగా!'

'రాంప్రసాద్ వచ్చేవేళకూడా అవుతోంది ఇందిరా!'

'నాన్సెన్స్. వాడితల్లో జేజెమ్మ వచ్చినా నీకు అభయం ఇస్తున్నాను. వెనకటికి శ్రీకృష్ణుడు అన్నాడుటతే 'నాకేలల్లాడదు' అని...అన్నట్టు ఒకకథ చెప్పనా...పూర్వం రాక్షసులు తపస్సులుచేసి శివుడిలాంటి

పరివృతం

అమాయకపు దేముడ్ని పట్టుకుని వరాలుచ్చుకునే వాళ్ళు. తరువాత రెచ్చిపోయి అడ్డమయిన వెధవపనులన్నీ చేస్తుండేవాళ్ళు. పాపం సగటు మానవులు వాళ్లబాధలు పడలేక ఋషుల్ని వగయిరాలని విష్ణుమూర్తి దగ్గరకు రాయబారం పంపేవారు – దుష్టశిక్షణకోసం అవతారం ఎత్తమని. వారు చిద్విలాసంగా నవ్వుతూ కొంతకాలం తాత్సారం చేసేవారు.

ఈ రాక్షసుల ఆటలు సదరు విష్ణుమూర్తిగారు చిద్విలాసంగా నవ్వినంతకాలమే! చివరికి కోపంవచ్చి అవతారం ఎత్తటం వీళ్ళు గోవిందా! అదీ అవతరాల కథ... ఒక పనిచేస్తావేమిటి పద్మా, ఈ ఉద్యోగానికి రాజీనామాచేసి పారెయ్! హాయిగా ఇద్దరం కలిసి వెళ్ళిపోదాం. ఈ స్కౌండ్రల్ దగ్గర మనలాటి వాళ్ళు పనిచేయడం ఏమిటి?...నీకు ఎటువంటి కోరికలున్నాయో మచ్చుకి రెండుమూడు చెప్పు. చిటికెలో జరిగేట్టు చూస్తాను బంగళాలో మకాం, కారు మెయిన్ టెయిన్ చేయడం, ఆల్సేషియన్ తో బీచికి వెళ్లడం, చెప్పు పద్మా.'

తెల్లబోయింది పద్మ.

'ఏమిటి ఇందూ. నీకు రాత్రి ఏమీ కాలేదు కదా! పోదాం పద, నీ తరహా చూస్తుంటే నాకు...'

ఫకాలున నవ్వేసింది ఇందిర.

'నో మై డార్లింగ్! నీ కోరికలేమిటో చెప్పు చిట్టి తల్లీ అంటే అలా భయపడిపోతావేమిటి? సిల్లీ! పోనీ మాంచి కుర్రాడ్ని ఉజ్వలభవిష్యత్తున్న వాడిని చూస్తాను. పెళ్ళిచేసుకుంటావేమిటి?'

గభాలున లేచింది పద్మ. ఇందిర చేయి పుచ్చుకుని మాట్లాడనీయకుండా అవతలకు లాక్కుపోయింది. నవ్వుతూ ఆమెననుసరించింది. ఇందిర.

ఆఫీసులోకి అడుగుపెడుతూనే జగన్నాథం పెద్దగా 'ఇందిరగారూ, మీకోసం అయ్యగారు అరగంటక్రితం అడిగారు. తమరి దర్శనం ఇప్పటికయింది. పిలుస్తున్నారు. లోపలికి వెళ్లండి మరి' అన్నాడు.

అతని మాటలు పట్టించుకోకుండా ముకుందం వైపు చూసి 'ముకుందంగారు, నాతో ఏమయినా మాట్లాడాలనుకుంటున్నారా?' అనడిగింది ఇందిర.

'ఫరవాలేదులెండి ముందు మానేజరు...'

'నో, నో ముందు ముఖ్యమయిన విషయాలు, రండి— అలా కాన్ టీన్ లో కూర్చుని మాట్లాడుకుందాం.'

'పిలుస్తున్నారని చెప్పిన మాట వినబడలేదా మీకు' అన్నాడు జగన్నాథం.

'చెప్పడంతో మీ డ్యూటీ అయిపోయింది. మీ పని మీరు చూసుకోండి ... రండి ముకుందంగారూ' అంటూ బయటికి నడిచింది ఇందిర. ఇబ్బందిగా ముఖం పెట్టి అనుసరించాడు ముకుందం.

ఆఫీసంతా ఆశ్చర్యపోయింది.

'ముకుందంగారూ, ముందు మీకు థాంక్స్ చెప్పనివ్వండి నన్ను. రాత్రి అటువంటి అసహాయ స్థితిలో మీరాక నాకు చాలా ధైర్యాన్నిచ్చింది. ఎలా వచ్చారు అక్కడికి?'

'సూచనప్రాయంగా పద్మ చెప్పారు. ఎందుకయినా మంచిదని అటుకేసి వచ్చి తిరిగి వచ్చేస్తుంటే బాస్ కారు అగపడింది. లోపల ఆడమనిషి మీరేమోనని అనుమానం వచ్చింది. ఎటూ తేల్చుకోలేక కారు వెళ్లిన వైపే చూస్తుండిపోయాను. అది తోటకేసి పోవడంతో నేను అనవసరంగా భయపడుతున్నానేమోనని ఇంటికి బయలుదేరబోయాను. అంతలో పిస్టల్ పేలుడు వినబడింది. భయపడినంతగా అవుతోందని వెనక్కి తిరిగాను.

అంతలోనే మీరు అగపడ్డారు... ఏమీ



పరివృత్తం

జరగలేదు కదా!'

'జరుగుతుందని పసిగట్టడంవల్లనే ఆత్మ రక్షణార్థం పిస్టల్ తీసుకువెళ్ళాను. దౌర్జన్యం చేయబోయాడు. షూటింగులో నా నేర్పు చూపించాను. ఆట కట్టించాను. కాని చీకటి చూస్తే భయం వేసింది. దేముడిలా మీరు అగపడ్డారు. మీరు తాళం చెవుల తీసుకువెడితే ఏమన్నా అన్నాడా?'

'నేనూ ఏమీ మాట్లాడలేదు. అతనూ ఏం మాట్లాడలేదు. సైలెంట్ పిక్చరులా ఉట్టి ఏక్షన్ మాత్రమే!'

'ఎవ్వరికీ చెప్పలేదుగా మీరు.'

'హా.'

'థాంక్స్, నాకు ఒకటి అనిపిస్తోంది ముకుందంగారు, ఈ ఉద్యోగంలోకి రావడం నిజంగా నా అదృష్టం అని, మీరు, పద్మ నాకు ఇంకోరకంగా పరిచయం అయేవారా? కాని ఇద్దరు మంచి మనుషులు ఇలా రాటయిపోవడం నాకు నచ్చడం లేదండి. నేటితో ఈ పనికి రాజీనామా చేస్తున్నాను. మీరూ చేసెయండి. మీరు, పద్మా నాతో వచ్చేయండి మీ ఇద్దరిలాంటి స్నేహితులు నాకు కావాలండి.'

ముకుందం ఆమె మాటలతీరుకి ఆశ్చర్యపోయాడు.

'మీరేమీ అనుకోకపోతే ఒక్కమాట. మీ ప్రవర్తన నాకు కొంచెం వింతగా ఉందిరోజా. అసలాఫీసుకి రావడమే ఆలస్యంగా వచ్చారు. ఆఫీసరు కబురుచేసినా పట్టించుకోకుండా నాతోటి బయటికి వచ్చారు. ఇప్పుడు నన్ను ఉద్యోగం మానేయమంటున్నారు. మీరు మానేస్తానంటున్నారు... లోపలికి వెడదాం పదండి ఇందిరగారూ— మనలాంటివాళ్ళు ఆఫీసరుకి కోపం తెప్పించడం మంచిదికాదు. అసలే మీరంటే ఫైరయిపోతుంటాడు రాంప్రసాద్.

'అయిపోనీయండి ముకుందంగారు, నేను అతనితో మాట్లాడడం ఆలస్యమవడం అతని అదృష్టం! మాట్లాడిన మరుక్షణం భస్మం. చూస్తారా—పదండి.'

ఆమెవెంట లోపలికి నడిచి తన సీట్లో కూర్చునే ముందు 'తొందరపడకండి' అని మెల్లిగా అన్నాడు ముకుందం.

నవ్వి పద్మ దగ్గరకు వెళ్ళింది ఇందిర. అంతలోనే ప్యూన్ వచ్చి 'అయ్యగారు రమ్మంటున్నారు వెంటనే!' అన్నాడు.

'చూశావుగా. పిలుపుమీద పిలుపు— అంత తొందర చరమాంకానికి'.

నవ్వుతూ వెళ్ళబోతున్న ఇందిర కొంగు పుచ్చుకుని వెనక్కిలాగి 'తొందరపడనని మాటివ్వు ఇందూ, జీవితం మనం అనుకునేటంత సుఖంగా ఉండదు. మనమే సర్దుకుపోవాలి. నీ ప్రవర్తన నాకు భయంగా ఉంది రోజా' అంది పద్మ.

నవ్వేసింది ఇందిర. 'పిచ్చి పద్మా, చూస్తావుగా' అంటూ లోపలికి వెళ్ళింది.

'నేనే రావాలనుకుంటున్నాను. పిలుపూ వచ్చింది.'

తలెత్తి ఆమెవంక చూశాడు రాంప్రసాద్. తరువాత తన వెనకనున్న గడియారంకేసి చూపుతూ 'ఇప్పుడు ఎంతయింది? ఆఫీసు ఎన్నింటికి? నీ ప్రవర్తన ఏమీ బాగా లేదు' అన్నాడు కోపంగా.

'ప్రవర్తన అంటే ఆఫీసులోనా, బయటా?'

'అనవర ప్రసంగం. దీనికి నీ సమాధానం కావాలి నాకు.'

'ముందు లోపలికి వచ్చినవాళ్ళని కూర్చోమనేపాటి కర్టసీ తెలియాలి. దీనికి సమాధానం కావాలి నాకు.'

'డోన్ట్ టాక్! నీ ఈ ప్రవర్తనకి నిన్ను ఈ క్షణంలో ఉద్యోగంలోంచి తీసేయగలను తెలుసా?'

'బెదిరిస్తావా రాంప్రసాద్. ఆ ఆఫీసు పాడ్ ఇటివ్వు.'

ఆశ్చర్యంగా ఆమెవంక చూశాడు రాంప్రసాద్.

'అలా చూస్తావేం? ఆల్‌రైట్' అంటూ అతని ముందున్న ఆఫీసు లెటర్‌పేడ్ తీసుకుని గబగబ రాసి కాగితం చింపి అతని ముందు పడేసింది.

చదువుకున్నాడు రాంప్రసాద్—

'ఆడవాళ్ళపట్ల అవినీతికరంగా ప్రవర్తించే మానేజరు ఉన్న ఇక్కడ పని చేయడం నా కిష్టంలేక ఉద్యోగానికి రాజీనామా ఇస్తున్నాను.'

'తొందరపడుతున్నావు ఇందిరా—ఉద్యోగం పోయాక పడేపాట్లు తెలియవులాగుంది. ప్రతినని రికమెండేషన్లమీద ఇవ్వరు తెలుసా?'

'అనవసరం: అది నా రాజీనామా మాత్రమే. నీ ప్రవర్తనకి నీ సంజాయిషీ కావాలి నాకు''

'నీ అంతస్తు తెలిసే మాట్లాడుతున్నావా?'

మాట్లాడకుండా కాగితంమీద ఒక నంబరు రాసిచ్చి 'తెలుసుకుందువుగాని. ముందు హైదరాబాదుకి ఈ నెంబరుకి ట్రంకాల్ బుక్‌చేయి. క్విక్!'

'బసవరాజు !'

'అవును. అది బసవరాజు ఫోన్ నంబరే! అదయినా గుర్తున్నందుకు ఆనందం. ముందు బుక్‌చేయి.'

బింగారుగా లేచి ఆమెకేసి నడిచాడు రాంప్రసాద్.

'ఆల్‌రైట్, అపాటి గట్స్ లేవన్నమాట' అంటూవెళ్లి అతని కుర్చీలో కూర్చుని ఫోనెత్తి 'ట్రంక్స్ ప్లీస్—అర్జెంటు' అని నంబరుచెప్పి 'బసవరాజు. పి. పి. కాల్'అంది.

రాంప్రసాద్‌లోని కోపం అంతా దిగజారిపోయింది.

'ఇందిరా, తొందరపడుతున్నావు. ఈ కాస్త దానికి హంగామా చేయకూడదు. మనలో అభిప్రాయభేదాలుంటే మనం మనం సర్దుకోవాలి. అంతేగాని...'

'స్టాపిట్ రాంప్రసాద్. ఈ రోజుతో నీ ఆటకట్టు. కాసేపట్లో కాల్ వస్తుంది నేను అన్నయ్యతో మాట్లాడేదాకానే నీ ఉద్యోగం.

'అన్నయ్యా?'

'ఎస్. బసవరాజుగారి చెల్లెల్ని. పాపం, తెలియక నా మీదనే చేయిచేసుకోబోయావు...కావాలంటే అన్నయ్య రాసిన ఉత్తరం ఇదుగో చూడు.'

రాంప్రసాద్ నిలువునా వణికిపోయాడు. 'సారీ మాడమ్, పొరపాటయింది ... క్షమించండి. ఈసారికి నన్ను...ప్లీస్. మరెప్పుడూ ఇలా బిహేవ్ చేయను.'

'నో రాంప్రసాద్. నీ ప్రవర్తన గురించి చాలా విన్నాము. చివరికి ప్రత్యక్షంగా ఇక్కడి పరిస్థితులని చూశాను ... ముందు ఆ అద్దాలకవతల నుంచుని మన్ని చూస్తూ, నీ బింగారుచూసి హడలిపోతున్న నీ శిష్యుడు జగన్నాథాన్ని అలా చూడవద్దని చెప్పు. క్విక్, పంపించెయ్.'

'రాంప్రసాద్ గబుక్కున తలుపుతీసి

జగన్నాథంతో ఏదో చెప్పాడు. అతని ముఖంలో హటాత్తుగా కనిపించిన భయం చూసి నవ్వుకుంది ఇందిర.

'వెళ్లిపోయాడండి... నన్ను ఈ సారికి... దయ ఉంచి... నేను చేసింది చాలా తప్పండి... కాని ఈసారికి...మిమ్మల్ని...'

'లాభంలేదు రాం ప్రసాద్, అలా కనబడు తున్న పద్మ వంక చూడు. ఆ అమ్మాయి జీవితం పాడవటానికి కారణం నువ్వు కదూ!'

తలవంచుకున్నాడు రాం ప్రసాద్.

'నాకు అన్ని విషయాలు తెలుసునని నువ్వు తెసుకోవడం మంచిది. ఈ భోగం, ఈ అందమయిన ఆఫీసురూము ఇంక కొద్ది సేపు మాత్రమేనని కూడా తెలునుకోవడం మంచిది.'

అంతలో ఫోన్ రింగయింది. రాం ప్రసాద్ దాని వంక భయంగా చూశాడు.

ఫోనెత్తి 'హలో, ఎస్—ఇందిర స్పీకింగ్... బసవరాజగారు లేరా! సెక్రెటరీ ఉన్నారా—నో, బసవరాజుగారితోనే మాట్లాడాలి. కాల్ కేన్సిల్ చేయండి. థాంక్స్' అని పెట్టేసి 'అదృష్టవంతుడివి రాం ప్రసాద్, కొద్దికాలంపాటు నీ ఉద్యోగం నిలిచింది—నేను హైదరాబాదు చేరేదాకా. ఈ రోజే వెడుతున్నాను. ప్యూన్ని పిలిచి నాకు టికట్ బుక్ చేయించు.'

'అలాగేనండి' అంటూ గబగబ బయటికి నడిచాడు రాం ప్రసాద్.

ఇందిర కూడా బయటికి వచ్చింది.

అందరూ నిలబడి ఉన్నారు. పద్మ దగ్గరకు వెళ్లింది.

పరిష్కృతం

'అదేమిటి పద్మా నిలబడ్డావు—జగన్నాథం వార్త అప్పుడే చేరవేశాడన్నమాట అందరికీ. నో, నో, అటువంటి ఆచారాలంటే అసహ్యం నాకు. అయినా నేను నీకు మామూలు ఇందిరనే! ... ఈ రోజు వెళ్లిపోతున్నాను పద్మా, హైదరాబాదు. ఇక్కడ ఉన్నన్ని రోజులు వంటరితనం లేకుండా చేశావు. నీ స్నేహం మరిచిపోలేను. అయినా చూస్తావుగా నేను నిన్ను మరిచిపోయిందీ లేనిదీను... మరేమీ అనుకోకపోతే నా సామాను స్టేషనుకి తీసుకుని వస్తావూ, నాకు దారిలో కొంచెం పనులున్నాయి చూసుకుని వస్తాను.'

'అలాగేనండి'

'నో, నువ్వు నన్నలా పిలవకూడదు. ఇందిరా అనాలి.'

ఇద్దరూ నవ్వేశారు.

ముకుందం వైపు తిరిగి 'ముకుందం గారూ, మీరూ స్టేషనుకి వస్తారు కదూ'

'తప్పకుండానండి'

'వస్తా మరి.' అంటూ బయటికి నడిచింది.

'నా కారు తీసుకువెళ్లండి' అన్నాడు రాం ప్రసాద్ ఆమె వెంట నడుస్తూ.

'వద్దు, ఆ కారెక్కలేను. టాక్సీ పిలిపించండి'

గ్రంధాలయం బోర్డు చూసేసరికి హటాత్తుగా సరళ గుర్తొచ్చింది ఇందిరకి. డ్రైవర్ని పిలిచి 'నీకు వెంట్రాపుగారిల్లు తెలుసా?' అంది.

'ఆయన తెలియకపోవడమేమిటండి'

'అయితే వాళ్లింటికి దగ్గర కాస్త పనుంది, అక్కడ ఆపు.'

బయట బోర్డుచూసి, అదే ఇల్లని నిర్ధారణ చేసుకున్నాక 'డ్రైవర్, లోపలికి వెళ్లి సరళగారి కోసం వచ్చారు, ఒక్కసారి రమ్మన్నారని చెప్పు' అంది.

ముందు డ్రైవరు, వెనక మొరుగుతున్న కుక్కని అదుపులో పెడుతూ సరళ వచ్చారు కారు దగ్గరకు.

లోపలికి చూసి 'నువ్వా ఇందిరా, ఇదేమిటి అక్కడే ఉండిపోయావు లోపలికి రా' అంది సరళ.

'లేదులే సరళా, తొందరగా వెళ్లిపోతున్నాను. కలుసుకుంటానని మాట ఇవ్వడం వలన వచ్చాను.'

'వెళ్లొస్తానని చెప్పేందుకా!— అసలెందుకు వచ్చావు, ఇంత హడావుడిగా ఎందుకు వెడుతున్నావు?

'చిన్న పనిమీద వచ్చాను సరళా, ఇక్కడ బసవరాజా అండ్ బ్రదర్స్ అనే కంపెనీ...

'తెలుసును!'

'ఆ బసవరాజా మా అన్నయ్య, ఈ ఊరి మానేజరు ప్రవర్తన గురించి చాలా రిపోర్టులు వచ్చాయి. కాని అన్నయ్య లక్ష్య పెట్టలేదు. చివరికి నేను పట్టుపడితే నన్నే వాటి విషయం తేల్చుకు రమ్మనమని పంపాడు. వచ్చిన పనయింది. ఆ ఆరోపణ లన్నీ అక్షరాలా యదార్ధాలని బుజువు అయింది. రేపు అన్నయ్యతో మాట్లాడటం, సదరు మానేజరుగారికి ఉద్యోగం ఊడగొట్టడం — అదీ మన పరిశోధన ఫలితం. మరి పనయిపోయిందిగా అందుకు వెడుతున్నాను. అన్నయ్యమీదా, అమ్మమీదా బెంగగా ఉంది.'

'బసవరాజుగారు మీ అన్నయ్యన్నమాట!' అంది ఆశ్చర్యంగా సరళ.

'అవును సరళా, ఇంత పెద్ద కంపెనీ వాడి స్వయంకృషివలన తయారయినదే! మరి నే వస్తాను గుడ్‌లక్'

కారు స్టార్టయింది. చేయి ఊపుతూ అలానే నిలబడి పోయింది సరళ...

రైలు ప్లాటుఫారం మీద ఆగి ఉంది. సూటుకేసు, హోల్డాలు లోపల సర్దించి దిగింది ఇందిర.

పద్మ, ముకుందరావు పెళంగా వి



ఇద్దారు.

'మరి శలవు పద్మా. ముకుందంగారూ, మరచిపోకండి. కంటికి రెప్పల్లా కాపాడారు మీరిద్దరూ నన్ను. మీలాంటివారు ఆఫీసులో ఉండడం నిజంగా అదృష్టం. అన్నయ్యకి విషయాలు చెబితే ఎంతో ప్లీజవుతాడు.' అంది ఇందిర.

అంతలో హడావుడిగా సరళ, ఆమెకు కొంచెం వెనకగా రాంప్రసాదూ వచ్చారు. వస్తూనే ఇందిర చేతులు పుచ్చుకుని 'ఇందిరా, ఇంతమంది లేకపోతే నీ కాళ్ళు పట్టుకునేదాన్ని. నా ముఖం చూసి, మన స్నేహాన్ని గుర్తుచేసుకుని ఆయన్ని క్షమించు' అంది సరళ.

ఆశ్చర్యపోయింది ఇందిర.

'వ్వాట్—ఆయనంటే?'

'అవును. నీ కోపానికి గురయింది మా వారే! చాలా రోజులుగా ఆయన్ని గురించి కొన్ని విషయాలు వింటున్న నేను పట్టించుకోలేదు. ఇంతగా దిగజారిపోతారనుకోలేదు... ఇద్దరి తరపునా కోరుకుంటున్నాను, ఎలాగయినా ఈసారికి క్షమించమని.'

అది విని వెనక్కి తిరిగి రాంప్రసాద్‌కేసి చూసింది సరళ. అతను గభాలున ముందుకు వచ్చి 'అవును. ఇందిరగారూ, జీవితంలో మళ్ళీ ఇటువంటి పనులు చేయనని మాట ఇస్తున్నాను. ఈసారికి క్షమించండి' అన్నాడు.

'భలే చిత్రంగా ఉంది సరళా! శ్రీవారి చిద్విలాసాలు వింటూ వారి ప్రయోజకత్వానికి మురిసేవన్నమాట. చివరికి అవి ఉద్యోగానికే ఎసరు తెచ్చేసరికి కదిలావు... ఈయన మీవారని అనుకోలేదు సుమీ! ఆల్‌రైట్ చూద్దాం.'

'చూద్దాం అంటే కాదు ఇందూ — నీ స్నేహితురాలి ముఖంచూసి ఆయన్ని క్షమించు. ఆయన ప్రవర్తన మార్చే పూచీ నాది' అంది సరళ ప్రాధేయపూర్వకంగా.

'అలాగే సరళా, తప్పకుండా చూద్దాం, అన్నయ్యకి చెబుతాగా.'

అంతలో రైలు కదలడంతో రైలెక్కి వెనక్కి వెళ్ళిపోతున్న ప్లాటుఫారంమీద కన్నీళ్ళ మధ్యనుంచి చూస్తున్న పద్మని, ఆమె ప్రక్కగా నిలబడిఉన్న ముకుందాన్ని చూసి బరువుగా చేయి ఊపింది ఇందిర.

రైలు వేగం అందుకుంది.

(అయిపోయింది)

మట్టిబొమ్మలు

సీరియల్



తాడిగిరి పోతరాజు

జరిగిన కథ

వెంకట్రామయ్యగారు ఓ హైస్కూలు సంస్థాపకులు. ఆయన కుమారుడు మధు. వారింట్లో పెరిగిన అనాథ ప్రసాద్. ఆ స్కూల్లో పనిచేసే హెడ్మాస్టరు కామయ్య ఆయనకు ఆప్తమిత్రులు. ప్రసాద్ తనని గుర్తించక పోవడంతో అంతకంతకు మధుకు దగ్గరవుతూ వుంటుంది కామయ్య మాస్టారు అమ్మాయి శారద. గ్రామంలో పంచాయతీ ప్రెసిడెంటు ఎన్నికకోసం చర్చజరుగుతుంది. ప్రత్యర్థి వర్గంలోని కామయ్యమాష్టారి మీద శివరామయ్య నిందలుమోపి, స్కూల్లోనుంచి తొలగిస్తాడు. ఆయన పాత ఉత్తరాలు తిరగేస్తూండగా వెంకట్రామయ్య రాసిన ఉత్తరం కనిపిస్తుంది. అందులో ప్రసాద్ పుట్టుపూర్వోత్తరాల గురించి వుంటుంది.

21

కళ్లు బైర్లుగమ్మిపోయ్యాయి ఒక్క క్షణం. కళ్లముందు రక్తపు మడుగు — రక్తపు మడుగులో కాళ్లూచేతులూ ఆడిస్తూన్న పసికందు. దిశమొలతో మెలికలు తిరిగి పడిఉన్న పిచ్చిమనిషి...పచ్చడి పచ్చడిగా నాలుక కొరుక్కుంది. నోటివెంట వచ్చిన రక్తధారలు ఎండిపోయ్యాయి. ప్రసవ వేదనలు ఆమెను ఎలా విలవిలలాడించాయో, దానితాలూకు చిహ్నాలు ఇంకా ఆమె ముఖకవళికల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక మృతదేహంనుండి మరో సజీవకాయం ఉద్భవించింది. తను త్యజించిన ఈ ప్రపంచంలో ఆమె చిహ్నంగా మరొకప్రాణిని వదిలి తను నిష్క్రమించింది.

కాళ్లూ చేతులూ వణికిపోయ్యాయి కోటయ్యకు ఒక్క అడుగుముందుకేసి ఆ పీనుగపై బట్టకప్పాడు. బయటకొచ్చి మెట్లపై నిలబడి త్రోవన వెళ్లేవాళ్లను నల్గురిని పిలిచాడు,

పనిపాటా వదిలేసుకొని తీర్థంలా వచ్చి పోతున్నారు జనం. పంతులుగారి దగ్గరకు కబురువెళ్లింది. పదిమంది పెద్దలతో పొన్నుకర్రలు చేతబట్టి దర్శనమిచ్చారు. శవానికి అంత్యక్రియలు జరపటంలో పూర్తిగా నిమగ్నుడయిపోయ్యాడు కోటయ్య. అటు వెట్టివాళ్లను పిలిచి పాడె తయారు చెయ్యమన్నాడు. ఇటు చాకలిదాన్ని పిల్లవాడికి స్నానం చేయించి ఇంకా అవసరాలు చూడమన్నాడు.

అల్లంతదూరాన పెద్దలు గుండ్రంగా నేలమీద కూర్చున్నారు సమాలోచనలకు.

'సరే...మనగడ్డమీద ఉన్నన్నాళ్లూ మనలోపంలేకుండ చేతనయినంత చేశాం... ఈ చెరలు వదిలించుకొని పోయింది...మరి ఆ పసిగుడ్డు సంగతేంది?' ఉత్తరీయం నడుంకూ మోకాళ్లకూ బిగించి కట్టుకొన్న పెద్దమనిషి సమస్య ప్రవేశపెట్టాడు. అందరూ ఒకరిముఖాలనూ మరొకరు అవలోకించుకొన్నారు.

'పిలగాడ్ని నీవు చూశావా!... రామయ్య బావా...మంచిపుటక గల్లవాడేనే'...చొక్కాలేని బంగారవు ముసలాడన్నాడు.

'అయితే—నువ్వు పెంచుకొని ఒక మనుమరాలి నిచ్చిసెయ్యి' అతను ఎగతాళిగా నవ్వాడు.

'నవ్వటం కాదయ్యా...అసలు సంగతేమిటో తేలనివ్వండి'...ఎవరో గొణుక్కున్నాడు.

'తేల్చేదేముందిలే...నారుపోసినవాడు నీరు పొయ్యడా...అన్నిటికీ ఆ దేవుడే ఉండాడు. ఆ పిలగాడికి ఎట్ట రాసిపెడితే అట్ట అవుద్ది...ఓయ్...లేవండి ముందు ఆ పీనిగను కాటికాడికి సాగనంపి వద్దాం' అంటూ లేచి నిలబడ్డారు.

అంతలోనే 'పంతులుగారూ?...వెంకట్రామయ్యగారూ' అంటూ జనం ఒకళ్ళ ఇంకొకళ్లుబడి తొక్కుకున్నారు. మార్గాన్ని సరాళం చేస్తూ ప్రక్కకు తొలిగి నిలబడ్డారు—ఏదో అనూహ్యమైన సంఘటన జరిగినట్లు.

వాళ్లిద్దరూ వచ్చి పాడె చెంత నిలబడ్డారు. వారిచెంతనే కరణం మునసబు చేతులు కట్టుకొని నిలబడ్డారు—ఇక రైతులూ మామూలు జనం వాళ్ళ వెనుక నోళ్ళు కట్టేసుకొని నిలబడ్డారు.

కోటయ్య శవాన్ని పాడెమీద పెట్టించి ఒక సైను గుడ్డముక్క కప్పి గోగుతాటితో కట్లు వేయించాడు. జంగం దేవర శంఖు ఊదాడు—గంట కొడుతూ.

పాడె పైకిలేచింది...వెట్టివాళ్ళ భుజాల పైన.

దాని వెనుక వెంకట్రామయ్యగారూ మాష్టారూ నడిచారు. వారివెనుక రణగొణ ధ్వని చేసికొంటూ అందరూ శ్మశానానికి నడిచారు. శవానికి నిప్పంటించటం బాధ్యత మాష్టారు తీసికొన్నారు. కాకులకింత పిండం పడేసి దూరంగా చాళ్లు తోలిన పొలంలో కూర్చున్నారు—పెద్దలు—మాష్టారూ... వెంకట్రామయ్య—కోటయ్య...

'ఇక తేలవండి...ఆ పసిగుడ్డుని ఏం చేద్దాం'...'రామయ్యతాతా సెప్పు'...

'ఒరేయ్ కోటయ్యా!...మా తరం ఎట్టాగో ఎల్లమారిపోయింది...నన్ను ఊరు పొమ్మంటంది...కాడు రమ్మంటంది...నా సలా దేనికీ?...రేపు మంచయినా సెడయినా ఆ రామయ్యతాత సేసేడనుకొంటారు... ఎందుకొచ్చింది...పదిమందీ మీ కుర్రకారు కూడబలుక్కోండి...మీ ఇష్టం'...

'అదికాదూ!...ఉత్తరపు వీధి తిరప తమ్మను అడుగుదాం...పిల్లా జల్లా లేరుగా.

...ఈ పిల్లగాడ్ని పెంచుకొంటదేవో'...

'అడిగి మాట పడేసుకోనటమే గానీ... అంతగా పెంచుకోవాలమంటే ఆమె తోబుట్టువుల పిల్లల్లేరా?...మరిదిపిల్లలు లేరా?...ఒకవేళ ఈ పిల్లవాడ్ని పెంచుకోవాలని బెమఉంటే ఈపాటికి మనల్ని అడక్కపోయిందా' కోటయ్య అన్నాడు.

మాష్టారు చిలికేసి చూశాడు.

జ్వాలలు పైకిలేచి వాల్సుగ్వైపులా చుట్టుకొంటున్నాయి.

'పాపం—యాడ పుట్టిందో—యాడ పెరిగిందో ఈడ మట్టయిపోయింది' కోటయ్య దయార్ద్ర హృదయం ఏడుపు ఆపుకోలేకపోయింది. మాష్టారు కళ్ళు తుడుచుకొన్నాడు. వెంకట్రామయ్యగారి చెక్కిళ్లపై కన్నీరు 'టప' 'టప' రాలింది. ఉత్తరీయం ముఖానికి కప్పుకొన్నాడు. అందరూ ఆశ్చర్యంగా చూశారు.

'ఈ విషయంలో ఇంత రాద్ధాంత సిద్ధాంతాలు దేనికీ...ఆపిల్లవాడ్ని మాష్టారి చేతుల్లో బెట్టండి...వారే పెంచి పెద్ద చేస్తారు...అందుకయ్యే ఖర్చంతా నేనే పెట్టుకొంటాను'...దుఃఖావేశాన్ని నిగ్రహించుకొంటూ గంభీరంగా అన్నాడు వెంకట్రామయ్య.

'ఆ పసికందు కెంత ఖర్చవుతుందని మీరు భరించాలి'...అన్నాడు మాష్టారు.

'అదికాదు వెంకట్రామయ్యా!...ఈ పంతులుమాట ఇని నీవు తొందరపడక... ఆ సచ్చిపోయినమడిసిదే కులమో ఏందో ఎవురికీ తెలియదు... గాలికి పుట్టినబిడ్డ— వాడికర్చు నువొక్కడివే ఎందుకు పెట్టుకోవాలి... అందరం—తలా అడ్డెడు వడ్లుకొలిస్తే ఆ చాకలిదే పెంచుద్ది—పది పన్నెండేళ్లొచ్చిందాక...ఆ పైన శివాలయం ఊడవటానికి పెట్టుకొందాం...' ఒక ముసలాడన్నాడు.

పిండం తిన్నకాకులు గుంపులు—గుంపులుగా అరచుకొంటూ లేచి పొయ్యాయి వాళ్ల మీదుగా.

వెంకట్రామయ్యగారు విసురుగా లేచారు. ఆయన కళ్లు విస్ఫులింగాలు వెదజిమ్ముతున్నాయి. ఛాతి మరింత సువిశాలమైపొయ్యేలా దీర్ఘమైన ఉచ్ఛ్వాస తీసికొన్నాడు.

'ఆ పిల్లవాడి పూచీనాది...ఈ విష



యుంలో పేదిమంటి నిర యంతాళ్ళి అవ సరంలేదు...పిల్లవాణ్ణి వెంటనే మాస్టారి కప్ప చెప్పండి'...మునసబుకేసి చూపు మళ్ళించాడు.

చివరిసారిగా వాళ్ళుముగ్గురూ మంటల వైపు చూశారు. చితి ఆకారం కనిపించ కుండ ఎర్రగా ఆకాశాని కెగిరి పడు తున్నాయి...

వెంకట్రామయ్యగారు పెద్దపెద్ద అంగ లేసుకొంటూ ఇంటిదారి పట్టారు—అందర్నీ విస్మరించి...

* * *

చీకటిలోకి చూస్తూన్న కోటయ్య కళ్ళు చెమర్చాయి...'ఏందో పంతులుగారూ...... పొద్దు కూకుమాట్లు ఇప్పుడు గ్యాపకం చేశారు...మనస్సంతా ఎట్టాగో అయి పోయింది.'...అన్నాడు.

అప్పటివరకూ చీకటిలోకి చూస్తూ ఆలోచనలో మునిగిపోయిన మాస్టారు తల తిప్పుకొని మళ్ళీ ఉత్తరంలోకి చూడ సాగాడు.


'నేను పోతా...పంతులుగారూ...వాన కురు

[illegible]

సుద్ది ఏమో—ఉక్కబోత్తుంది' అంటూ కోటయ్య గడపదాటాడు—మాస్టారు దీపం వత్తి సరిజేసి 'టేబిల్'పై పెట్టుకొని మడత కుర్చీలో వెనక్కివాలి ఉత్తరం చివర పేజీ తిప్పాడు.

'నేను తనకు చేసిన అన్యాయం తనలో ఇంతటి దారుణమైన మార్పులు తీసి కొస్తుందని ఊహించలేక పొయ్యాను... మానవుడు చేసిన పాపాలకు ఎప్పుడో ఎక్కడో నరకంలో శిక్షించబడతాడని మత గ్రంథాలు చెబుతాయి. అది నిజమోకాదో తెలియదుగానీ నేనుచేసిన పాపానికి మాత్రం ఇక్కడే శిక్ష అనుభవిస్తున్నాను. ఈ 'షుగర్' వ్యాధి చూడండి...కాస్త పుల్ల గీరుకుపోతే అది రణమై పోతోంది. ఇక 'బి. పి'...విషయం మీరు చూస్తూనే ఉన్నారు...మాట్లాడుతూ మాట్లాడుతూ విరుచుకుపడి పోవటం.

ఇంతకన్న భయంకరమైన శిక్ష మరొకటి అనుభవిస్తున్నాను. అది ప్రసాద్ నన్ను



"మీ మంచి— వెంకట్రామయ్యగారూ" అని పిలవటం...నేను 'నాన్న'నని కూడా తెలి యదు. పైగా నేను వాడి చదువుకోసం డబ్బిస్తూంటే నన్నొక ఉదార స్వభావుడుగా భావిస్తున్నాడు. డబ్బు పుచ్చుకొనేప్పుడు వాడి కృతజ్ఞతా పూర్వకమైన కళ్ళు ఎంతో బాధించాయి. అదే చిన్నవాడు 'మధు' అయితే వాడి జన్మహక్కులా దబాయించి డబ్బు పుచ్చుకొంటాడు.

దాదాపు ఇరవైరెండు సంవత్సరాలనుండి అగ్నిగుండంలా దీన్ని గుండెల్లో దాచు కొన్నాను. అనేకసార్లు వాడితో ఈ విషయా లన్నీ చెప్పెయ్యా లనిపించేది. కానీ అది ఏలాటి పరిణామాలకు దారితీస్తుందోననీ— నన్ను క్షమించలేక అభిమానంతో వాడు నాకు మరింత దూరమౌతాడేమోనని భయ పడ్డాను. కనీసం మీతోనైనా చెప్పి ఈ భారాన్ని తేలిక చేసికొందామని ప్రయత్నిం చాను. ఎన్నోరాత్రిళ్ళు మీ ఇంటికొచ్చే వాణ్ని...కానీ చెప్పలేక ఏవేవో ఊరి విష యాలు మాట్లాడి వెళ్ళిపొయ్యేవాణ్ని.

మీ ఎదుటబడి చెప్పలేక మీ పరోక్షంలో ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.

మన ఇద్దరి మధ్యన పెంపొందిన మైత్రి చిహ్నంగా మీరు నాకొక కానుక ప్రసాదిం చాలి. మీ శారద నా పెద్దకోడలు కావాలి. ఈ కోరికను మన్నిస్తారుకదూ?....వాళ్ల చదువులు పూర్తయ్యేవరకూ నేను బ్రతికితే, ఈ పెళ్ళి నేనే ఈ ఇంటిముందు జరిపించా లనుకొన్నాను...కానీ వాళ్లపెళ్ళి చేసేభాగ్యం గానీ—చూసే భాగ్యంకానీ నాకులేదు...నా కోరికను త్రోసిపుచ్చరు కదూ.

ఇట్లు
మీ
వెంకట్రామయ్య.

ఉత్తరం మడవకుండ అలానే ఛాతిపై పెట్టుకొని—కాళ్ళు స్టూలుపైకి పార జాపు కొన్నాడు—ఆలోచిస్తూ—మాస్టారు.

* * *

పదును కత్తిలా 'ఉదయం' తూర్పున ఒళ్ళు విరుచుకొంటోంది. తూర్పురేఖలు ఎర్రబడ్డాయి. కాకులు చెట్లమీద రొద చేస్తున్నాయి. దుక్కులు దున్నటానికి సన్నగా శబ్దంచేస్తూ అరకలు నేలగీచు కొంటూ పోతున్నాయి. ఉరకలు పరుగులపై కుర్రకాడు జోళ్ళు వేసికొని నీళ్ళు తెచ్చు

కొంటున్నారు. ఆడవాళ్ళు తళతళ మెరిసే బిందెలతో బారుగా పోతున్నారు.

'అప్పటికే లేచి స్నానం ముగించుకొన్నారు మాష్టారు. పిల్లలు ఇంకా నిద్ర లేవలేదు. సామాన్యంగా స్నానం ముగించుకొన్నాక ఒక గంటసేపు పూళ్ళోపొగడిపి రావటం ఆయన నిర్ణీత కార్యక్రమం. ఈరోజు దాన్ని వాయిదా వేసికొని ఆ గదిలో కూర్చున్నారు. అతిథులతో ముచ్చటించటానికి, సమాలోచనలకూ ఆ గదిలోనే కూర్చుంటారు. శారద—మధు—భానూ— ప్రసాద్ మొదలైన యువతరం కూడ తీరికవేళలో అక్కడే కూర్చొని వాదోపవాదాలూ— తర్కవితర్కాలూ చర్చలూ జరుపుతూంటారు.

ఆయన ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్లు మనసు నిలకడ లేనట్లు కనిపించారు.

నిన్నటి పేపరు తీసికొని మరొక్కసారి శీర్షికలన్నీ చదివి అవతల పెట్టేశారు. టేబిల్ పైనున్న గడియారాన్ని చేతుల్లోకి తీసుకొని 'కీ' ఇవ్వటానికి ప్రయత్నించారు.

'కీ' నిండుగా ఇచ్చిఉండటాన అది 'టక్' మని ఎదురు తిరిగింది. దాన్ని మళ్లీ యథాస్థానంలో ఉంచారు.

'అమ్మాయి...శారదా'...పిలిచాడు.

....

'అమ్మా...శారదా!'...

'పిలిచారా నాన్నా!'...అంటూ శారద లోనికొచ్చింది. అప్పుడే నిద్ర లేవటాన తల చిందరవందరగా ఉంది—చీర నలిగిపోయి వుంది.

'అవును...కూర్చో' అంటూ మడత కుర్చీకేసి వేలు పెట్టి చూపెట్టాడు. మామూలుగా తన తండ్రి ఆ కుర్చీలో కూర్చోవటం అలవాటు. కానీ ఈ వేళ అందులో కూర్చోలేదు. పైగా తనని అందులో కూర్చోమనటం ఆమెకు ఆశ్చర్యం కలిగించింది. ఆ గదిలో ఆవహించిన నిశ్శబ్దతను భంగపరుస్తూ 'టిక్కు—టిక్కు' మంటూ గడియారం కాలాన్ని సాగతీస్తోంది.

'టీపాయ్'—తన తండ్రి దగ్గరగా లాక్కొని దానిపై కూర్చుంది.

'అమ్మా...నీతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలని...రాత్రి నీతో చెప్పాను...అందుకే పిలిచాను...'

ఆమె ముఖంలో కలవరపాటు కనిపించింది. కాళ్ళవద్ద కుప్పగా పడుతూన్న చీరె సర్దుకొని ముందుకువంగి తండ్రికేసి విప్పారిన నేత్రాలతో చూసింది.

'శారదా!... నీవు అందరిలాటి పిల్లవు కాదు—నీకు అమ్మ లేకపోయినా నిన్ను ఎంతో కష్టపడి, క్రమశిక్షణతో పెంచి పెద్దదాన్ని చేశాను. బి. యస్. సి వరకూ చెప్పించాను...ఇంకా చదివించాలనే కోరికగా ఉంది ... కానీ పరిస్థితులు తారుమారయ్యాయి...నీకు తెలుసు...ఇప్పుడు నీకు వయస్సు...వయస్సుతో పాటే బుద్ధి కూడా పరిపక్వత చెందింది...క్షణికమైన ఉద్రేకాలకు నీవు లోను కావనే నమ్మకం నాకుంది'...మాట్లాడటం ఆపి.

ఉత్తరీయం భుజాలపైగా లాక్కుని—దీర్ఘశ్వాస తీసికొని కిటికీ నుండి బయటికి చూశాడు.

ముందుకు వంగి వింటూన్న శారద లేచి నిటారుగా కూర్చుంది. నిన్న సాయంత్రం తానూహించిన విషయమే తాను వినబోతున్నానని ఒకరకమైన కంపం కలిగింది శరీరంలో. తండ్రికేసి చూడలేక కళ్ళు దించేసుకొంది.

'జీవితంలో ప్రతి అనుభవాన్నీ సరిగా అర్థం చేసికోగల మనో పరిపూర్తి నీకుంది...అందుచేత ఇప్పుడు నీతో నేను చెప్పబొయ్యే విషయాన్ని చాలా జాగ్రత్తగా ఆలోచించు'...ఒక నిశ్చయానికి కొచ్చినట్లు కంఠం పెగలించుకొన్నాడు.

తండ్రి చెబుతూన్న మాటలు మౌనంగా తలవంచుకొని వినసాగింది. ఆమె ముఖ కవళికలను పరిశీలనగా చూసి ఓ క్షణమాగి అన్నారు.

'నేను చెప్పబొయ్యే విషయం నీవు గ్రహించే ఉంటావనుకొంటా?' అర్ధనిమీలితాలైన కనురెప్పలు బరువుగా ఉన్నాయి

[illegible]
లను లోపలికి పత్తుకొని తడిచేసికొని మళ్ళీ మౌనంగా ఉండిపోయింది.

'ఏమిటమ్మా...మాట్లాడవ్?'...

'చెప్పండి నాన్నా...వింటూనే ఉన్నాగా'...

'నేను చెప్పబొయ్యే విషయాన్ని గ్రహించినా చలించకుండా కూర్చున్నావ్? నీవు ఎంతో మనో నిగ్రహం కలిగిన దానవు కారదా!...ఈలాటి ముఖ్య విషయాలతో నీవింత నిబ్బరంగా నిశ్చలంగా ఉంటావని నేను ఊహించలేదు'...

'మీరు చెప్పదలచుకొన్నదేదో...చెప్పండి నాన్నా...అప్పటి వరకూ నేనేమి చెప్పదలచుకోలేదు' ... ధైర్యాన్ని పుంజుకొంటూన్న ప్రయత్నం ఆమె కంఠంలో వినిపించింది.

ఆ సమాధానం విని మాష్టారు కొద్దిగా చలించాడు. కళ్ళు కుంచించుకొని కొద్దిసేపు చూశాడు. ఓక్షణం ఆలోచించిన మీదట మళ్ళీ అన్నాడు.

'అవునమ్మా, పూర్తిగా విన్నాకనే జవాబు చెప్పు...నీతో చెప్పదలచిన విషయ

[illegible]

మేమంటే... ప్రసాద్ చిన్నప్పటినుండి మన ఇంట్లోనే పెరుగుతున్నాడు. అతని మంచి చెడ్డలను గూర్చి మనకు బాగా తెలుసు. అతని ప్రవర్తనను వేలెత్తి చూపించలేం. బుద్ధితోపాటే అందం — చదువూ అన్నీ ఉన్నాయి — పరీక్షలు తప్పితే మాత్రం ఏమిటి...ఈ సారికి పూర్తి చేసికొంటాడు... కానీ ఒక్కటే లోపం. తల్లీ తండ్రీలేని నిర్భాగ్యుడు... ఆ లోపాన్ని పూడ్చుకోవటం ప్రసాద్ చేతుల్లో లేదు...ఔనా?...సామాన్య మానవుల్లా మనం ఆ విషయాన్ని గూర్చి పట్టించుకోవటం కూడ అంత వివేకంగా కనిపించదు...'

...తరువాత విషయాలు ఎలా చెప్పాలన్నట్టు —ఏదో మననం చేసికొంటున్నట్లు కొంచం సేపు అలాగే కూర్చుండిపోయాడు — కాలుమీద కాలువేసికొని కూర్చున్నవాడల్లా మామూలుగా కూర్చుని శారదకు మరింత దగ్గరగా జరిగాడు.

[illegible]
నీవు పెళ్ళికి ఎదిగి వచ్చావ్ ... ఆ ... ని తరువాత చెల్లి...దానికి చదువు చెప్పించి ఒక ఇంటిదాన్నిగా చెయ్యగలననే ఆశ నాకు కనిపించటం లేదు.' ... కంఠం పూడుకుపోయింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగి ముఖం పక్కకు తిప్పుకొన్నాడు — కిటికీ కేసి చూస్తూ.

'ఆ బాధ్యత నీదే తల్లీ ... కాబట్టి నీ జీవిత భాగస్వామిని ఎన్నుకోవటంలో 'భానూ'ని కూడ దృష్టిలో ఉంచుకోవాలి...అంతటి సహృదయుడూ, సంస్కారమున్నవాడు నూటికి కోటికి ఎక్కడో అరుదుగా కనిపిస్తాడు ... ఔనా' ... అంటూ కూతూరుకేసి తిరిగాడు.

ఆమె ముఖం ఎర్రబారింది. 'అవును' అన్నట్లు తలఊపి స్తబ్దంగా కూర్చుండిపోయింది. ఇరువురి మధ్య మళ్ళీ నిశబ్దం ఆవహించింది. రెక్కలు పూర్తిగా రాని పిచ్చుక పిల్లలు పడుతూ లేస్తూ ఎగురుతూ తివ్వన కిటికీ అవలి కెళ్ళిపొయ్యాయి.

అప్పటికే సూర్యుడు రెండుబారలు పైకొచ్చాడు. తెల్లని వెలుగు వాకిలి నుండి ప్రవేశించి వాళ్ళ కాళ్ళను స్పృశించసాగింది. వసారా అంతా గళ్ళుగళ్ళుగా తెల్లని ఎండ. 'భాను' తోమిన అంటుగిన్నెలను 'దభ దభ' మని శబ్దం చేసికొంటూ లోనికి తీసికెళ్తోంది.

'అదే...నేను చెబుతున్నానమ్మా...మనం వాస్తవదృష్టితో పరిస్థితులను ఆలోచించాలి మనం...ప్రసాద్ మనలో ఒకడుగా కలిసిపోయ్యాడు. సభ్యత సంస్కారమున్నవాడు...'

'ప్రసాద్‌ను వివాహంచేసికోమంటారు?... అదేనా మీ అభిమతం?' అంది బరువుగా ఆయన మాటలకు అడ్డొచ్చి.

తన నోటి ద్వారా ఆ ప్రస్తావన వినకుండానే ఆమె త్వరపడి అలా ప్రశ్నించటంతో ఆయన కొద్దిగా చకితుడయ్యాడు. వెంటనే సంభాళించుకొని.

'అవును ... ... కానీ తండ్రినని అధికారపూర్వకంగా నా అభిమతాన్ని నీ తలపై బలవంతంగా రుద్దటంలేదు... ఇది కేవలం నీ స్వవిషయం ... ఆలోచించు

కాని నీ నిర్ణయాన్ని నాకు తెలియజెయ్యి... ఈ విషయం చెప్పటానికే పిలిచాను...' అన్నాడు.

శారద లేచిపోవటానికి ఉద్యుక్తురాలై నిలబడి—నిర్లిప్తమైన కంఠంతో

'ఈ సంకల్పం—మీకు ఎప్పుడు కల్గింది నాన్నా' అడిగింది.

ఆయన కూతురు కేసి తదేకంగా ఓ నిముషం చూశాడు.

'నీ అభిప్రాయం నేను గ్రహించాను శారదా! ఈ నిర్ణయం నేను ప్రస్తుతం మనకు దాపురించిన విషమ పరిస్థితుల ద్వారా తీసికొన్నదికాదు...నీవు అలా అపోహ పడవద్దు... ఇది నా చిరకాలవాంఛ — నీ వివాహం వలన నా ఆశయాలకొక రూపం కనిపిస్తుంది ... ఆ సంతృప్తికూడా నాకు మిగులుతుంది...'

'మంచిది నాన్నా!...ప్రసాద్ అన్నివిధాలా నాకు తగిన వరుడనికదా మీ అభిప్రాయం' ... తండ్రి సుదీర్ఘ ఉపన్యాసం విన్నా చలించకుండ గంభీరకంఠంతో పలికింది.

'అవునమ్మా — తండ్రిగా నీ యోగక్షేమాలు కోరుతూ నీకు సలహామాత్రమే ఇస్తున్నాను...శాసించటంలేదు...ఇది కేవలం నా అభిమతమేకాదు...వెంకట్రామయ్యగారిది కూడ...చనిపోబోయేముందు ఆయన నన్ను కోరిన కోరిక ఇదొక్కటే!...నేను ఆయనకు మాట ఇచ్చాను ... కూర్చో శారదా! అంత తొందరపనులేమీ లేవుగా...వంటపని చెల్లి చూస్తుందిలే...' ఆ మాటలు ముగించి ఏదో బరువు దించుకొన్నట్లుగా పెద్ద నిట్టూర్పు విడిచి — లేచి మడతకుర్చీలో వెనక్కివాలాడు.

'నీ జీవితంలో తప్పుడు నిర్ణయాలు తీసికోవనే గట్టి నమ్మకం నాకుందమ్మా... ఈ విషయంలో నేను పొరపాటు పడలేదను కొంటాను...నీ అభిమతం కూడా ఇదే నను కొంటాను?'... వాత్సల్యపూరితమైన దృక్కులతో ఆమెకేసి చూస్తూ అడిగాడు.

(ఇంకా వుంది)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వనితాలోకం వ్యాసరచన పోటీ

(ముగింపు తేదీ 16-9-1967)

మొదటి బహుమతి ... రు. 200

రెండవ బహుమతి ... రు. 150

మూడవ బహుమతి ... రు. 100

ఇవి కాక అయిదు రు. 50 కన్సొలేషన్ బహుమతులు!

13—10—1967 ఆంధ్రసచిత్రవారపత్రిక, దసరాసంచిక, వనితాలోకం ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.

ఈ సందర్భంలో 'వనితాలోకం వ్యాసరచన పోటీ' ఒకటి నడుపుతున్నాము.

పోటీ వ్యాసం వస్తువుగా నేడు మనదేశం ఎదుర్కొనే అతి ముఖ్యసమస్య అయిన జనాభాసమస్యని ఎన్నుకున్నాము. జనాభా పెరుగుదలని అరికట్టకపోయినట్లయితే మనదేశం చాలా కష్టాలని ఎదుర్కొనవలసివస్తుందని నిపుణులు అంటున్నారు. దీనిని గుర్తించి మన ప్రభుత్వం 'కుటుంబ నియంత్రణ' కి సంబంధించిన పథకాలను అన్నివిధాలా అమలుపరచాలని ప్రయత్నిస్తున్నారు. అయితే, ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా ప్రజల అంగీకారం, సహకారం అత్యవసరం.

నేటి పరిస్థితులలో కుటుంబ నియంత్రణ పథకాలు, ఉద్యమాలు ఎటువంటి అవరోధాలని, సమస్యలని ఎదుర్కొంటున్నాయి? ఈ పథకాలు, ఉద్యమాలు ఎంతవరకు విజయవంతం కాగలవు? అవి విజయవంతం కావటానికి సామాన్యప్రజలు, ప్రత్యేకంగా వనితలు వహించవలసిన పాత్ర ఏమిటి?

ఈ ప్రశ్నలకి సరయిన సమాధానాలు కొంతవరకు స్త్రీలే ఇవ్వగలరేమో అనిపిస్తుంది. అందుచేతనే ఈ వ్యాసరచన పోటీని వనితాలోకం శీర్షికక్రింద నడుపుతున్నాము. రచయిత్రులందరూ సహకరించి ఈ పోటీని జయప్రదం చెయ్యగలరని ఆశిస్తున్నాము.

ఈ కింది పట్టికలో భారతదేశం జనాభా పెరుగుదలకి సంబంధించిన వివరాలు స్థూలంగా ఇవ్వబడ్డాయి. సంవత్సరం సుమారు 'పంటసంవత్సరం', అంటే జూన్ చివరికి అనుకోవచ్చు. జనాభా అంకెలు కోట్లు.

సంవత్సరం.........	1964	1976	1986
జనాభా..............	47.2	64.8	85.6

నిబంధనలు 1. ఈ పోటీలో వనితలు మాత్రమే పాల్గొనవచ్చు. 2. వ్యాసాలు స్వంత రచనలు అయివుండాలి. ప్రతి వ్రాతప్రతితోనూ రచయిత్రి వ్యాసం తన స్వంత రచన అని హామీ ఇవ్వాలి. 3. వ్యాసాలు 3 (మూడు) అరఠావు (అంటే ఎక్సర్సయిజు పేజీకీ రెండు రెట్లు కల) పేజీలు మించరాదు. 4. కాగితానికి ఒక వయిపునే సిరాతో రాయాలి. 5. రచయిత్రి పూర్తి పేరు, చిరునామా వ్యాసం చివర రాయాలి. వేరే కాగితం మీద రాసి జతపరచరాదు, 6. కవరుమీద 'వనితాలోకం పోటీకి' అని స్పష్టంగా రాయాలి. 7. రచనలు సంపాదకుడు, ఆంధ్రసచిత్రవారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—2కి పంపాలి. 8. రచనలు మా కార్యాలయానికి 16—9—1967 లోగా చేరాలి. 9. రచనలు ఎట్టి పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు. అందుచేత రచయిత్రులు తమ రచనలతో స్టాంపులు, స్వంత చిరునామాల కవర్లు పంపరాదు. 10. పోటీ తుది నిర్ణయం సంపాదకుడిదే. ఈ విషయమయి ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలూ జరపటం సాధ్యంకాదు. 11. ఫలితాలు 13—10—67 సంచికలో ప్రచురిస్తాము.

—సంపాదకుడు

ఒకవారం విపరీతం

తిరుపతిలో ఉత్పాతాలు



శ్రీ [illegible] ఆకాశగంగా అటు [illegible] మరో వైపు [illegible] ఘోర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. బాధ్యత ఉన్నవారు ప్రమా[illegible] జాగ్రత్త వహించడం కాకుండా [illegible] జరిగిన [illegible] ఎందుకు జరిగింది, ఎలా జరిగింది అన్న తర్జన భర్జనలు, కమిటీల పరిశీలనలు, దర్యాప్తులు జరపటం మళ్లీ పరిస్థితి యథాస్థితికి రావటం మామూలై పోయింది.

తిరుమల మహాక్షేత్రంలో ఆగస్టు 12 వ తేదీ శనివారం శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో జరిగిన తొక్కిడి ఫలితంగా [illegible] మంది [illegible] ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి [illegible] [illegible]



[illegible] ఉంది. [illegible] కర్పించాయి.

[illegible] అన్నారు.

[illegible]

ఈ సంఘటనలో [illegible]

దేశస్వాతంత్ర్యం [illegible] [illegible]

[illegible]

తారకం. [illegible]

[illegible]

—ఎం. ఆర్.

[illegible]

పోయింది. క్యూల్లోనే గడ్డాలు పెరిగిపోతున్నాయి. [illegible] బట్టలు తడిసి ఎండి మళ్లీ తడుస్తున్నాయి. [illegible] మా ఇంటికి క్యూలో నిలబడి— [illegible] రెండింటికీ [illegible] 'ధన్యోస్మి' అనుకునేలోగా అసలు [illegible] ఒక్కొక్కళ్లకి ఎందుకిప్పించినా కదిపిస్తారు. [illegible] కావా. క్యూల్లోనే వుంది. అంతేనని, చిన్నపిల్లలు, పసిపిల్లలు [illegible] క్యూల్లో వుండడంవల్ల క్యూలు [illegible] తయారవుతున్నాయి. తొమ్మిది గంటలు క్యూలో నిలబడటం అంటే తేలికగాదుకదా — [illegible] ధర్మదర్శనం అనే [illegible] తెలుసుకుంటున్నట్టు [illegible] అవకాశాలు [illegible].

లబోదశంకం—
జైల్లో పెట్టే అధికారం

[illegible] 'లబోదశంకం'' అనే [illegible] డబ్బే రూపాయ అడిగితే, ''రూపాయి [illegible] వాయినా, [illegible]'' అంటుంటారు. [illegible]

[illegible] '' అంటుండటు. [illegible] అలాగే [illegible] అది దొరక్కుంటే [illegible] ఢిల్లీలో పి. వి. యం. [illegible] అనే [illegible] [illegible] [illegible] [illegible] అన్నాట్ట. [illegible] వారిని జైల్లో పెట్టే [illegible] అధికారంలేదని [illegible]. అధికారం [illegible] తాను చేసిన [illegible] ప్రభుత్వం [illegible] ఆయన [illegible] 1947 నుంచి [illegible] [illegible] ''[illegible]'' అన్నాట్ట — [illegible]!!

*   *   *

1959 లో [illegible] ఆది [illegible] పెట్టినా ఇంతవరకూ 'ఆ శాఖ' [illegible] తన ముఖం చూశ్లేదని ఢిల్లీలో [illegible] అనే [illegible], ''ఈ రకం [illegible]'' [illegible] అన్నాడు— నిజమే!

1960 నుంచి 67 వరకూ [illegible] 216 కోట్ల రూపాయలు 1367 [illegible] ఎంతో [illegible] రక్షణమంత్రి శ్రీ స్వరణ్

[illegible] [illegible]

*   *   *

[illegible]

*   *   *


[illegible]

*   *   *

[illegible]

[illegible]

సాగుతున్న యాత్ర



సౌభాగ్యవతి

తెల్లని వెన్నెట్లో, ప్రశాంతతను ఛేదిస్తూ పోతున్న రైలు—అందులోనూ—అతనూ—పాపాయి. ఏమిటో హాయిగా వుంది సుమిత్రకి, ఏడేళ్ళ తర్వాత తను మళ్ళీ పుట్టి పెరిగిన, చదువు సంధ్యలు సాగించిన ఊరికి వెడుతోంది. ఎలా వుందో శ్రీకాకుళం! తమ చదువుకునే రోజుల్లో కాలేజీ కొత్తది — చిన్న చిన్న గడ్డి యిళ్ళల్లో క్లాసులు — పార్వతికి పెళ్ళయిందో, లేదో — జానకి ఎందరు పిల్లలో, క్రిష్ణవేణి ఆ బి. ఏ యిప్పటికైనా పూర్తిచేసిందో లేదో,... ఒకసారి శ్రీకాకుళం దగ్గర తాతగారి ఊరు కూడా చూస్తే ఎంత బావుణ్ను! అక్కడ నదీ తీరం దేవాలయంలోని మాలతి తీగా, చిన్నప్పుడు జాలరి గోపాలుణ్ని బతిమాలి ఆ పూలు కోయించుకోవటం అన్నీ గుర్తొచ్చాయి.

ఏమిటో ఈ ఏడేళ్ళూ యిట్టే గడిచి పోయినట్టుగా వుంది. ఆయనతోడి తన పరిచయం, చెలిమీ, ప్రణయం, పరిణయం — తర్వాత హాయిగా గడిపిన నెల్లాళ్ళ తేనె వెన్నెల రోజులూ— పూరీ, గోపాలపురం— సముద్ర స్నానానికి భయపడ్డ తనని, అతను రెక్కపుచ్చుకొని 'కొంగు కొంగూ కలిపి పవిత్ర గంగ స్నానాలు. సేదామా!' అని స్నానం చేయించటం — ఇట్టే రిజల్ట్సు రావట మేమిటీ, అతనికి ముక్కూ మొహం తెలీని రాజస్థాన్‌లో ఉద్యోగమవటం ఒక్కసారే జరిగేయి, అంతే రాజస్థాన్‌కి ప్రయాణం. శ్రీకాకుళం వదిలేసి అంతదూరం పోతుంటే ఏదో బాధ; గుండెలలో భాగమేదో అక్కడ వదిలేసినట్టు. అక్కడికి వెళ్ళిన కొత్తలోనే పాపాయి కడుపున పడటం! ఇంత దూరంలో అమ్మావాళ్ళకీ దూరంగా ఏమవుతుందో, ఏమిటో అని తన బెంగ! సిగ్గుతో, బెంగతోను చెప్పగా, 'ఇక్కడ అమ్మమ్మలూ, బామ్మలూ లేరుకానీ హాస్పిటలూ, డాక్టర్లూ వున్నారు సుమిత్రా!' అని అతను తనను అనునయించేడు. అనుకున్న సమయానికి అమ్మరాలేక పోయింది; తను ప్రయాణం చేయకూడదని డాక్టరు హెచ్చరిక అయితేనేం స్నేహితులు సహాయపడ్డం వల్ల పురుడూ, ఉయ్యాల్లో పెట్టటం అన్నీ ఆనందంగా గడిచి పోయినయ్. తల్చుకుంటే యిప్పటికీ నవ్వొస్తుంది, ఆ రోజుల్లో అతని హడావిడీ, ఆనందాన్నీ.

'ఏమిటోయ్ ఆగత స్మృతులు? హాంటింగ్ పెర్‌ఫ్యూమ్స్! నన్నూ పంచుకోనీ'—

అతని పలకరింపుతో ఆలోచనల నుంచి తెప్పరిల్లుకుని 'అలాటివేం నాకు లేవు. వాల్తేరు వస్తోందని విహారే మురుస్తున్నట్టున్నారు. ఎంతైనా చదువుకున్న వూరు. బాల్యక్రీడలు గుర్తొస్తున్నాయా?' — అంది గడుసుగా సుమిత్ర.

* * *

మనవరాల్ని ముద్దుపెట్టుకుంటూ 'వచ్చావా తల్లీ!' అని సుమిత్ర తల్లి పలకరించింది. లోపలించి వదినా, అన్నయ్య హడావిడిగా వచ్చారు. బాల్చీతో నీళ్ళుతెచ్చి, 'పదమ్మా

స్నానం చేయడానికి'అని పాపాయిని పిలుస్తే 'ఊహూ! నాకొద్దు, షవర్ కావాలీ'అంటూ గునుపు ప్రారంభించింది. ఎలాగైతేనేం కేక లేని స్నానం అయిందనిపించి — అక్కడిలాగే టేబిల్ మీల్స్, సీలింగ్ ఫ్యాన్ అన్నీ కావాలంటుంది కాబోలు భగవంతుడా అని సుమిత్ర బెంగెట్టుకుంది. పాపాయి మాటలకు అమ్మా, ఒదినా బుగ్గలు నొక్కుకున్నారు చాటుగా. ఏమిటో ఈ యింట్లో అన్నీ తనకే కొత్తగా వున్నాయి. కట్టెలపొయ్యిమీద వంట, నల్లగా మూడంగుళాలెత్తు మసిబారిన వంటిల్లూ, రోజల్లా ఒవెన్‌లో వున్నట్టు అందులో సతమతమైపోవటం — అబ్బబ్బ! ఏమిటో ఈ మనుష్యుల తత్వాలెన్నడు మార్తాయో కదా! అనుకుంది.

ఒదిన కొడుకుని ముద్దాడుతూ, 'వీడి కన్నేళ్లొదినా?' అంది. 'అదేం చోద్యమే? నీ పెళ్ళిముందేగా పుట్టిందీ వీడు?' అంది అమ్మ కోప్పడుతూ. 'భయపడ్తోంది కాబో లత్తయ్యా! వాళ్ల ముద్దులపట్టి నివ్వా లేమోనని! అంత భయపడకమ్మోయ్!' ఒదిన గారి వ్యంగ్యం.

సంభాషణ ఎలా, ఏ విషయంమీద మొద లెట్టినా అది వ్యంగ్యాలతోనూ, శ్లేషలతోనూ సాగటం, అసలు అన్నయ్యైనా, ఆఫీసు— పని అని వెళ్లిపోటమేకానీ, నవ్వుతూ 'చెల్లాయ్!' అని ఒక్కరోజు మాటాడిన పాపాన పోలేదు. ఆయనతో అసలే లేదు. సుమిత్ర కూడా ముభావంగా వుండక తప్పలేదు. చాలా బాధ అనిపించింది. తనవాళ్ళు వీళ్ళు! అయితేనేం వాళ్లకీ తనకీ ఎంతదూరం! మనసుల్లో ఏదో భావం! తన్ను వాళ్ళు కలుపుకోటం లేదు. అమ్మకి కూడా తననిచూస్తే ఓరక మైన ఈర్ష్య! ఎంతదూరమైపోయింది అమ్మకి తను! గుండెలు బరువెక్కాయి. ఎంతో హెల్ప్‌లెస్‌గా ఫీలయింది తను. తననీ, తన చీరల్నీ తామిద్దరి అన్యోన్యతనీ చూసి మాటిమాటికీ ఒదిన మొహం ముడుచు కోటమే;

ఆ రాత్రి అతను ఆమె బాధ సరంచేస్కుకుని, 'ఏం అమ్మాయిగారూ! యిహ మా వూరు వెళ్దామా?' అన్నాడు.

* * *

'మిత్రా! సుమిత్రా! సుమీ! సుమిత్రాదేవీ చల్లటి మంచినీళ్ళిద్దూ ప్లీజ్!' ఆమె తెచ్చే లోగానే ఎదురొచ్చేడు. అతని చెల్లెలు యిందిర పెద్ద ఒదినతో అంటోంది. 'ఒదిన ఒక్కక్షణం కన్పించక పోయేసరికి విరహ గీతికలు పాడాడేమిటి ఒదినా, చిన్నన్నయ్య?' అని. 'ప్రేమపెళ్ళి కదుటమ్మా? మనమేం ఎరుగుదుమా ఏమన్నానా? ఏమైనా పెళ్ళాన్ని పువ్వులా చూసుకుంటాడు మా మరిది; దేనికైనా అదృష్టం వుండొద్దూ!' తోటికోడలి రిమార్క్. ఆమాటలు చెవినపడి సుమిత్ర మొహం ఎర్రబడ్డది. అతను విన్నా ఆశ్చర్యపడలేదు; సుమిత్ర భుజాలు రెండూ మెల్లగా నొక్కి వెనక్కి తిరిగేడు. తమ సాన్నిహిత్యం, అనురాగం చూసి వీళ్ళలాగ అనుకోకమానరని అతనికి తెలుసు. అదేమిటో! పెళ్ళివాడు నవదంపతుల్ని ఆశీర్వదించిన పెద్దలే, వాళ్ళ అనురాగం చూసి, ముచ్చటపడకుండా, అసూయపడ్తారు. అయితేనేం...తనవాళ్ళూ అంటే, సొంతవూరూ అంటే అభిమానం లేనిదెవరికి. ఇక్కడికొచ్చినదగ్గరినుంచీ, తన చిన్నతనం మనసులో మెదుల్తోందతనికి.

ఆ సాయంత్రం బీచ్‌లో అందరూ కబుర్లు చెప్పుకుంటున్నారు, 'ఇందూ! సముద్రం చూస్తూంటే నాకు మంచి సంగతి గుర్తొస్తోందే'. అన్నాడు చెల్లితో; సుమిత్రని క్రీగంటచూస్తూ తేనె వెన్నెల రోజుల మధురిమని తల్చుకుంటూ.

'ఏమిటో చెప్పన్నయ్యా!' అంది యిందిర.

'మీ ఒదిన్ని అడుగు వూరిలో ఏం జరిగిందో?'

కళ్ళతోనే వారించింది సుమిత్ర; అయినా అతను వుత్సాహంగా చెప్పుకుపోతూనే వున్నాడు అతను 'ఇందూ! మౌంట్ అబూ వెళ్ళామా, అక్కడ నౌకా విహారం బలే వుంటుందిలే. కావాలంటే సుమిత్ర నడుగుదూ! ఆ దిల్వారా ఆలయ సౌందర్యం...'

'ఏటుదిరిగి ఏది చెప్పినా అది సుమిత్ర చుట్టూ పరిభ్రమించాల్సిందే నేమిటోయ్?' అంది ఒదిన సున్నితంగా దెప్పిపొడుస్తూ.

ఉక్కిరిబిక్కిరిగా, యిబ్బందిగా ఫీలయింది సుమిత్ర. తమ యిద్దరి సాన్నిహిత్యం యిప్పటికే వీళ్ళకి ఎబ్బెట్టుగా వుంది. ఆడబడుచు యిందిరా, తోటికోడలు వ్యంగ్యోక్తులూ—అవి విని కూడా తగ్గకుండా, మరింత హెచ్చుగా 'సుమిత్రా!' అంటూ ఈయనగారి గొడవ. ఈ సంభాషణ వింక ఆపుజెయ్యాలని, 'పాపాయికి నిద్ర వస్తోం'దని సుమిత్ర లేచి నుంచుంది అంతా బీచ్‌నుండి యింటికి రాక తప్పలేదు. ఆ రాత్రి చేరువగా వచ్చి చెవిలో గుసగుస లాడబోయిన అతనితో, 'మీరూ—మీ మాటలూ నా తలెత్తుకోకుండా చేస్తున్నారు. ప్రేమవుంటే మనసులో వుంచుకోవాలి కానీ......' సుమిత్ర పూర్తి చేయక ముందే 'సుమిత్రా! మనం కేవలం భార్యాభర్తలమే కాదు—మనం ప్రాణస్నేహితులం. ఒకరి అనుభూతులనూ, అనుభవాలనూ పంచుకుంటున్నాం. అసలు ఈ చెలిమి ఈ జన్మలోనిది మాత్రమేనా?' 'వెనక జన్మములో ఎవరవో!' 'ఏం ఎంకి?' అంటూ అనునయించబోతుంటే, 'ఎంకీ లేదు, గింకీ లేదు. మనవూరు వెళ్ళేదాకా నా జోలికి రాకండి' అంది సుమిత్ర.

అతని అహం దెబ్బతింది. మరి మాటలు తగ్గిపోయాయి. శిలవైపోయి, వాళ్ళవూరు వెళ్ళినా నిర్లిప్తత తగ్గలేదు. ఎంత చిన్న విషయమైనా ఒకరికొకరు గంటలతరబడి చెప్పుకునే తాము, యిలా ముభావంగా వుండటం యిద్దరికీ ఆశ్చర్యంగానే వుంది. దీనికి ముగింపెన్నడు? ఈ ఆలోచనల్లో మునిగివున్న సుమిత్ర బుగ్గల మీదుగా జారుతున్న అశ్రువుల్ని చూసుకొననేలేదు. అప్పుడే యింట్లో అడుగు పెట్టిన అతను ఆ దృశ్యం చూసి కరిగి నీరైపోయాడు.

'సుమిత్రా! నీ బాధ నాకు తెలుసు. ఏదో నువ్వన్నావు — నాకూ కోపం వచ్చింది. ఏదేమైనా యిప్పటికి అనుభవించిన శిక్ష చాలు. నీవాళ్ళకి నువ్వూ, నావాళ్ళకి నేనూ ఎల్లాగూ దూరమయ్యాం. పెళ్ళయ్యాకే మనకో ప్రత్యేక పరిధి ఏర్పడింది. పెళ్ళికాక ముందరి సర్వసౌభ్రాతృత్వం వుండటాన్కి అవకాశం తక్కువ. అది చేదు నిజం. మనం ఒకరికొకరు యిలా దూరమై సాధించేదేం లేదు. వలపుబాట కంటకావృతం —అయినా మనం కలిసి సాగించాల్సిందే ఈ యాత్ర!

'కోరికలనెల్ల మరచి నాకొరకు నీవు
నీకొరకు నేను, తొలివేగు దోకరాలు
పూలజతవోలె ఈ సుధాపూరమందు
తేలిపోదము జన్మజన్మాల యాత్ర!'

అని పాడేడతను. పరవశమై కరగిపోయిందామె!

వసంతసేన

[illegible] ప్రేక్ష [illegible] విక్రమ్ ప్రొడక్షన్స్ [illegible] 'వసంతసేన' లో వచ్చాయి.

[illegible] వారు [illegible] వయినా [illegible] వసంతసేన [illegible] అనంగ [illegible] అనంగసేన [illegible]!

దీనికి [illegible] మహారాజా [illegible] 'మృచ్ఛకటిక' సంస్కృత నాటకం.



'వసంతసేన'లో [illegible]

చలన చిత్రీకరణలో కొన్ని మార్పులు తప్పకుండా అవసరమవుతాయి. మూలం చరిత్రకు మార్పులూ చేర్పులూ జరిగినా దర్శకనిర్మాత కథావస్తువుకు న్యాయం చేకూర్చారనే చెప్పాలి.

వసంతసేన చారుదత్తుల ప్రేమోదంతానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చివుంటే మరింత రసవత్తరంగా వుండేది. చిత్రమంతా చూశాక 'వసంతసేన' 'ఆమ్రపాలి'కి ఏమవుతుందన్న ప్రశ్న ప్రేక్షకులల్లో ఉదయిస్తుంది!

కావ్యంలో ప్రముఖంచిన చారుదత్తుని లక్షణాలకు నాగేశ్వరరావు చక్కగా అమరి పాత్రకు ప్రాణం పోశారు. వసంతసేనగా పద్మిని శృంగారంగా నటించింది. యస్. వి. రంగారావు శకారుని పాత్ర చిత్రానికి ఒక ప్రత్యేక ఆకర్షణ. వీరవారి అనంగసేన పాత్రను కృష్ణకుమారి ప్రతిభావంతంగా పోషించింది. ఇతర ముఖ్యపాత్రల్లో రేలంగి, బాలకృష్ణ, సత్యనారాయణ, త్యాగరాజు, అంజలీదేవి, గిరిజ మొదలయిన ప్రముఖ తారాగణం పాల్గొని చిత్రానికి వన్నెతీసుకు వచ్చారు.

యస్. రాజేశ్వరరావు సంగీతం మనోహరంగావుంది. 'ఎదురు ఎదురు చూసేరేయి' 'జయరాజయరా నాగన్నా' పాటలు అందరి నోళ్ళల్లోనూ నానాయి. పాటలకి దాశరథి, సి. నారాయణరెడ్డి, శ్రీశ్రీ, కొసరాజు సాహిత్యం కూర్చారు.

ఈస్ట్మన్ కలర్‌లోని 'వసంతసేన' అందచందాలకి, సంగీత సౌరభానికి, నృత్య విశేషాలకి, వైభవంగా తీర్చిదిద్దిన నిర్మాణానికి ప్రేక్షకులు కన్నులు పండుగ్గా ఆనందిస్తారు.

చక్కని కావ్యాన్ని సకల మనోరంజకంగా చిత్రీకరించిన బి. యస్. రంగా కృషి ప్రశంసనీయం.

—సీకరాజు.

కొత్త కాంబినేషన్

'శాస్త్రిగారితో కలిసి పనిచేసే అవకాశం ఇన్నాళ్టికి వచ్చింది. ఆయన గీత రచనకు నేను స్వరకల్పనచేసి, సంగీతం సమకూర్చడం ఇదే మొదటిసారి'— శాస్త్రిగారంటే దేవులపల్లి కృష్ణశాస్త్రి. అలా అన్నది



'అగ్నిపరీక్ష'లో భారతి.

సంగీత దర్శకుడు, కోదండపాణి. 'పూర్వం 'నాయుడు' చిత్రంలో శాస్త్రిగారు రాసిన పాట నేను కోరస్‌లో కలిసి పాడాను. ఇప్పుడు ఆయనపాటకు ట్యూన్‌చేసే అవకాశం లభించింది.' అన్నారు కోదండపాణి, యుటీవం విజయా గార్డెన్స్‌లో.

* * *

'ఇది మల్లెల వేళయనీ ఇది వెన్నెల మాసమనీ— తొందరపడి ఒక కోయిల ముందే కూసిందీ—వినువుల చేసింది' అనే

చిత్ర లహరి

[illegible] 'అందాలయ్యిందే [illegible] బంగారు [illegible]' అనే [illegible] పి. బాలసుబ్రహ్మణ్యం పాడారు. రచన: సి. నారాయణరెడ్డి.

* * *


[illegible] శ్రీ [illegible]



[illegible] జయలలిత, [illegible]

[illegible]

[illegible]



'శ్రీ కృష్ణావతారం'లో [illegible]

[illegible]


* * *

[illegible]



[illegible] కృష్ణ.

[illegible] కూర్పింది. ఇందులో కొన్ని సన్నివేశాలను కూడా కె. ఆర్. విజయ, కృష్ణ, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఎస్. ఆర్. [illegible]



'స్త్రీజన్మ'లో కె. ఆర్. విజయలక్ష్మి.

కళాదర్శకుడు: [illegible] నిర్మాతలు: [illegible] [illegible]

* * *

[illegible]



'నవమోహిని'లో జయలలిత

[illegible] అన్నారు. [illegible] [illegible] [illegible]

సినిమా డైరీ

● 13 [illegible] [illegible]

● [illegible]

● [illegible] 31 [illegible] 20 [illegible]

● [illegible]

● [illegible] వివాహం చేసుకోబోతున్నట్టు [illegible]

● [illegible]

శ్రీ నస్కృజాటి లక్ష్మీనారాయణ గారిది నిర్మిస్తున్న ఈ చిత్రంలో శోభన్‌బాబు, సుమ..., ...శ్రీ, విజయలలిత, రమణారెడ్డి, పేరుమాళ్ళు, మాలతి ముఖ్యభూమికలు పోషిస్తున్నారు. సంభాషణలు: పినిశెట్టి, సంగీతం: పెండ్యాల, దర్శకుడు: తిలక్.

అవక్స్ మధ్య తోట,

'కోతిని తెచ్చారా?' అడిగారు తిలక్. 'కోతి ఎందుకూ?' అన్నారు, రమణారెడ్డి. 'మా ఉద్దేశ్యం షెడ్‌మీద లవ్ చేసుకుంటుంటే మా మధ్యకు వస్తుంది కోతి!' అంటూ చెప్పారు తిలక్ నవ్వుతూ. 'ఇదెక్కడి గొడవండీ, జంతువులంగోల ఏమిటి' అన్నారు రమణారెడ్డి కుర్చీలో వెనక్కి వాలుతూ.

* * *

'నిన్ననే వచ్చాము. తొమ్మిదికళ్ళ చిత్రం పూర్తయింది' అన్నారు, హైదరాబాద్ వెళ్ళి ఔట్‌డోర్ షూటింగ్‌నుంచి తిరిగి వచ్చిన దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు.

చిత్రలహరి

నాగేశ్వరరావు ఈ చిత్రంలో అపూర్వమైన భూమికలో కనిపిస్తారు. క్లిష్టతరమైన ఆ పాత్రను నాగేశ్వరరావు ఎంతో హాయిగా పోషిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆయన భార్యగా జానకి నటిస్తున్నది. ఆత్రేయ సంభాషణలూ, కోదండపాణి సంగీత దర్శకత్వమూ నిర్వహిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: వి. మల్లికార్జునరావు.

* * *

జానపద చిత్రాలలో పూర్తిగా కొత్తదనాన్ని సంతరించుకున్న కథ పి. యస్. ఆర్. పిక్చర్స్‌వారి 'రణభేరి' సినిమాత్మక ధోరణి కలిగి ఉంటుంది. ప్రముఖ ఫిలిం జర్నలిస్టు శ్రీ పోట్లూరి? సుబ్బారావు ఈ చిత్రకథను రాశారు. సంభాషణలు: మహారథి. కళ: కె. నాగేశ్వరరావు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: గిడుతూరి సూర్యం, నిర్మాత: పింజల సుబ్బారావు. కెమెరా: సేఠ్.



'పుణ్యవతి'లో డాక్టరులక్ష్మి. హరనాథ్,

* * *

'రణభేరి' చిత్రం ఆగస్టు 1వ తేదీన ప్రారంభించారు. రాజనాల క్లాప్ కొట్టగా యన్. టి. రామారావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. కాంతారావు, రామకృష్ణ, రాజనాల, చలం, జయకృష్ణ, రాజశ్రీ, వాణిశ్రీ, గీతాంజలి, మీనాకుమారి, పుష్పకుమారి, నిర్మల, ప్రభాకరరెడ్డి, బాలకృష్ణ, ధూళిపాళ, నిడిద నాగేశ్వరరావు, అలరెడ్డి సుబ్బారావు, సీతారాం, కోటేశ్వరరావు, మోదుకూరి సత్యం నటిస్తున్నారు.

ఆత్రేయ రచన, ఘంటసాల పాడిన, కోదండపాణి సంగీత దర్శకత్వంలో రికార్డు చేసిన 'చాలు లేయి, చాలోయి ఈ హాయి — పరదాలు తొలగాలి కావలెనంటే!' అనే పాటను రణమల్లు (రాజనాల) దర్బారులో దుర్గ (వాణిశ్రీ) మీద ఈ పాటను చిత్రీకరణ జరిపారు. నృత్య దర్శకుడు: కె. యస్. రెడ్డి.

వాణిశ్రీ పిక్‌నిక్

'ఈ మధ్య రెండురోజులు పిక్‌నిక్‌కి వెళ్ళొచ్చానండి' అన్నారు వాణిశ్రీ 'రణభేరి' సెట్స్‌లో. 'మాకు ఎక్కడా తీరిక లేకుండా షూటింగులు బిజీగా వుంటే పిక్నిక్ ఏమిటి?' అన్నాము. 'నా కోసం కాదండీ పిక్‌నిక్. విజయభట్ మూవీస్‌వారి చిత్రం కోసం. అందులో నేను, మరి కొంతమంది అమ్మాయిలు, అబ్బాయిలు హరనాథ్, చంద్రమోహన్ పిక్నిక్ వెళ్ళే దృశ్యం వుంది. దాని గురించి వెళ్ళాం!' కొంత సేపు ఆగి మళ్ళీ అన్నది: 'షూటింగ్ బాగా జరిగింది. వాన వర్షం వస్తుంటేది కానీ మాకేం అభ్యంతరం కల్పించలేదు. రాత్రిళ్ళు కురిసేది. పగలంతా ఎండ బాగా వచ్చేది. ఇంతకీ లొకేషన్ చెప్పలేదు కదూ, కైలాసనాథ కోన పుత్తూరు దగ్గర.'

— మోహన్ కుమార్ ●



మాస్కోలో జరిగిన 5వ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో పిల్లల చిత్రాల శాఖకు జ్యూరీగా వ్యవహరించిన ప్రఖ్యాత హిందీతార రీటా వర్మ యు. ఎస్. ఎస్. ఆర్. మినిస్ట్రీ ఆఫ్ కల్చర్ డిపార్ట్‌మెంట్‌లో బాలబాలికలతో మాట్లాడుతున్న దృశ్యం.

పుస్తకాలు

పంచామృతము

గ్రంథకర్త : విద్వాన్ ఎం. వి. ఆర్. కృష్ణశర్మ బి. ఓ. ఎల్. క్రౌనుసైజు 108 పుటలు. వెల: రూ. 2—50. ప్రకాశకులు: బృందావన్ పబ్లిషింగ్‌హౌస్, మారిస్‌పేట, తెనాలి.

సంస్కృతభాషలో ప్రవేశం సంపాదించడానికి రఘువంశం మొదలైన పంచకావ్యాలు ముఖ్యం. ఆ రీతిగనే తెలుగులో చక్కని ప్రవేశం కలగడానికి మను, వసుచరిత్రలూ, పాండురంగ మహాత్మ్య, పారిజాతాపహరణాలూ, ఆముక్తమాల్యదా మిక్కిలి ఆవశ్యకాలు. సంస్కృత కావ్యాలు విభిన్నకాలాలకు చెందినవీ, ముగ్గురు కవుల రచనలున్నూ. తెలుగు పంచ కావ్యాలు 16 వ శతాబ్దానికి మాత్రమే చెందిన విభిన్న కవుల రచనలు! నాలుగు కృష్ణదేవ రాయల ఆస్థాన కవులు రచించినవీ, ఒకటి రాయలు స్వయంగా రచించినదిన్నీ. ఆంధ్ర సాహిత్యాభిమానులు వీటిని గురించి తప్పక తెలుసుకోవలసినదే. వీటి అన్నింటినీ గురించి ఒకే పుస్తకంలో తెలపడమున్నూ అవసరమే!

పంచకావ్యాలలో శ్రీనాథుని శృంగరనైషధాన్ని చేర్చకుండా పాండురంగమహాత్మ్యన్ని చేర్చడానికి కారణంచెప్తూ రచయిత "కాళీ వరప్రసాద లబ్ధ కవితాధౌరేయుడగు తెనాలి రామకృష్ణకవి కృత కావ్యము నెన్నుట ఘనతరమైన విషయమేకాని యన్యముకాదు' అని వ్రాయడం సరికాదు. రామకృష్ణకవి తాను 'పరమపదనాథ నిరవధిక కృపా పరిపాకపరిచిత సరస కవితా సనాథుడ'నని చెప్పుకున్నాడు. ఇతడు శైవుడుగ ఉన్నప్పుడు రచించిన ఉద్భటారాధ్య చరిత్రంలోనైనా కాళీవరప్రసాదం సంగతిలేదు. జనులు చెప్పుకుంటున్న కథల్లో యీ సంగతి ప్రచారంలో ఉండవచ్చు. దాన్ని ఆధారం చేసుకుని రచయిత యిలా వ్రాసివుండాలి. తగిన ఆధారాలు లేకుండా ఈ విధంగా వ్రాస్తే పాఠకులకు ప్రామాణ్యబుద్ధి కలగదు. దీనివల్ల శ్రీనాథమహాకవిని తక్కువ చేసినట్లు కూడా తోస్తుంది. అది అభిలషణీయం కాదు.

పంచామృతంలో వరుసగ వసుచరిత్ర, పాండురంగ మాహాత్మ్యం, ఆముక్తమాల్యద, పారిజాతాపహరణం, అనే ప్రబంధాలమీది విమర్శలు వున్నవి. ఈ క్రమాన్ని అనుసరించడంలో ఒక పద్ధతి పాటించబడినట్లు లేదు. వయస్సునుబట్టిచూస్తే మను చరిత్ర మొదట ఉండాలి. ప్రౌఢిమనుబట్టిచూస్తే ఆముక్తమాల్యద నాల్గవదిగా ఉండకూడదు.

రచయిత "ఏతత్కావ్యములందలి విశిష్టతను, కథా ప్రశంసలను నలంకార విశేషాదులను మాత్రమే విన్నవించి" నట్లును, 'దోషము లుండెనేని వానిని బేర్కొనునంతటి శక్తి' తనకు లేనట్లును విజ్ఞప్తిలో తెలిపినందువల్ల వీటిలో దోషాలున్నట్లు ఆయన అభిప్రాయమైనట్లు వ్యక్తమవుతున్నది.

వసుచరిత్రను గురించిన విమర్శలో అక్కడక్కడి విశేషాలు కొన్ని వివరింపబడిఉన్నవి. 'కవితా కౌశల్యముతోబాటుఁ గథా సౌష్ఠవమును గూడ నిక్కవీంద్రుడు పాటింపకపోవుట యొక గొప్ప కొరంత. కావుననే యీ ప్రబంధంబును రసికులు సారస్వత పరిచయంబునకు బఠింతురుగాని కథా పఠనంబునకుఁ బఠింపరు" (పు. 17) అని రచయిత వచించడం వింతగా ఉన్నది. ఇంచు మించు ప్రబంధాలన్నిట్లోనూ కథాంశం చాలా తక్కువే అనే సంగతి అందరికీ తెలుసును. ప్రబంధాల పద్ధతే యిది! ఈ వ్యాసంలో గ్రహించదగిన విశేషాలు కొన్ని ఉన్నాయి. అవి వసుచరిత్ర అనువాదాలను గూర్చినవి. ఈ రచయిత శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు వ్రాసిన విషయాలను (ఆనంద ప్రెస్సువారి వసుచరిత్ర అనుబంధములు) గ్రహించినా, ఆయన పేరు స్మరించలేదు.

మనుచరిత్ర సమీక్షలో వరూధినినీ, ప్రవరుణ్ణీ గురించి మాత్రమే కొంత చర్చింపబడింది. ఇది సమగ్ర విమర్శన అని చెప్పవీలులేదు. పాండురంగ మహాత్మ్యంమీది సమీక్ష వావిళ్లవారు ప్రకటించిన ప్రతిమీదనే ఆధారపడినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. అయినా ఆ విషయం యిక్కడ స్మరించబడలేదు. ప్రౌఢ ప్రబంధాల్లో అగ్రశ్రేణికిచెంది, అద్భుతములైన కల్పనలతోనూ, స్వాభావిక వర్ణనలతోనూ, అనేక కథలతోనూ కూడిన ఆముక్తమాల్యదను గురించి యిందులో తున్నది అత్యల్పం. ఏతద్విషయంలో శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారి వ్యాసాలలోని విషయాన్ని స్వీకరించి కూడా, ఆ సంగతిని వెల్లడించలేదు.

తిమ్మనకవి పారిజాతాపహరణ పరిశీలన కూడా తక్కిన ప్రబంధాల పద్ధతిలోనే జరిగింది. కొన్ని వర్ణనల వివరణ, స్వభావ పరిశీలన ఉదాహరణలతో వివరించబడి ఉన్నవి.

ఈ గ్రంథాన్ని రచించినపుడు రచయిత ఛందో వ్యాకరణాల యెడల శ్రద్ధచూపినట్లు లేదు. వ్యాకరణ విరుద్ధములైన కూర్పులు చాలాచోట్ల కనబడుతున్నాయి. 'అంకితము' లో తొలిపద్యమే

> "శ్రీ కల్యాణ పరంపరా కలితుఁడై
> చిద్రూపియై, యాశ్రితా
> నీకస్వాంత నివాసమూర్తియగు, వా
> ణీనాథ భూతేశ భూ
> త్యాకారుఁడనై మహామహిముడా
> యద్రి ప్రవాసిసు
> శ్లోకుండగు వేంకటేశుకుఁ గృతిన్
> శుద్ధాత్మ వర్పించెదన్"

అని ఉన్నది. ఇందలి అర్థ అభిప్రాయాల సంగతి ఎలాగున్నా, మొదటి రెండు పాదాలు శార్దూలవిక్రీడితంగ నడిచిన పద్యం తర్వాతి పాదాల్లో స్వాతంత్ర్యాన్ని వహించి, ఏ పద్యమో పోల్చడానికిన్నీ అవకాశమివ్వడంలేదు. 'ఇందుండేది పురాధీశ్వరుఁడగు వసుమహారాజు నాయకుడు' (పుట 5–6) వంటి అచ్చు తప్పులు పాఠకులను మరింత నిరుత్సాహపరుస్తున్నాయి.

— అంగీరస

పుస్తకాలు

'కేటూ—డూప్లికేటూ'

రచన : శ్రీ అవసరాల రామకృష్ణారావు. క్రౌన్ సైజు, 48 పేజీలు. వెల: రు. 2: ప్రచురణ నవోదయ పబ్లిషర్స్, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

దొంగలు ఎదటపడితే హడలిపోతాంగాని, వాళ్ల కథలను మట్టుకు వినోదంగానే చదువుతాం.

ఇటువంటి కథలకు పూర్వంనించీ మన సాహిత్యంలో ప్రముఖస్థానముంది. ఐదుగురు దొంగల కథలు, టక్కుటమార— గజకర్ణ— గోకర్ణ, రేచుక్క పగటిచుక్క కథలు— ఇవన్నీ పాతకాలవువి.

ఇవిగాక, మనకి పైనుంచి వచ్చిన అలీబాబా— నలభై దొంగలకథ వినటానికి ఈనాడూ చెవికోసుకుంటాం. అందుకనే అది తెర కెక్కింది. లోగడ ఒకానొక పోలీసు ఉద్యోగి రచించిన 'గోల్కొండ అపురూపము' అనే నవలనిండా అపురూపమయిన దొంగల గాథలే.

ఇప్పుడీ పుస్తకానికి పెట్టిన 'కేటూ—డూప్లికేటూ' గమత్తుగావుంది, విషయానికి అనుగుణంగా టక్కున మనసుకి పట్టేలావుంది. శ్రీ రామకృష్ణారావు సృష్టించిన కొత్త దొంగలే కేటూ—డూప్లికేటూ. వాళ్ల అసలు పేర్లు అంగడూ రాజాన్నూ.

మాటాడే రామచిలక, మునలిరాజా, సారంగం, అదేబియాగుర్రం, బంగారు మొహిరీలు—వంటి మాటల్నిబట్టి కథకొంత పాత పంథాలో నడిచిందనాలి. కనుక ఈ తోడిదొంగలు పూర్తిగా 'మోడర్న్' కాదు.

మొదట్లో— 'తెలివి తక్కువవాళ్ళు మోసపోయి కుర్ర తుడుచుకొని ఏడుస్తూంటే చూడ్డానికి.... ఎంతో సంతోషం' అన్న నోటితోనే 'అమాయకుల్ని ఆదరించాలిగాని అన్యాయం చేయకూడదు' అనే పశ్చాత్తాపగుణాన్ని వెల్లడించారీ దొంగలు, విజాయితీకలవాళ్ళు గనకనే—

'దొంగతనం తప్పునుమీ'
మోస మెప్పుడు ముప్పునుమీ'

అనే గొప్ప సత్యాన్ని గుర్తిస్తారు. వృత్తిచేత వాళ్ళు దొంగలే కావచ్చు. మానవుడిలో ఇంతకంటే సంస్కారం ఏం కావాలె?—

అయిమాయి గారడీతో ప్రారంభమై, అల్లిబిల్లిగా సాగిపోయిన ఈ కథ ఇప్పటి జానపదచిత్రాల చిట్టచివరి సీను ఫక్కీలో ముగుస్తున్నది.

ఇంపైన ప్రైవు, చక్కనయిన బొమ్మలు, ముచ్చటైన అచ్చు— ఇటువంటి ఆకర్షణీయమైన గెటప్‌తోఉన్న ఈ పుస్తకాన్ని పిన్న పెద్దలు ఉత్సాహంగా చదువుతారు, ఆనందిస్తారు.

అయితే— కథ కంచికి వెళ్ళేముందు.

'వాళ్ల పిల్లలు ఎప్పుడూ ఈ పాట పాడుతుంటారు' అంటూ ఒక గేయం, దానికి సంబంధించి ఒక బొమ్మ ఉన్నాయి. బొమ్మలో పిల్లలకు ఈ పాట పాడే ఈడు లేదు. వాళ్ళు మరీ చంటిపిల్లలు. దీన్ని చిత్రకారులు గుర్తించివుంటే బాగుండేది.

చిత్రణలో సంశయాన్ని కలిపే మరో విషయం. రాజా మరణించాక పన్నెండవ రోజున జరిగే అంత్యక్రియలు (18—వ పేజీ) దీన్ని చిత్రించిన బొమ్మ చూస్తే—దహనక్రియలకు కావలసిన సరంజామంతా స్పష్టంగా కనిపిస్తూంది. కనుక, రచన సవరించాలా, బొమ్మ సవరించాలా అనే సమస్య పాఠకునికి కలగక తప్పదు.

—శివకుమారి.

సీరియల్-28

ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ప్రతిక్షణం యిద్దరు పిల్లలు పుడుతూనే ఉన్నారు. సస్యశ్యామలమైన ఆస్ట్రేలియా జనాభాకి సమానమైన 120 లక్షల వంతున ఏటా భారతదేశం జనాభా పెరిగిపోతూఉంది. అదుపులేకుండా ప్రపంచ జనాభా యిలా పెరిగిపోతే భయంకరమైన 'జన ప్రళయం' సంభవిస్తుందనటంతో సందేహంలేదు. ఈ ప్రమాదాన్నుంచి తప్పించుకోడానికి గర్భనిరోధ ఔషధాలు, సాధనలు ఎంతైనా సహాయకారులవుతాయి.

గర్భనిరోధక ఔషధాల్ని తయారుచేసే సంస్థలలో బ్రిటిష్ డ్రగ్‌హౌస్ పేరుపొందిన సంస్థ. వారు తయారుచేసిన సీరియల్—28 గర్భనిరోధక ఔషధాలలో అత్యుత్తమమైనదని బ్రిటిష్ డ్రగ్‌హౌస్, (ఇండియా) ఉపాధ్యక్షులు మేజర్ జనరల్ ఎస్. పి. భాటియా యిటీవల మద్రాసులోని కన్నెమరా హోటల్‌లో జరిగిన పత్రికా గోష్ఠిలో అన్నారు.

ప్రారంభంలో ఎస్. హెచ్. బెన్సన్ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎస్. ఆర్. అయ్యర్ స్వాగత వచనాలుచెప్పి శ్రీ భాటియాను విలేఖరులకు పరిచయం చేశారు.

సీరియల్—28 ఉపయోగించడంవల్ల దేహారోగ్యానికి ఎలాంటి ప్రమాదమూ వాటిల్లదని, దానిలోని ఈస్ట్రోజన్‌వల్ల యవ్వనంలో ఉన్న స్త్రీలు మరింత ఆకర్షణీయంగా, వయసుమీరిన మహిళలు తమ స్త్రీత్వాన్ని కోల్పోకుండా చేస్తుందని శ్రీ భాటియా అన్నారు.

మిగతా గర్భనిరోధక ఔషధాల కంటే సీరియల్—28 లోని ప్రత్యేకత ఏమిటన్న విలేఖరుల ప్రశ్నకి సమాధానం యిస్తూ మిగతావాటిలా కాకుండా యిది 28 రోజులూ వరుసగా రోజుకి ఒకమాత్ర చొప్పున వేసుకోవాల్సి ఉంటుంది.

మిగతా గర్భనిరోధక ఔషధాలు రోజూ ఒక మాత్ర చొప్పున 21 రోజులు వాడటం మరల వారంరోజులు తర్వాత తిరిగి మొదలుపెట్టటంవల్ల క్రమంతప్పే ప్రమాదం ఉందని రోజూ దంతధావనం చేసుకోడం ఎంత సహజంగా జరుగుతుందో సీరియల్—28 ఉపయోగించడం కూడా అంతసహజంగా జరుగుతుందని, ఇందులో ఉన్న ఎరుపు, తెలుపు, నీలంరంగు మాత్రలలో ఉన్న నీలంరంగు మాత్రలు శరీరానికి అవసరమైన విటమినులను, ఖనిజాలనుకలిగి ఉంటాయని మిగతా మాత్రలు గర్భనిరోధానికి ఉపయోగపడతాయని రోజూ వాడటంవల్ల క్రమంతప్పే ప్రమాదంలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలోని 21 దేశాలలో దీనిని వాడుతున్నారని, భారత ప్రభుత్వం అనుమతికి బ్రిటిష్ డ్రగ్‌హౌస్, ఇండియా అభ్యర్థించి ఉన్నదని, లభించినవెంటనే 'సీరియల్—28' ఇండియాలో ప్రవేశపెట్టటం జరుగుతుందని శ్రీ భాటియా అన్నారు.

—ఎం. ఆర్.

మెదడుకి మేత

(31 వ పేజీ తరువాయి)

జవాబులు

(క) కప్పు, సీసాల స్థానాలను 17 ఎత్తులలో ఈ క్రింది విధంగా తారుమారు చెయ్యవచ్చు (ఖాళీ గదిలోకి మార్చవలసిన వస్తువుల పేర్లు ఇచ్చాను.)

1. సీసా, 2. కప్పు, 3. సాసరు, 4. సీసా, 5. గ్లాసు, 6. వాచీ, 7. సీసా, 8. సాసరు, 9. కప్పు, 10. గ్లాసు 11. సాసరు, 12. సీసా, 13. వాచీ, 14. సాసరు, 15. గ్లాసు, 16. కప్పు, 17. సీసా.

* * *

(చ) ఆరు ముక్కలలోనూ ఒకముక్కలో ఉన్న ఐదు కొక్కీలూ విడదీసెయ్యాలి ముందర. ఈ విడదీసిన కొక్కీలు ఉపయోగించి మిగిలిన ఐదు ముక్కలనూ కలపాలి. అంటే 5 కొక్కీలు విడదీయడం, 5 కొక్కీలు అతికడంతో సరిపోతుందన్నమాట. దీనికి అయ్యే ఖర్చు రెండున్నరరూపాయలు మాత్రమే.

* * *

(ట) బుజ్జి వయస్సు 3 ఏళ్ళు, విశాలాక్షి వయస్సు 24 సంవత్సరాలూనూ.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



అందరు స్త్రీలకీ తెలుసు...కొన్ని సమయాల్లో కేవలం నివారణ మాత్రమే సరిపోదు...

ఒక్కొక్కప్పుడు సారిడన్‌తో సేదదేర్చుకొనే ఆవశ్యకత స్త్రీలకు వుంటుంది. మీకు ఎక్కువ మాంద్యము, నిరుత్సాహము లేక బాధ వున్న యెడల ఒకే ఒక సారిడన్ భారాన్ని తగ్గించి, ఉత్సాహాన్నిస్తుంది. సారిడన్ నొప్పిని, దానివలన కలిగే శ్రమను పోగొట్టును. దానిని వేసుకోగానే మీలో ఎంత మార్పు వస్తుంది! మీరు శక్తితో ఉత్సాహపూరితులై వుంటారు...సరిగ్గా ఆలోచించ కలుగుతారు... స్నేహితులతో సరదాగా వుండగలుగుతారు!

ఒకే ఒక సారిడన్ నొప్పిని పోగొట్టును, సేద దేర్చును, నవోత్సాహమును కలిగించును. అందరు స్త్రీలు నిశ్చయమైన నివారణకు సారిడన్ మీద ఆధారపడవచ్చు. తెలివిగా తలనొప్పి, పంటినొప్పి మరియు ఒంటినొప్పికి కూడ ఎల్లప్పుడూ సారిడన్‌ను మీ దగ్గర వుంచుకోండి.

'రోష్' తయారు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు: వాల్లాస్ లిమిటెడ్

VT. 5530 (a)